శుద్ధపత్రిక.

పుట	బంతి	తప్పు	ఒప్పు
2	2	చనుఁగాది	చనుఁగాదే
3	4	యనఁదనదు	యనదనదు
3	12	గౌతమాన్వయం	కౌశికాన్వయం
8	17	ఘూంటికా	ఘంటికా
10	9	అవనిపతికి	అవనిధవుఁడు
61	7	మానని	యూనని
16	17	వతురె	వత్తురే
23	16	షట్పదాన్వయమతికిఁ	షట్పదాన్వయసుమతికిఁ
26	6	అన	అనెడు
27	29	వంకస్మాన	వంకందాన
28	11	లగుణములటుగామి యరయనధమగుణంబుల్	లగుణములటుగామి య ధములగుణంబులగున్
29	10	అమతి	అమడ
37	21	యొత్తొంటికిన్	యొత్తింటికిఁ
44	7	తెలిసినీళ్ళచె	తెలినీళ్ళనుజె
45	13	స్వారముసు	స్వానరముసు
50	3	ధన్యుండ	ధన్యుఁడ
52	45	కింగర్జితదాని	నిర్గర్జితదాన
58	1	తావాసితకృత	తావాసీకృత
57	2	దలవపుచాయ	దలవపుఁజాయ
60	2	నొతుం	నొత్తుం

శ్రీరస్తు.

కేయూరబాహుచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శా. శ్రీవసియించునంగాత సుఖసిద్ధివహించి యనేకబంధుహా
సానిలయుం బ్రహ్మప్రాప్తిగతిశాంతిసముత్కరషట్పదంబు నై
జీవన మొప్పఁదాఁ సుకవిసేవ్యమనం బొగడొందు సర్వప్ర
ణ్యావహ మైనగుండసచివాగ్రణిగేహసరోవరంబునన్. 1

చ. కనిసుఖుఁ దపస్వినుల్ ఋత్విజులు కంజసముద్భవుమోము లంటికే
శ్లాఘనమొనగనుల్ తదాత్మజునివక్త్రము లాదిమునీంద్రపుంజములం
బరగపశుల్ గ్రహంబులు పయోరుహనాభుఁడు తారకంబులున్
బోరిఁబోరి నెల్లసంపదలు పోలమగుండని కిచ్చుఁగావుతన్. 2

మ. శ్రీవరానందనభారతీచతురునిం బ్రాచేతసుం దివ్యస
త్యవతీనందనుఁ గాళిదాసుఁ గృతికర్తన్ గొల్చి వాక్పూర్ణమే
రువులన్ నన్నయభట్టుఁ దిక్కకవిచంద్రున్ భక్తితోఁ గొల్చియు
ద్భవబాణక్యయుగంధరాదినయవిద్యాకోవిదధ్యాని నై. 3

వ. ఇట్లు కృతిప్రారంభకర్తవ్యంబు లాచరించి యున్నవాని. 4

సీ. తనచేరసాబగు మేదిని నెల్లవారికి వీనుల కమృతంపువాన గురియఁ
దనునాశ్రయించిన జనులమందిరములు తొమ్మిదినిధులకు దొంగలింప
దనకీర్తికామిని యనిశంబుఁ గైసేసి యేడుసంద్రములందు నీడఁజూడ
దనయొప్పు చూచుకాంతల కొంతుమారుండు తేఁ డనుబుద్ధి గల్పించుచుండ

గీ. నెగడు బ్రహ్మవంశనీరధిసంపూర్ణ, చంద్రముఁడు కళావిశారదుండు
నైజధార్మికుఁడు వండూరిగుండన మంత్రి నిఖిలమంత్రిమండనుండు. 5

వ. నిరంతరసరసగోష్ఠీనిష్ఠుండు గావున నొక్కనాఁడుచిత కథాశ్రవణప్రసంగంబున. 6

క. తనయిష్టసఖుని విద్వజ్జనమాన్యుని నుభయకావ్యసరణిజ్ఞుని మం
చననామధేయు నన్నుం గనుఁగొని యిట్లనియె వినయగౌరవ మెసఁగన్, 7

గీ. నందనుఁడు వసుమతి నట్టిల్లు నిధి సురగృహము చెరువు మేలికృతి యనంగ
జగతి వెలయు సప్తసంతానములు వినఁబుణ్యములు యశంబుఁ బొందవచ్చు. 8

క. వననిధి తటాక దేవభ, వనములు పుణ్యప్రదము లైనవాని ననష్ఠిం
చినచోనకాని యెఱుఁగరు చనుఁగాదె సరసకవిత సకలదిశలకున్. 9

ఉ. కావున నాకు నొక్కకృతిఁ గైకొననిష్టము నీవు ప్రాజ్ఞసం
భావితకావ్యదక్షుఁడవు భవ్యమతిం ద్విజదేవనిర్మలం
బైనిలసిల్లు తంత్రియు ప్రియంబునఁ జూచిన నందుఁ గర్ణసౌ
ఖ్యావహమై ప్రబంధరచనాశ్రియ మర్యాదుమార్గ మూఁతఁగన్. 10

క. స్థాయిరసము శృంగారం, బైయలవడఁ గథలు నీతు లై యెడనెడ రాఁ
గేయూరబాహుచరితము. సేయుము నీ వాంధ్రభాష శిల్పము మెరయన్. 11

వ. అని పలికి బహుమానపూర్వకంబుగా నంబరాభరణాదివివిధపదార్థసమేతంబుగాఁ
దాంబూలం బిచ్చినం బుచ్చుకొని. 12

ఉ. జాలరసాలపుష్పనవపల్లవకోమలకావ్యకన్యకన్
గూళల కిచ్చి యప్పడుపుఁగూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికు లైననేమి మఱి యంతకు నాయతి లేనినాఁడు గా
ద్దాలికు లైననేమి నిజధారసుతోదరపోషణార్థమై. 13

క. అని తగనివాని దెస నా. మనమెప్పుడు రోయుఁ గాన మతిమజ్జనవ
గ్ణనలకు మిగిలిన సుగుణుని, నినుఁబొంది మదీయకవిత నెగడుం బుడమిన్. 14

వ. కావున నీకుం గృతి యిచ్చెద నని యొడంబడి పురాతనాధునాతనకవినమస్కా
బుఁ గావించి వారియనుజ్ఞవడసి భారతిం బ్రార్థించి పునఃపునఃప్రణామంబు లాచ
రించి యగ్గుండనామాత్యవంశక్రమంబు జగత్ప్రసిద్ధం బైననుం గృతిలక్ష్మికి నుభతి
లకంబుగా రచియింతు నది యె ట్లనిన. 15

సీ. జనపాలనుతసింహచక్రవాలంబు సామంతనిర్మలరత్నమండనంబు
రాజత్తురంగతరంగపయోనిధి భద్రేభమేఘనభస్థలంబు
భూదేవదేవజాంబూనదాచలము వదాన్యకల్పకదేవతాపురంబు
బహుళకాకర్పూరభాసికరండంబు సుజనముక్తాఫలశుక్తిచయము
గీ. చతురకాంతాప్రసూనవసంతవేళ, రసికవిటజనమధుకరారామలక్ష్మి
మధురకవిరాజనవహంసమానసంబు, నాఁగఁ దనదుపురంబు వర్ణనలఁ దనరు. 16

17
వ. మఱియును.

సీ. పుష్పకనివహంబు భూమిపై నిలిచినయట్లంద మైనదేవాలయములు
రూపాచలము బహురూపంబుల నటించు రమణ శోభిల్లు సౌధములవెల్లు

అలకాధిపతి నిధు లన్నియు వెలివీట విడిసినకరణిఁ బణ్యవీథికలును
ధాత మేదిని మిన్నుఁ దఱఁగి వైచినమాడ్కిఁ గనుపట్టు బహుళతటాకములు సాంద్ర
నుపవనంబులు సరసులు నొప్పుచేయు, చెఱకుఁదోఁటలుఁ బ్రాసంగు చేలు మెఱయ
నఖిలవిభవంబులకు నెల వగుచు వెలయుఁ ధనదుపురమున కెనయనఁ దనదుపురము
మంటికడవ నులకమంచంబు పూరిల్లు, నూలిచీర రత్నకీలితంబు
గాని పైఁడితొడవు గలుగు టెఱుంగరు, దనదుపురములోని జనము లెల్ల. 19

శా. ప్రాగ్దిక్పశ్చిమదక్షిణోత్తరదిశాభాగప్రసిద్ధక్షమా
భృగ్దర్పాంతకుఁ డేలెఁ గొంకవిభుఁ డీభూచక్రమక్రూరతన్
వాగ్దేవీస్తనహారనిర్మలయశోవాల్లభ్యసంసిద్ధితో
దిగ్దంతిశ్రవణానిలజ్వలదటత్త్రవిప్రతాపాఢ్యుఁడై. 20

క. ఆవిభునకుఁ బ్రెగ్గడ యై, భూవలయంబున యశోవిభూషణుఁ డయ్యెన్
గోవిందనప్రధానుం, డావాసము గౌతమాన్వయుం బాయనకున్. 21

మ. విహితాస్థానములందుఁ జూపుఁ దగఁ గోవిందాభిధానప్రభుం
డహితోర్వీధరవజ్రి గొంకవిభురాజ్యాధిష్ఠి యై సంధివి
గ్రహముఖ్యోచితకావ్యసంఘటనవాక్ప్రౌఢత్వమున్ బాహుస
న్నహనోదగ్రరిపుక్షితీశబహుసైన్యధ్వంసనాటోపమున్. 22

క. ధీరుం డాగోవిందన, కూరిమినందనుఁడు వెలసెఁ గొమ్మన గొంక
క్ష్మారమణున కుదయించిన, వీరుఁడు రాజేంద్రచోడవిభుప్రెగ్గడ యై. 23

సీ. నవకోటిపరిమితద్రవిణ మేభూపాలుభండారమున నెప్డుఁ బాయ కుండు
నేకోనశతదంతు లేరాజునగరిలో నీలమేఘంబులలీలఁ గ్రాలు
బలవేగరేఖ నల్వదివేలతురగంబు లేనరేంద్రునివాగె నెపుడుఁ దిరుగుఁ
బ్రతివాసరంబు డెబ్బదియేనుపుట్లు నే, యేవిభుమందల నెపుడుఁ గల్గు
గీ. నట్టి యధికవిభవుఁ డగుకులోత్తుంగరా, జేంద్రచోడనృపతి కిష్టసచివ
తంత్రముఖ్యుఁ డనఁగు మంత్రి గోవిందనం, దనుఁడు కొమ్మనప్రధానుఁ డొప్పు. 24

ఉ. ఇల వెలనాటిచోడమనుజేంద్రునమాత్యత యానవాలుగాఁ
గులతిలకంబుగా మనినకొమ్మనప్రెగ్గడ కీర్తిమాటలన్
దెలుపఁగ నేలతత్ప్రియఁ బ్రతిష్ఠిత మైనతటాకదేవతా
నిలయమహాగ్రహారతతి నేఁటికి నెల్లెడఁ దాన చెప్పఁగన్. 25

సీ. రమణీయ మైనకూర్మగ్రామమునయందు గరుదద్రి పురమునఁ గొత్తచర్లఁ

త్రిపురాంతకమునఁ జేర్చిన కోట్టిదానబొగ్గ, రమునఁ గరంచెరాష్ట్రంబున [illegible]
రేలమంచి లాదిగా నెలమి ముప్పదిరెండు విష్ణుప్రతిష్ఠలు నెలయఁ జేసి
నిచ్చ వేపురు మేదినీసురవరులకుఁ బంతి సద్భక్తితో భోజనంబు

గీ. దనర నిమాటమై జన్మవ్రతంబు గాఁగ, మనువు నడిపిన కొమ్మనమంత్రి గుని
బుద్ధిలోన బృహస్పతి బోలువాని, బోలఁగలుగుదురే ధర్మపురుషు లెఁగు. 26

మ. అరు దంద దై వెలనాటిచోడమనుజేంద్రాజ్ఞాపనం బూని దు
స్తరశక్తింజని యేకవింశతిసహస్రగ్రామసంఖ్యాక మై
ధరణిం జేర్చిన పాకనాడు నిజదోర్దండైకలగ్నంబుగాఁ
బరిపాలించె నమాత్యకొమ్మన జగత్ప్రఖ్యాతచారిత్రుఁ డై. 27

క. బలము మెయిఁ గటకసామం, తులు గరిహయబహుళసేనతో నేతేరన్
దలపడియెఁ గొమ్మసచివుఁడు, బలియుం డై కోత్రచర్లపరిసరభూమిన్. 28

సీ. సెలకట్టెవాటునఁ జెలఁగి రెంటిని మూఁటిఁ గూడ గుఱ్ఱంబులు గుదులు గ్రుచ్చ
బ్రతిమొగం బగునరిపతులకత్తళ మునఁ గడిమి మై వీఁపులు వెడలఁ బొడుచుఁ
బందంపుగోటియలపగిది నేనుంగుల ధారశుద్ధిగ నసిధారఁ దునుముఁ
జిదియించుఁ బగిలించుఁ జేతులతీఁటవో వడిఁగాండమేసి మావంతులెల్ల

గీ. తల పుడికివేసి మావంతు తలలు శత్రు, రాజశిరములు దొరికించు [illegible]
వాగె నుబ్బెడు తనవారువంబుచేత, మహితశౌర్యుండు కొమ్మనామాత్యవరుఁడు. 29

చ. అరిగజకుంభపాటనవిహారము కొమ్మనమంత్రి సల్పుచో
నురివినమౌక్తికప్రజము లుర్విపయిం బొలిచెం దదీయసం
గరహతవీరదోర్గ్రహణకౌతకసంభ్రమఖేచరీపర
స్ఫురతనుమర్దనోద్గళితభాసురహారమణీచయం బనన్. 30

క. ఆకొమ్మనపెద్దసుతుఁడు, డై కేతన చోడభూవరాత్మజుఁ డై [illegible]
ర్యాకరుఁ డగుపృథ్వీశమ, హీకాంతునిమంత్రి యయ్యె నెంతయుఁ బేర్మిన్. 31

ఉ. కౌశికగోత్రభూసురశిఖామణి కేతనభూవరుండు పృ
థ్వీశనరేంద్రమంత్రియయియొప్పెడఁ జాలఁ బొగడ్త కెక్కె నా
కాశనదీమరాళశివకాశసురాశనతాదకేశనీ
కాశతరాధిరోచిరవకాశవికాసయశోవిశాలుఁ డై. 32

ఉ. కేతనమంత్రినందనులు కీర్తివహించిరి బంధుజాత వి
జ్ఞాతవినీతభావుఁ డనఁజాలిన కొమ్మనదండనాథుఁడున్

శాత్రవహృత్పవిత్రమభాసురతేజుఁడు మల్లశౌరియున్
బీత్రసమస్తసజ్జనుఁడు భీమనపెగ్గడయుం గులాగ్రణుల్. 33

ఉ. అంద జిలోనఁ శాత్రయమున నారసిచూడఁగఁ జిన్నయయ్యఁ బెం
పొందిన గుణంబులం బొగడనొందె ధరిత్రి నమాత్యభీముఁడా
నందము తల్లిదండ్రులుమనంబున నొందఁగ మందిరంబునన్
గుందవరాచ్ఛకచ్ఛపమకుందము లందము పెంపుఁ జెందఁగన్. 34

సీ. క్షితిఁ గశ్యపప్రజాపతిమన్కుఁడై తాను బట్టుట నతనిన పోలు ననుచు
జను లెల్లవారును దను సెంచ నెగడిన గుండదండాధీశుకూర్మిపుత్రిఁ
బుణ్యలక్షణమూర్తిఁ బోలన మారన పేరనలాదిగాఁ బేరుగలుగు
సచివసప్తకముతో జనియించిమునుఁ గులభూధరంబులతోడఁ బుట్టినట్టి

గీ. వసుమతీదేవి కెన యనవచ్చు పోల, మాంబఁ బెండ్లాడెఁ దనయన్వయంబు పావ
నంబు లోకంబు కీర్తిపూర్ణంబు గాఁగ, భీమనామాత్యుఁ డరిరాజభీకరుండు. 35

సీ. పుణ్యంబుముడి మోచుపొలఁతులకెల్ల నీపువుఁబోడి యాదల భూషణంబు
పతియాజ్ఞ దలనిడి బరియింత గడవని లలనల కీయింతి తిలకలక్ష్మి,
తోడి పూసికట్టి బంధువులకునిడి యున్న పడతుల కీపుణ్యభామ యొజ్జ
కడుపుచల్లగ మేలికొడుకుల బడసిన సుదతులకీచామ మొదలిపేరు

గీ. తాల్మిగని యొప్పుకందువ తగవు నెలవు, ధర్మములయిక్క మొగమాటతానకంబు,
సుగుణములతావు వినయంబుచో టనంగఁ, బోలమాంబిక యెల్లెడఁ బొగడ నెగడె. 36

చ. అతిశయపౌరుషైకపరు లైజనియించిరి పుత్రులట్టిజం,
పతులకు మువ్వురత్యుత్కృపానిధి కేతనదండనాథుఁడున్,,
క్షితిధరతుల్యు డైనచినకేతనమంత్రియు సర్వసద్గుణా
యుతనసుబుద్ధిగుండసచివాగ్రణియున్ నిజవంశభూషణుల్. 37

ఉ. శోభనపర్వతంబునఁ బ్రరూఢము లైనయనర్ఘ్యరత్నసం,
దోహము నట్టినందనులతోఁ దనవృద్ధియు బంధురక్షణో
త్సాహము శాత్రవాక్రమణోత్తములు ధన్యులఁజేయుగుణంబు పత్తిశా
గేహ విశుద్ధబుద్ధి యగుకేతనమంత్రికి నొప్పు నెప్పుడున్. 38

ఉ. నూతనదర్పకుండన మనోహరమైనసురూపమొంది వి
ఖ్యాతకవిత్వసంపదఁ బొగడ్తకు నెక్కి యశేషబాంధవ
వ్రాతహితాత్ముఁడై గణకవర్గకళామహిమన్ బ్రగల్భుఁడై

కేతనమంత్రి దిగ్విజయకీర్తి వహించె సమాత్యకోటిలోన్. 39

శా. పుట్టెం గుంటన బంధుగోత్రములతోఁ బుణ్యప్రభావంబుతోఁ
బట్టెం బావను భూమి సప్రతిమమై పెంపారు భాగ్యంబుతోఁ
గట్టెం జీఁ విరోధిమానవమనోగర్వప్రపంచంబుతోఁ
బట్టెం గంటము సర్వదీనభరణప్రాశస్త్యలక్ష్మితోన్. 40

ఉ. భారతిదాఁ దిపెన్నిధులు బాలసఖుల్ తొలుదివ్య నిశ్చలా
ధారత [illegible] లుదాత్తవిభూషణము ల్వివేక వి
స్తారము [illegible] సంగతి వారిత జనప్రశస్తి ది
క్పూరితకీర్తి తోయని [illegible] భీమయగుఁ [illegible] మంత్రికిన్. 41

సీ. పుణ్యానదీతీరభూమిఁ దాని లిపిన [illegible] విప్రగణంబుచేత
సరసకవిత్వప్రసంగతిఁ [illegible] శ్రీగిరిగోనియ్యాడు [illegible] విజనులచేత
గర్పూరకస్తూరికాము [illegible] సభలోని ప్రభుల చేత
గాంతు [illegible] [illegible] యాపకుర్తులు [illegible] దువభూవితతిచేత

గీ. దానశక్తి బహుళ [illegible] [illegible] [illegible] సొబగు [illegible]
నెగడుచుండ [illegible] [illegible] [illegible] దములమతిగురుండు. 42

శా. శైలవ్రాతము [illegible] లు [illegible]
జాలంబుల్ [illegible] [illegible] గన్నముల్
వేలాసేతువు [illegible] [illegible]
డాలంకార మమార్యగు [illegible] [illegible]. 43

సీ. వడుగుఁ బెండిలిఁ జేయు [illegible] [illegible] [illegible] [illegible]
దొడఁ బూయఁ గట్టంగ [illegible] [illegible] [illegible] [illegible] బోరుఁ
[illegible] గాయకప్రము [illegible] [illegible] [illegible] [illegible]
బాటించి కాకుళేశ్వరు [illegible] [illegible] [illegible] [illegible]

గీ. ధర్మజుఁడు భానుజుఁడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
దామమును [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]

చ. నలువుగఁ గాకుళేశుతిరునాళ్ళ [illegible] గుండమంత్రి [illegible]
ర్మలమతిఁ బిట్టువేగమున [illegible] [illegible] [illegible]
నలవడు హేమవృష్టికిరియ [illegible] [illegible] [illegible]
గలవొనరాలు మాత్యములు [illegible] [illegible] [illegible]

సీ. ఘనకళాస్థానము శ్రీనివాసోచితస్థానము శ్రీకంఠసద్మమగుచు సద్విలాసములయందు
ఫణితి జాతియుఁ గీర్తి యెసఁగుచుండు. దనుంగరా బాహుబలికి సర్వభాషలందు
వదనవికాసంబు మృదువాక్యశోభయు బంధుజనులయందుఁ సర్వజనులయందు
మరత్రిలోకముఁ బొగడఁబడుచు గణకసత్ప్రీతినొసఁగు సర్వవిద్యలందు
గీ. మన్ననయును నిక్కంపుసుమతియుమిత్రి, గణుతిగాంచిన పండితగణములందు
ననుచు సహజంబులివియు వర్ణనలుగాఁగ, గుండమాహాత్మ్యుఁడగు మంత్రికుంజరునకు 46
క. ఈగుణములు దీపింపఁగ, గుణచింతామణికి నతిస్థిరధరో
ద్యోగమతికిఁ దాత్రిపురా, నాగమనమృత్యుంజయుండ తాదలఁ జూతికిన్. 47
వ. ఇష్టార్థసిద్ధియు నైశ్వర్యసమృద్ధియుఁ బుత్రపౌత్రాభివృద్ధియుఁ గాఁ జేపట్టింప
బూనిన కథాక్రమం బెట్టి దన్నన. 48

——కథాప్రారంభము——

క. పరిమితవిభవ మైథా, త్రిపురంబు బరఁగిన కళింగదేశమునం దిం
దిరపురంబుఁ బోలె నొప్పం ద్రిపురీనగరంబు సంస్తుతికిఁ బట్టముగన్. 49
క. ఉరగస్త్రీజలకేళీ, కరణంబులు దేవకన్యకాక్రీడాసం
చరణంబులు తమకమదనరసికరిం బడి పూలు పాలయము లొప్పుఁ గడున్. 50
మ. నవముక్తాఫలరాసులన్ రుచిరనానామణిశ్రేణి శు
క్తివితానంబులు హేమవాలుకలు నక్షీణప్రతిసంఘంబులున్
భువనస్తుత్యములై పురాంగణములొప్పం జూపఁగాఁ గుంభసం
భవపీతాంబునిధిస్థలాభినవవిస్ఫారంబులై యొప్పుచున్. 51
చ. మిగిలినవేడ్క నాట్యములు మీఁదటివేల్పులు చేయఁ దన్మృదం
గగణనినాదముం దలంపుగా శిఖరంబులఁ బట్టియున్న యా
మ్మొగసాలమేడలకుఁ గదిసి మ్రోసిన నాకకనకమాటు తాళవృ
త్తిఁగని యెఱుంగవచ్చుఁ బురిదేవగృహంబుల మర్దళధ్వనుల్. 52
క. పురవారస్త్రీవిహారిణులు లగు, తరుణులవదనములతోడఁ దడఁబడ్డ ననిశం
కళ్లహాభవుఁ డెఱుక యిడెఁగా, కరయం గందేలయిందునన్నదు ఘటించున్. 53
చ. అనిశము మీఁదటన్ సొగసుఁగన్నవిగసనలం గని, నాఁడు నీడికిం
దనికినకామవేదన సుధారుచిఁ జల్లని పట్టి విశ్రమిం
చెనొ యనఁ జంద్రకాంతస్థలశీతలనిర్మలపాణ్డుపద్మములం
జెలువొంద ధాతురలందుఁ బరిపూర్ణబన్నఁ దీర్థమయ్యె మొత్తులన్. 54

చ. కలితకపోలసాంద్రమదగంధవశభ్రమితాళిమాలికల్
పలుమఱు మీఁద మూఁగినబలాహకమై కనుపట్టు శీకరం
బులు బహునిర్ఝరంబులుగ బొల్చుచు జేగురుఁనూర్యకాంతభం
గులుగఁ బురంబులోన నడకొండలఁబోలి చరించు నేనుఁగుల్. 55

చ. ఒడలుల కానరుండఁ బడియుండెడుగాడ్పులు దీర్ఘపక్షము
ల్విడిచి ధరం జరించునహివిద్విషు లర్థి ననూరుమ్మరూపము
ల్వడసినచిత్రము ల్బదరఁ బాఱిన చెల్లనుగాల్చి యొకర్చితో
నిడిన బెడంగుపోగు లన నెంతయు నొప్పుఁ బురిం దురంగముల్. 56

ఉ. అత్రిసమాను లర్జునసమాధికశూరులు దేవవర్ణినీ
పుత్రమహాధనుల్ విదురపూర్ణగుణుల్ మదనాయుధోపఘా
పాత్రము లుగ్రసింహనిభబాహుబలు ల్దలపంగ క్షాత్రమాన్యత
క్షత్రము వైశ్యశూద్రగణికాసుభటోత్తము లప్పురంబునన్. 57

చ. సరసిజపత్రలోచనలచందనచర్చల నొందుచుం దలో
దరుల మెఱుంగుఁగప్పురపుఁదావులతో సరసంబులాడుచున్
దరుణుల గట్టిచన్నుగవఁ దాఁకుచు ధన్యత నొందగాఁ
దిరుగుచు నుండు నింపుగల తెమ్మెరలెప్పుడు నప్పురంబునన్. 58

మ. లలనారోహణవాద్యమానబహుడోలాఘంటికానాదముం
గలధౌతోజ్జ్వలపంజరాకలితశాకక్లోకికారావసం
కులముం జంచదమందతుట్వదపదీకోలాహలంబుల్ కడున్
దలమై మర్దళదుందుభిప్రభృతివాద్యస్వానతోఁ జుంబురిన్. 59

చ. దలముగ నెల్లచోఁ బ్రసూనలతానివహంబులఁ గాటుపుష్పాదుల్
పులినదళంబుపైఁ జెలువొందంగ మీఁదటఁ దేలు కేతకీ
దళముల మెత్తమోడలవిధంబునఁ దేలఁగఁ బాఱుఁ బెద్దలై
ఫలరసవాహినుల్ పురియుపాంతవనంబులఁ గొన్ని చోటులన్. 60

వ. అట్టిపురంబునకధీశ్వరుండు. 61

చ. దశరథరాముతమ్ముఁడనఁ దాఁ దగులక్ష్మణుపుత్రుఁడై యశో
వశుఁడగుచంద్రకేతునకు వంశజుఁడైన మహేంద్రపాలుఁడా
శశధర మూర్తినా మనఁజాలుప్రతాపముతో జగం బెఱిం
గఁ ఘన నేల నాన్యపతిగా నిలిచెన్ కులాచలంబుపై. 62

సీ. తనకృపాజలధికి ధరణీతలంబు పై మానవేంద్రులు నీటిమీనులు గాఁగ
దనకీర్తి దశదిశాంగనలపాపటబొట్టులకును ముత్తెంపుసూసకము గాఁగ
దనవాలు రిపుసంఘమునకు బద్ధకవాటగోద్వారమునఁ గుంచెకోల గాఁగ
దనమూర్తి కామినీజనచకోరికలకుఁ బార్వణచంద్రబింబంబు గాఁగ
గీ. దనరు నుదయాస్తశిఖరులు దనప్రతాప, దీపికాస్తంభయుగ్మమై తేజరిల్ల
నెగడె నాదిమమహీనాథనిభ మహాప్ర, భావుఁ డనఁ జాలు కేయూరబాహువిభుఁడు
మ. చతురప్రజ్ఞుఁడు చంద్రగుప్తున కిలం జాణక్యుభంగిం దివ
స్పతికిం దైవతమంత్రియోజ సుమనశ్శ్లాఘ్యుండు వత్సావనీ
పతికిం దాఁటి యుగంధరాఖ్యుగతి శుంభత్పుణ్యుఁ డమ్మేదినీ
పతికిం బ్రెగ్గడ భాగురాయణుఁ డనం బ్రఖ్యాతుఁ డిప్పసిల్లెన్. 64
సీ. ఆరోగ్యవద్దేహుఁ డాకారశాలి వంశక్రమాగతసువిస్తారబుద్ధి
ధీరుఁ డాఢ్యుండు గంభీరుఁ డవ్యసని ప్రజానందకరుఁడు దయాన్వితుండు
నిజమర్మగోపననిపుణుండు పరమర్మభేదననిపుణుఁడు సాదరోక్తి
శీలుఁ డాచారవిశిష్టుండు సర్వవిద్యానిధి ఘనుఁ డుత్తమాన్వయుండు
గీ. లీలవాఁడు శూరుఁ డాలస్యరహితుఁ డౌ, చిత్యపరుఁడు నిఖిలచిత్తవిదుఁడు
భర్తవలను గలఁడు భక్తుండు చెలికాఁ, డ, నంగ మంత్రిముఖ్యుఁ డతఁడు వెలసె. 65
ఉ. రాజకళాసరోజవనరాజమరాళి యుపాయసాయక
భ్రాజితచాపశింజిని పరాక్రమసంహృతవైరిభూపతి
శ్రీజయిత్రి ధర్మపరిశిక్షితవర్తన మేదినీప్రజా
రాజగళత్సుధారసతరంగిణి యాలనిబుద్ధి యారయన్. 66
శా. క్షోణీశోత్తముఁ డైనభూపతికిఁ దేజోరాశికిం దేవి యై
యేణీలోచన రత్నసుందరి యనన్ హేలామనోహారి క
ల్యాణాకార సరోజగంధి కుచభారానమ్రతన్వంగి య
క్షీణప్రౌఢవివేకమాన యగుచుం జెల్వొందు నత్యంతమున్. 67
శా. ఆలీలావతితోడ నావిభుఁడు కామాసక్తరాగక్రియా
లోలుండై విహరించు నెప్పుడును సంలుప్తావనీశౌర్యుఁడై
కేళీపర్వతరత్నకందరములన్ క్రీడానివాసంబులన్
లీలోద్యానమదాళిసంతమసవల్లీగేహమధ్యంబులన్. 68
చ. నిముషులు గానియుల్కలను నిండి తొలంగుచు నుండుకాంతులన్

దడఁబడు కామతంత్రములఁ దప్పు లెఱుంగని తత్తరింతలన్
గడపటలేనికూటములఁ గప్పెడుచొక్కులఁ గాన రెన్నఁడున్
బడతియు మేదినీశుఁడుఁ బ్రభాతములొకలు రాత్రిపోకలున్. 69

సీ. అంగనాకుచమండలాసక్తమై బుద్ధి భూమండలముదెసఁ బోవ దయ్యె
లలన భ్రూచాపవిలాసంబు మెచ్చులఁ జాప మెన్నడు దృష్టి సైఁప దయ్యె
భామినీరుచిరాంగపరిరంభలోలత సప్తాంగరక్షణస్మరణ మెడలెఁ
దరళాక్షిచూడ్కులఁ దా నాజ్ఞపడి యున్కి ధర నాజ్ఞ చెల్లించుతగవు మఱచె
గీ. రమణితోడి సతతరతిరాజతంత్రమో, హమున రాజ్యతంత్రవిముఖుఁ డయ్యె
నవనిపతికి యోషిదనురాగవారాశి, పోడుముట్టి నోలలాడుచుండి. 70

ఉ. ఏకరసప్రమత్తుఁ డగు నేలికచందముఁ జూచి గాఢచిం
తాకులబుద్ధి యై తలరి యాతని ప్రెగ్గడ భాగురాయణుం
డీకొఱగానిచందముల నీనరనాథునిఁ బాప నేక్రియం
జేకుఱు నా కుపాయ మని చిత్తములోనఁ దలంచుచుండఁగన్. 71

క. నానాదేశమ్ములకును, దా నటుఁ బనుపంగఁ జనిన తనచారులలో
ధీనిధి మతిమంతుఁ డనం, గా నొక్కఁడు వచ్చి సమయకర్తవ్యంబుల్. 72

వ. నడిపి యుండెడ నేకాంతం బిచ్చిన వాఁడునుం దన యరయంబోయిన లాటదేశమం
దలి విశేషంబు లెఱింగించి మహారాష్ట్రాధినాథుం డగుపరిఘుబాహుండు తనమీఁద
దండెత్తి వచ్చుచునికి విని యతనియుప్పతి యోద్ధ్వక లాటేశ్వరుం డగుచండవర్మ
చింతించుచున్నవాఁ డనియుం జెప్పి మఱియు నిది యొక్కరహస్యం బెవ్వ రెఱుం
గనియది యవధరింపు మని యిట్లనియె. 73

సీ. సచివభూషణ లాటజనపతి యొకకూఁతుఁ ద్రిభువనసౌందర్యవిభవలక్ష్మి
యగుదానిఁ గని తనయన్వయంబునఁ బూర్వు లేకసంతతు లగు టెఱిఁగి తనకుఁ
బుత్రుఁ డంతకుమున్ను బుట్టమి నీబిడ్డ నింతిఁగాఁ దెలనివా రెఱిఁగిరేని
నిటమీఁద గద్దియ కెవ్వరు దిక్కు లే రని చుల్కఁగాఁ జూతు రని తలంచి
గీ. తాను దేవియు దాదియుఁదక్కఁబుట్టి, నంతనుండియు నిక్కొఱ్ఱ మన్యు లెఱుఁగ
కుండ సుతుఁ డని ప్రోయించెయుక్తిపేర్మిఁ, బెనుపఁ బెరిఁగియకన్య జవ్వనముచెందు.
క. ఊనికియు నవ్వనితం బొం, దినపురుషుఁడు సార్వభౌమ తేజోమహిమం
గను నని యొకముని యేకత, మునఁ దత్పిత్రజనులతోఁడ ముసు జెప్పటయుఁన్.
వ అక్కన్నియ పేరు మృగాంకావళి యై యుండెడ మృగాంకవర్మ యని పుత్రనామం

బూగాఁ బిలుతు రనియును విన్నవించిన మెచ్చి వానికిఁ దగినపసదనం బిచ్చి వీడుకొలిపి భాగురాయణుం డంతట. 76.

శా. గౌళీనిర్జరరాజనందనుని బంగాళీముఖాబ్జార్కు నం
ధ్రీలీలాంగజు ఘూర్జరీరతికళాదీక్షాసముద్భాసితున్
జోళీలోలవిలోచనోత్పలసుధాంశుం గుంతలీభద్రు నే
పాళీనూతనకూచిమారుఁ గుకురీప్రత్యగ్రపాంచాలునిన్. 77

క. పురుషార్థగుణప్రీతున్, హరిభక్తిసుగంధిమానసాంభోజాతున్
నిరుపమసద్గుణహారున్, ధరణీకల్పద్రుమాభిధానఖ్యాతున్. 78

మాలిని. సకలసుగుణవారున్ సర్వలోకోపకారున్
సురుచిరమణిహారున్ సుందరీచిత్తచోరున్
నిరుపమధృతిహారున్ నీతివిద్యావిహారున్
బురుషతనుసుమేరున్ బోలమాంబాకుమారున్. 79

గద్య—ఇది సకలసుకవిజనవిధేయ మంచననామధేయప్రణీతం బైన కేయూరబాహుచరిత్రం బనుమహాప్రబంధమునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

కేయూరబాహుచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీరమణకటాక్షసుధా, సారవివర్ధితవిశిష్టసంపత్స్వా
ధార సదాచార యశ, స్తారకితవశాశ గుండపండాధీశున్. 1

ఉ. తనమేనల్లుని సోమదత్తు బహుతంత్రప్రౌఢు ధీమంతుఁ జ
య్యన నచ్చోటికిఁ బిల్వఁగాఁబనిచి యేకాంతంబునన్ రాజ
వర్తనముం జారులచేత విన్నవియు మీఁదం దాను జేయం దలం
చినకార్యంబులుఁ జెప్పి విస్మితరుచిశ్రీవక్త్రుఁడై వానికిన్. 2

క. మతియుతుఁడు గాదె లాట, క్షితిపతి యిటుఁగార్యగుప్తి సేయఁగవలదే
మతి యింత లేక బహుజన, పతినయ్యెద ననుట పిన్నపసియే తలఁపన్. 3

వ. అనవుడు సోమదత్తుఁ డాసచివోత్తముతో ని ట్లనియె 4

క. పొసఁగఁ బరికింప నేర్చిన, వసుమతిపై బుద్ధిగలుగువారలు ప్రాఁతే
యసదృశగుణబహురత్నా, వసుంధరా యనుట నేఁటివచనమె చెపుమా. 5

క. ఏల వెఱఁగంద నొకరుని, పాలిటిదే బుద్ధి వైశ్యబాలిక వినవే
ప్రాలసరితైల మమ్మియుఁ, దా లాభముఁ గొనదె తొల్లి తజ్ఞులు మెచ్చన్. 6

వ. ఆకథ యించుక యవధరింపు మని యి ట్లనియె. 7

క. కాంచీపురమున నొకరుఁడు, కాంచనగుప్తుఁ డను బుద్ధిగలవైశ్యుఁ డని
ర్వ్యాంచనుఁడు సుతున కరయం, బంచెం బరిణయముసేయ బాలిక నొకతెన్. 8

చ. పనిచిన వారు వైశ్యకులబాలలఁ జూచుచుఁ నప్పురాంగణం
బున నొకక్రేవ నొక్కరుఁడు మూఁటెఁడుప్రాలకు నూనెసంతలోఁ
గొనఁ జనుదెంచి బియ్యమునకున్ సరి తైలము వోయు మన్న నా
తనిపలు కెవ్వరున్ వినక తద్దయు నవ్వుచు గేలిసేయుచున్. 9

క. ప్రా లేడుమానికెలకుం, దైలము మానెఁడు పురమ్ముధారణ గలుగన్
బ్రాలసరి తైల మడిగిన, జాలియు యగుఁగాని నీకుఁ జము రే లబ్బున్. 10

క. అని పలుక మఱియు నడుగం, గని యచ్చట నున్నవైశ్యకన్య యొకతె యా
తనిఁ జీరి కలదు నూనియ, కొనిపోవే రమ్ము ప్రాలకును సరిలెక్కన్. 11

వ. అని పలికి చేరవచ్చిన మూట దింపించి బియ్యము లెస్సయవిగాఁ జూచి వానితో
మఱియు ని ట్లనియె. 12

క. ప్రా లొక్కటఁ గొని దానన, తైలము దిగువాఁడఁ బోయుదానను నీకుం
బోలినఁ బ్రాలం గొలువుము, చాలము నీతోడఁ బిసపి జగడములాడన్. 13

వ. అనుపల్కులకు వాఁ డొడంబడుటయు. 14

క. పళ్ళెరంబుఁ దెచ్చి పటుబుద్ధి బియ్యంబు, దాని నిండఁ గొని ముపంబుతోడ
నంప వోసెఁ దైల మంచులు దిగువాఁడఁ, నవ్విధంబు మెచ్చ నానహింప. 15

క. చని కాంచనగుప్తునకున్, వినిపించిరి యతనివారు వేగమ యతఁ డం
దునఁ దద్బుద్ధివిశేషము, గొనియాడుచు దానిఁ దనదు కోడలిఁ జేసెన్. 16

వ. కావున మతిగలవారు లోకమున లే కుందురే యని సోమదత్తుం డాసచివోత్తము
తోడ మఱియు ని ట్లనియె. 17

క. మతి గలిగియుఁ దాత్కాలిక, మతి గలుగక యుండెనేఁ బ్రమాదమువచ్చున్
మతిమన్నర తాత్కాలిక, మతిఁ గాదే దత్తుఁ డొకప్రమాదముఁ గడచెన్. 18

వ. అక్కథ యె ట్లనిన. 19

క. తురికాపురమున నొకభూ, సురతిలకుఁడు దత్తుఁ డనఁగ సులభవివేక
స్ఫురణుం డయ్యును దోషా, కర మగుయావనముచేతఁ గాముకుఁ డయ్యెన్. 20

క. అతని పొరుగింటియంగన, యతిశయసౌందర్య దానియధిపతి శస్త్రి
స్వాతుఁ డుగ్రుం డ ట్లైనను, ధృతి దానిం జెఱుపఁ గోర్కిఁగలుసాగన్. 21

క. ఆ వాలుఁగంటి యొంటిగ, నేవల మెలఁగినను మ్రొక్కి నిశ్లాఘ్యార్థం
డావిప్రుచేత యితరుల, చే విని యక్కాంతమగఁడు చిత్తము గలఁగన్. 22

చ. అరసెదఁగాక యివ్వడుగునాగడ మంచు వసించె నంగణాం
తరమున గోడమాటువడి దత్తుఁ డెఱుంగక యుండె వాని సుం
దరి పనిబెంట నద్దెసకుఁ దాఁ జనుదేర నిజేచ్ఛ నాత్మమం
దిరమున నుండి యావెలఁదిదిక్కునకుం జని యంత దత్తుఁడున్. 23

ఉ. ఎప్పటియట్ల యింతిఁ గని యేడ్తెఱ మ్రొక్కిన దానివల్లభుం
డప్పుడ దిగ్గన న్నెగసి యచ్చటఁ దోఁచిన వాఁడు దిట్టఁ డై
తప్పక యన్నిదిక్కులకుఁ దా వెడ మ్రొక్కి ప్రదక్షిణంబుతోఁ
జప్పుడుగాఁ జపించుచును జండమరీచికి మ్రొక్కెఁ బల్మఱున్. 24

క. అది జపముతోడిమ్రొక్కని, పాపలినకోపంబుఁ దొలఁగి పోయె భటుం డి

ట్రిది తాత్కాలికమతిసం, పద యాపద లైనచోటఁ బ్రజ్ఞానిలయా. 25

క. మతిలేనివాఁడు విద్యా, న్వితుఁ డయ్యును మేలు వడయ నేరఁడు విద్యా
న్వితుఁ డయ్యుఁ దొల్లి గార్గ్యుఁడు, హతుఁ డయ్యెంగాదె విమతి యై యొకపులిచేన్

వ. అక్కథ యె ట్లనిన. 27

క గార్గ్యుఁ డనువిప్రుఁ డొకరుఁడు, దుర్గారాధనముఁ జెక్కుదోసఁగులఁ బడుచున్
దుర్గాటవిలోఁ జేయ ని. రర్గళగతిఁ దన్నుఁ జూచి యాయంబికయున్. 28

క. వర మడుగు మనిన మ్రొక్కుచు, సరభస మగుకాంక్షతోడ సంజీవని ని
ర్భరకరుణ న్నాకొసఁగుము, పరమేశ్వరి యనినఁ గొన్ని పచ్చనియాకుల్. 29

చ. తలఁచినమాత్ర నాత్మకరతామరసంబున నున్న వాని ని
మ్ములఁ గృపసేసి వీఁ రసముం బయిపైఁ జిలికింపఁగా శవ
మ్ములకును బ్రాణముల్ గలిగి ముంపటిరూపము వచ్చి తేజముం
బల్లమును జెంది పూర్వగుణభంగిఁ జరించుట కల్గు నెల్లెడన్. 30

క. ఎండవు తఱుఁగ వనుచు నిడి, చండిక పొడఁగానరాక చనుటయు మదిలో
నిండిన సంతసమున వి, ప్రుం డవికొని యాత్మపురము త్రోవ నొకరుఁడున్. 31

చ. చను నెడ నిర్మనుష్య మగుచక్కటి నప్పెనుగాన నెండిపో
యిన యొకపుండరీకశవ మీరము వెల్వల నున్నఁ జేరఁగాఁ
జని తన కన్నయౌషధముశక్తి నిజంబుగఁ జూడ నెంచి చే
త నలఁపి యాకులం బసరు దానిపయిం బిడిచెం గుబుద్ధి యై. 32

చ. పిడిచిన నేమిచెప్ప నతిభీకరదుస్సహపుండరీక మ
ప్పుడ తన నిద్ర మేల్కనినపోలిక మ్రోగుచు బిట్టు లేచి య
వ్వెడఁ గగువిప్రుఁ గూయిడఁగఁ జేసి మృతుం బొనరించి మ్రింగె మే
ల్వడసియు బుద్ధిచాలనియభాగ్యులు తత్ఫల మంద నేర్తురే. 33

క. మతియ కళాకృషిబీజము, మతియ తనఫలప్రదక్షమాజము తలఁపన్
మతియ చెలి మతియ చుట్టము, మతిహీనులు చూడ మొరడుమ్రాకులు ధాత్రిన్. 34

వ. అని పలికి తన్మతిం బ్రశంసించి తత్ప్రసంగం బట్లుండనిచ్చి తమరాజు వర్తనంబుఁ దడవి చేయవలసిన కార్యంబు సేయం దలంచి సోమదత్తుండు మాతులున కి ట్లనియె. 35

క. ఏ రసమున కెవ్వఁడు ప్రియుఁ, డా రసమున యందుఁ బోల్చి యభినవరుచివి
స్తారము పుట్టించిన మును, జేరినదెస విడిచి మనము సేయు నవలకున్. 36

క. మాటలు పెక్కేటికి మన, నాటోపము భూమిపతికి నతిశయముగ మే
ల్కోటిఁ గనఁబఱచి మన సా, రాటపదంజేసికాని రా దుడిగింపన్. 37

క. కావున మన మిటకు మృగాం, కావలిఁ గొనివచ్చి చూపి యధిపు మనంబున్
దేవివలన నూటాడం, గా వేగమ చేయనలయు గాఢవివేకా. 38

వ. అట మీఁద నక్కన్య వరించి మనరాజు సార్వభౌమత్వముఁ జెందు నీ యుపాయంబునకు నపాయవిమోచనంబును శ్రేయస్కరంబునగుట దీనిం గడవం గార్యంబొండు గలదే యక్కన్యకారత్నంబు రప్పింప మనకు నిది సమయం బది యె ట్లనిన నా రాజు రత్నసుందరి పినతల్లి భర్త యగుట బాంధవంబు దోఁప సహాయులం దగు వారిఁ గొందఱిం బుచ్చి పరిఘుబాహుతోడ యుద్ధం బొనర్చునాఁడు నీపుత్త్రుండగు మృగాంకవర్మ యట నుండ వలవ దిటఁ బుత్తెంచునది యని దేవిపేరిలేఖ పుత్తెంచిన నతండును సంతసిల్లుచు నిచటికిఁ బుత్తెంచు మన మతనికిఁ బ్రియంబుఁ జేసినవారమ పోలె మనకార్యంబు నిర్వర్తించుకొంద మిది యట్టిద. 39

క. నయవంతులు నిజకార్య, ప్రయోజనములకును జేయు పను లన్యులుమా
కయి సేసిరి వీరనుచుం, బ్రియ మందఁగఁ జేయుదురు భరితకౌశలులై. 40

క. ఇతరులు తనవలనఁ బ్రమో, దితులై యుండంగఁ దాను దిట్టతనముతో
మతిఁ దన కార్యము నడపిన, చతురిక కథ వినవె యిట్టిచందము దెలియన్. 41

సీ. విదిశాపురంబున వికచాంబుజానన చతురిక యనునది చాల వాసి
గలవారకామిని గల దొర్తు దాని కన్నగర మేలెడురాజు నగరి బచ్చు
కొడు కర్థపాలనాఖ్యుఁడు మంత్రిపుత్త్రుండు బహుతంత్రుఁ డనుపేరఁ బరఁగువాఁడు
తలవరి యగు దండధారుండుఁ బాతాళఖనికాభిధానంబు గలుగునట్టి

గీ. చోరుఁడొకరుఁడుబోఁటుగులై భూరిధనము, లొసఁగ సిరి గల్గి నలువుర యుల్లములను
దాను దక్కంగఁగొని వారు తమకలిమికి, కూర్చు నన నత్తలోదరి నేర్చి మెలఁగు.

శా. ఆరామాతిలకంబు కూరిమిసఖుండై యుండు నవ్వీటిలో
నారీనాయకసంధివిగ్రహవిధానప్రౌఢసాచివ్యసం
చారైకప్రవణుం డధిష్ఠితమహాసాధుత్వవేషుండు మం
దారాఖ్యుం డగు విప్రుఁ డొక్కరుఁడు మేధాభూషణుం డెల్లెడన్. 43

క. అతఁ డా చతురిక విటజన, చతుష్టయముఁ గూడఁ దనవశం బగుగతి స
న్మతిఁ జేసి వారి కిష్టా, ప్తతఁ గైకొనువాఁడుఁ బోలెఁ దా వర్తించున్. 44

వ. ఇట్లు వర్తించుచు నమ్మందారుం డొక్కనాఁ డర్థపాలనాఖ్యు మందిరంబునకుం బో

యి య్యేకాంతంబున నిష్టాలాపగోష్ఠి నడపు సమయంబున. 45

క. అతనికిఁబరమాప్తుండై, చతురిక నీవలని కూర్మి చాల గలుగఁ జే
సితి వంట నిజమా యనవుడు, నతిశయరాగాంధబుద్ధియై వాఁ డనియెన్. 46

ఉ. ఎన్నఁడుఁ జేర నీ దొరల నేఁ జనుదెంచినఁ బ్రీతితోఁడ న
త్యున్నత మైన మచ్చు పయి నుంచు మహోజ్జ్వలరత్నభూషలన్
ము న్నొకనాఁడుఁ దాల్పనివి మోదముతో ధరియించి వచ్చు నా
యున్నెడ కింతి నావలని మానని ప్రేమముఁ జెప్ప నేటికిన్. 47

వ. అనుటయు నవ్వచనంబులు విని మంత్రిపుత్రుం డగు బహుతంత్రుం డున్న యెడకుం
జని యరపాలకు నడిగినట్ల యడిగిన నతం డమ్మందారుతో నిట్లనియె. 48

శా. పాడున్ వీనుల కింపుగాఁగ ననుఁ దాఁ బాడించు జూపంబు నా
తోడన్ వేడుక నాడు నూతనకథాస్తోమంబు నాచే వినున్
గ్రీడాపుష్పవిభూషణప్రికర మర్థిన్ నన్నుఁ జేయించు నా
కై డక్కెన్ గమలాక్షి యేమిటికిఁ బెక్కాలాపముల్ నెచ్చెలీ. 49

వ. నావుడు మందారుండును నచ్చోటుఁ గదలి యింకొక సమయంబున దండధారునిం
టికిం బోయి వానినట్ల యడిగిన నతం డిట్లనియె. 50

క. పొరుగింటికి వచ్చు సితాం, బురుహేక్షణ యేను జెప్పిపుచ్చిన యపు డె
వ్వరు గాని పిలువఁ గా వ, త్తురె యింటికిఁ జెపుమ వారతో యజనేత్రల్. 51

వ. అనిపలికిన విని యట్ల యింకొకనాఁడు పాతాళఖునికు నడిగినం బొంగుచు వాఁడ
మ్మందారునితో నిట్లనియె 52

క. ఏ నిద్రఁ జెందునంతకుఁ, దా నొల్లదు నిద్ర దాల్పఁ దా నప్పుడు నా
మేను తనమేనితోడం, జేనికొనుం దెలువ కూర్మి పెం పే లడుగన్. 53

వ. అనిన విని యంపతి మనంబులం గల సంతసంబులు నెఱింగి తనలో నవ్వుచు మం
దారకుం డొక్కనాఁడు రహస్యస్థానంబునఁ జతురికతోడ నిరర్గళక్రీడాలాపగోష్ఠి
నడపు సమయంబున నిట్లనియె. 54

క. నా కొక సందేహము గల, దో కోమలి నన్నుఁ బొంది యుండెడి విటు ల
స్తోకవివేకులు నలువురు, నీ కెవ్వరియందు వలపు నిక్కము చెపుమా. 55

క. అనుటయుఁ జతురిక నీ వెఱుఁ, గనివాడవ పోలె నడుగఁగాఁ దగదం దె
వ్వనిఁ గాని యేల తగులుదు, ధనముకొఱ కొనర్తుఁ గాకపట్టపుఁ బ్రియముల్. 56

వ. అనిమతియు నిట్లనియె. 57

సీ. మిన్నక యొకనిపైఁ గన్నులు వొలయించి యరగంట నొకని నెయ్యమునఁ జూచి
చెన్నార నొకనిపైఁ జిఱునవ్వు చిలికించి యలరుచు నొకనిపైఁ బలుకువైచి
యొకని నీ విట రాక యోర్వ రమ్మని పుచ్చి యొకనిఁ గూటంబునఁ నొరఁజేర్చి
యొకనికిఁ గూరిమి ప్రకటించి నమ్మించి పాటించి యొకనికి బాస చేసి

గీ. తన్నుఁ దా దంపటును జాలఁ దగిలి యిచ్చుఁ
దమక తక్కినయది యని తలఁచుకొనఁగ
నెవ్వరికిఁ దాను గూర్పక యెల్ల భంగి
ధనమునక కూర్చునది వారవనిత యనఁగ. 58

వ అనుట యు నమ్మందారుం డర్థపాలనున కెట్లు కూర్ప వని యతండు సానురాగుం
డై తనకుం జెప్పినపలుకులుం జెప్పినఁ జతురిక యతనిఁ జేఁజఱచి నవ్వుచు ని ట్లనియె

క. మ చ్చిక్కింపుదు వానిని, నిచ్చెనయిడి తొలఁగఁ బుచ్చి నెమ్మదితో నే
ద్రుచ్చిలి క్రింపటి యిండ్లన్, విచ్చలవిడిఁ బిలుచుకొఱకు విటుల నితరులన్. 60

గీ వాని పిలుపునాఁడు వరరత్నభూషణ, వ్రజముఁ బూను నెల్ల వాఁడు రత్న
శుద్ధి యెఱిఁగి యొఱుఁగు సొన్నారికపటంబు, గాన వానిఁ దాల్తు వాని యొద్ద. 61

క. అనుటయు నది కపటంబై, నను నయ్యెం గాక మంత్రిసంపనుతో నీ
వనురాగవిహారంబున, నెనయుట యది కూర్పకుండుకే యబ్జాక్షీ 62

వ. అని యతఁడు చెప్పినపలుకులు చెప్పిన విని చతురిక యి ట్లనియె. 63

గీ. వాఁడు ప్రోడగాన వాంచె మెల్లనఁ, గళల నేర్తు నాకుఁగళల నేర్పు
గలుగ వానితోడఁ గవయ నొల్లక ప్రొద్దు, జరపుటకును నదియ వెరవుగాన. 64

క. అనుటయు నది యగుఁ బో నీ, వనురాగాధీనవై పరాలయమునకుం
జనుటయుఁ గూర్పనివిధమే, యని చెప్పెను దండధారునాలాపంబుల్. 65

వ. చతురిక యిట్లనియె. 66

ఉ. చోరుఁ డొకండు నావిటుఁడు నూడవె యచ్చట వానిమిత్రులన్
జోరకుసాధనంబులును జూచిన యప్పుడు దండధారుచే
దారుణదండపాత మగుఁ దథ్యము గావున వాని మస్త్రహ
ద్వారముఁ దూఱనీక తలవాకిటి యిండ్లక వోదు నెప్పుడున్. 67

క. బలవంతుఁ డైన మిండఁడు, నిలయములోనున్న వాఁడు నినుఁ గూడక
యే నిలువంగఁజాల నని చని, పలుమఱుఁ బొరుగిండ్ల వాని వచనముఁ దీర్తున్. 68

వ. అనిన నది కార్యార్థకృత్యంబైనను నయ్యెంగాక యిది నిక్కంబు నెయ్యంబు గాదే

యని పాతాళఖనికు పలుకులు వినిపించిన నవ్వుచు నమ్మందారుతోఁ జతురిక యిట్లనియె. 69

ఉ. వానికి ముందుగా నిదుర వావిరిఁ బొందనువాఁడు దొంగకాఁ
డే నిలయంబులోని ధనమెల్లను దొంగిలకుండ మేనితో
మేను పెనిం బిగింతు మను మెల్లన వాఁడు సరింపకుండ మే
ల్కాన నుపాయ మొండొకఁడు గల్గునె నా కిది గాక చెప్పుమా. 70

వ. అనుటయు మందారుం డివి యన్నియు నిట్లగుంగాక వారాంగనల యందుఁగూరి మి యెవ్వరియందు లేదే యనినఁ జతురిక యిట్లనియె. 71

క. కూరిమి లే దని పలుకుట, నేరమ యెవ్వారి కైన నెయ్యం బొక దెసఁ
జేరక తక్కదు కపటపుఁ, గూరిమి తెఱ చడఁగి యుండుఁ గూరిమి యొకచోఁ.

క. కలవని వలవని ప్రియు నెడఁ, గలిగించుకొనంగ వెఱవు గలిగిన నటులం
గలిగిన నెయ్యము ప్రియులకు, వెలిదోఁపఁగనీరు నూవె వెలఁదులు తాల్మిన్. 73

క. తనకొఱకై యాచతురిక, యొనరించిన పనులు కూర్మియుపచారములై
కొని యర్థపాలనాదుల, మనములు హరియించె నేర్పుమతిఁ దెలిసితివే. 74

క. కావున మనమును మనకొఱ, కై వేగమ చంద్రవర్మ కతిమిత్రులమై
యావిభుని కూఁతు నిచటికిఁ, దేవలయుం గార్య మిదియ ధీమత్ప్రవరా. 75

క. అని యిట్లు తనకు నల్లుఁడు, వినిపించిననీతివాక్యవివరణ మెసఁ జే
కొని భాగురాయణుండును, బనిచెఁ దోడ్తేర లాటపతి కూర్మిసుతన్. 76

సీ. వాఁ డట్లు చని వేఁగ వావిరిఁ దోడ్తేర నక్కుమారికఁ దనయాలయమున
విడియించుకొని లాటవిభుఁడు పుత్తెంచుడు నాయనసుతుఁడు మృగాంకవర్మ
చను దెంచినాఁడు మీయనుజుండు గావున వేఱొకతావున విడియుటయుచి
తం బని మానివాసంబున విడియించు కొన్నార మని దేవి కున్నతప్ర

గీ. మదముగాఁ జెప్పి పుచ్చి యమ్మంత్రివరుఁడు, దేవిపరిచారికలలోన దృఢవివేక
యగు కళావతి నాత్మకార్యానుకూల, భారధూర్వహఁగాఁబొందుపడ ఘటించె. 77

వ. అమృగాంకావళివిధం బెఱిఁగించి యక్కన్నియకుం జెలియ లై వర్తిల్లునట్లుగా బహుమానపూర్వకంబుగా నిలిపిన న ట్లక్కార్యంబు సమాధానం బగుటయు. 78

ఉ. అంతటిలోన నొక్కమతి మాత్మఁదలంచి యపూర్వశిల్పధీ
మంతులఁ జేయఁబంపె నసమానముగా నొకహర్మ్యరత్న మ
భ్యంతరమందిరంబునకు నావల నవ్వల భాగురాయణుం

డెంతయుఁ గ్రొత్తలాగుగ మహీతలభర్తకుఁ బవ్వళింపఁగన్. 79

వ. అది సుషిరకుడ్యస్తంభయంత్రం బగుగృహం బవ్విధంబు రాజు మొదలగువా రెవ్వ రెఱుంగ రక్కాలంబున కాయతం బైన జగతీనాథుం డభినవంబును మనోహరంబు ను నగుట నంద నిద్రించుచుండు నంత నొక్కనాఁడు. 80

గీ. రాజ్ఞిదాదికిఁ బుత్రియుఁ బ్రాణసమయు, నైనమేఖలయనుదాసి యడ్డులేక
రాజు నెచ్చెలి యైనచారాయణాఖ్యు, విప్రుతోఁ గలహించిన విధ మెఱింగి. 81

క. మకరందికయును సుమతియు, సుకుమారిక యనఁగ రత్నసుందరి పరిచా
రికలు నగరిలో మువ్వురు, నొకచో నేకాంతగోష్ఠి నుండుచుఁ దమలోన్. 82

వ. చారాయణమేఖలావివాదప్రసంగంబు లగుమాట లాడుచుండ నందు సుమతియి ట్లనియె. 83

క. మొగమోట గరిమ మడకువ, తగ వుచితము మెలపు పెంపు తాలిమి యివి లో
నగుసుగుణంబులు వలవదె, నగళ్ళలోఁ దిరుగుపరిజనంబుల కెల్లన్. 84

క. పోరఁ దొడంగిరి కంటిరె, చారాయణమేఖలలు విచారింపరు ధా
త్రీరమణు నెదుటఁ బడినను, నేరక యిటుఁ గినుక పుట్టునే యిరువురకున్. 85

క. నైజగుణంబునఁ దమమది, రాజస మప్పటికిఁ గప్పి ప్రజతో నాయా
యోజఁ జరించినయంతనె, రాజులు సాధు లని నమ్మరా దెవ్వరికిన్. 86

క. చలమున సన్నపుఁగార్యం, బులకై తమలోనఁ బ్రజలు పోరినఁ బతి యు
త్తలుఁ డైనఁ జెడరె వాదం, బుల శశముఁ గపింజలంబుఁ బొలిసినభంగిన్. 87

వ. అక్కథయెట్లనిన. 88

క. నర్మదతటమున హింసా, కర్మం బోరు లెఱుఁగకుండఁ గాఁపుర ముండున్
ధర్మమునఁ జరించు కపట, ధార్మిక మొక్కపులి యొక్కతరుకుంజమునన్. 89

వ. ఇట్లు వర్తింపుచుండ నొక్కనాఁ డవ్వనంబున మృగంబు లెల్లఁ బెద్దయు నమ్మి తమ్ముఁ బరిపాలించుట వేఁడిన నదియును హింసాధర్మంబున దండనం బొనరింపంగాని న్యాయాన్యాయంబులు నిర్ణయించి మిమ్ముఁ దగుభంగి శిక్షింపఁగలవాఁడ ననియె నవ్విధం బట్లు చెల్లుచుండ నొక్కనాఁడు. 90

క. ఒక్కయెడం దపమలో నొక, బొక్కకు వా దడిచి శశకముఁ గపింజలముం
గ్రక్కునఁ బఱతెంచి పులికి, మ్రొక్కుచు నిజవాద మిరువురుం జెప్పుటయున్. 91

వ. ఆవ్యాఘ్రంబును వానితోడ. 92

గీ. ముదిసినారము కానము మున్నవోలె, శ్రవణములు దూరమును వినుశక్తిలేదు.
కదియఁ జనుదెంచి చెప్పుఁడు కార్య మనుఁడు, నవియుఁ దేకువమాలి డాయంగనడువ.

క. మున్పటికాళ్ళం గొని యా, కుందేలుం గ్రైచుఁ బట్టికొని గొంతుకనం
దంపఁ గఱచి భక్షించియు, మంపస్రీతిఁ బులి శౌర్యమతమై యుండెన్. 94

క. ఆలఁతు లగుకార్యములు ఘన, ములుసేసి చలంబుపెర్మిఁ బోరఁగ నది రా
జులచెవులఁ బడ్డ నిరుదెఱఁ, గులవారికిఁ జాలఁ గీడగుట సందియమే. 95

వ. అని యిట్లు సుమతి యెఱింగించినకథ విని మకరందిక యి ట్లనియె. 96

క. పోరొప్ప దెందు నల్పులు, పోరిన నది బలసి యంతఁ బోవక విపదా
ధార మగుఁ దొల్లి తొండలు, పోరిన జనులకును బాధపుట్టినభంగిన్. 97

వ. అక్కథ యె ట్లనిన. 98

సీ. మాణిక్యసేననామకుఁ డొకభూపతి జైనులయెడ భక్తి చాలఁ గలిగి
యడవికిఁ జేరువ యగుచో నగాధసలిల మగు నొక తమ్మికొలఁకుపొంత
వారికి వసతులు గోరినట్లన సమీచీనంబులుగ నొప్పఁజేయఁ బనిచి
సకలపదార్థసంచయములు నటఁ బుచ్చి యందు వా రుండెడునట్లుఁ జేసి

గీ. తమయనుష్ఠానవిధి కది తగిన దేక, తంపు నెలవు మనోహరస్థలము గాఁగ
వారు నిజవర్ణనోచితవర్తనముల, నుల్లములు సమ్మదముఁ జెంప నుండునంత. 99

మ. ఒకనాఁ డచ్చటి నీరజాతవనతీరోపాంతకుంజంబునం
దొక వోఁ దొండలు కాటులాడుటయు నం దొక్కండు విక్రాంతి కో
ర్వక యొక్కం డది వెంట రాఁ బఱచి యేవంకం జొరంజోటు గా
నక కాంతారమదేభ మాకొలనిలోనం జొచ్చి క్రీడింపుచున్. 100

క. తిరుగాడుచుండఁగాఁ గని, కరము భయభ్రాంతమగుచుఁ గరివరకర్ణాం
తరవివరములోనికి నొక, తొరటముగతి సరట మంత దురదుఁ దూఱెన్. 101

మ. అది చూత్కారముఁ జేసి కేల్విదుచుకొం చంభోజషండంబు ను
స్మపభంగిం బలుమ్రోఁతతో వెడలి పల్మాఱున్ మహాఘీంకృతుల్
సెపన్ వెండియుఁ దొంకమున్ విఱుచుచున్ శీఘ్రంబ పెన్మాఁకులుం
బొదలుం గూల్చుచుఁ బాఱి జైననిలయంబుల్ సొచ్చె నుగ్రాకృతిన్. 102

ఉ. కొమ్మలనూది కుడ్యములఁ గూలఁగఁ ద్రోచియుఁ గేల వీటతా
టమ్ముల నీవలావలఁ బడన్ సదనంబులు వైచియున్ మహో
గ్రమ్ముగ డాసియున్న కరిఁ గన్గొని గుండెలు జల్లనంగ వ
స్త్రిమ్ములుఁ గుంచియల్ విడిచి తల్లడ మెక్కుడుగా వసంతు మున్. 103

ఉ. ఒండొరుఁ డాఁకి జైనమునియూధము కుత్తుకదాఁక వట్టి నో

శ్లెంపఁగఁ గాళ్ళు దొట్రుపడ నేదెసఁబాఱఁగలేక కూయవే
డంపము సేరి కొమ్ములఁ బదంబులఁ దొంపముసన్ వధించినం
దంపములయ్యెఁ బీనుఁగులు ధారుణిఁగాలువ లయ్యె నెత్తురుల్. 104

గీ. అట్లు జైనుల వధియించి యచటఁ గడమ, వడినవసతులు వడిఁద్రోచి వారణంబు
కొలను సొచ్చి సరోరుహంబులను నెల్ల, మరల భగ్నముఁగావించి దరికి వచ్చె. 105

క. సరసీజలముల నింపం, గరమునఁ బూరించి యోరఁగాఁ బడి చెవిలోఁ
గురిపించిరఁ జల్లడపడి, సరటము బైటఁబడెఁ గరియు సమ్మద మందెన్. 106

గీ. అల్పు లొనరించు దుష్కలహంబుఁ గూడఁ,
చేరు నైయున్న ఘనులకుఁ జేటుఁ దెచ్చు
సరటకలహంబు చేరునై సమసినట్టి,
వారణము జైనకులముఁ గాసారమట్లు. 107

వ. అని మకరందిక యెఱింగించినఁ గడుఁ గొనియాడి సుకుమారిక యిట్లనియె. 108

క. అలుకయు మదమును గర్వము, నొలుకు నకారణవిరోధ మొందు జనులచె
య్వుల కెక్కుడైన యాపద, మొలచును మధుబిందుకలహముల చందమునన్. 109

క. ధరణిపయి లాటనగపతి, పురిఁ జేనియనమ్మకొఱకు బోయలపల్లెం
జరియించుచుండువాఁ డొక, పురుషుం డది యొక్కకలశమునఁగొని కడఁకన్ 110

వ. అరిగి యానగరంబున నొకసన్నపు వీథియందు. 111

ఉ. తేనియకుండ మోచికొని దిక్కులు నాలుగు బిక్కచూచి నే
జేనియుఁ జూచుకొంచు నొకయేసకకట్టెదుటన్ మదాంధమై
రా నచటం దొలంగెడు పురంబుజనంబును జూచి భీతుఁడై
దానును నుత్తరించుచుఁ బదంబులు తొట్రుపడంగఁ బాఱుచున్. 112

గీ. వడఁకుఁ గొని నిలవఁ ద్రొక్కని యడుగు కొంత
జాఱి మ్రొగ్గతిలంబడఁ బాఱుటయును
నిండి మూఁపునఁ దాల్చిన కుండ తొలఁకి
యొలికె మధుబిందు వొకకొంత యుర్విమీఁద. 113

సీ. ఆ తేనెబొట్టున కచటనీఁగలుముసిరిన వానిఁ బట్టంగ నని కడంకఁ
జేరె నచ్చటి కొక్క చెలఁది, యాచెలఁది మ్రింగిన బల్లి నొకపిల్లి దినియె, నంత
నాపిల్లిఁ గఱచె రాజాశ్రిన మగు వేఁటకుక్కయొక్కటి, దానిఁ గోప మడరఁ
బొడిచె బిడాలంబు, నొడయనిచగరికుక్కలవారు చంపిరి కడఁగి దాని

గీ. దానివాడవారు తవిలి చంపించిరి, కుక్క, నంతఁ గినిసి కుక్కవేఁట
కాండ్రు రంప తెగి కతసవిస్తారంబు, నృపతితోడఁ జెప్ప నృపతి యలిగి. 114

మ. తగ వూహింపక యూరివాడప్రజలం దాఁ జంపఁగాఁ బంచినన్
జగతీవల్లభుఁ డైన నేమి యని యుత్సాహించి సన్నద్ధులై
నగరం గొల్వుకువార లొక్కదెసయై నానాయుధోపేతులై
తెగి భూపాలకసేనఁ దాఁకిరి మహోద్రేకంబుతో నార్చుచున్. 115

ఉ. రెండుతెఱంగుమూఁకలును రిత్తకు రిత్తచలంబుపెంపునన్
భండన ముగ్రభంగుల నొనర్పఁగఁ బెక్కులు ద్రెళ్ళెఁ బీనుఁగుల్
కండలుఁ బ్రేవులుం గలసి కాలువలై యెసలారె నెత్తురుల్
కుండలచారుమస్తములు గుప్పలుగట్టె పురంబువీథులన్. 116

వ. అట్లగుటంజేసి. 117

క. కడుసన్నపుఁగార్యము నెక్కుడురోసముతోడఁ బెనఁగి కుమతులు మాఖ్యం
బుడుగక పెద్దయు సేగిం, బడుదురు చుమి లాటనృపతిపౌరులు వోలెన్. 118

వ. అని చారాయణమేఖలాకలహంబు లుగ్గడించి కలహంబు లింతలెస్స యగు నే య
నుచు మువ్వురు నిజేచ్ఛంజని రంత నొక్కనాఁడు. 119

సీ. లలితవివేకకళావతి భాగురాయణుచేత నుపదిష్టయగుచుఁ జెలిమిఁ
జారాయణునితోడ సంధించి మేఖలఁ బరిభవింపంగ నుపాయ మొకటి
యొఱిఁగించె వాఁడు న య్యతివచెప్పినయోజఁ గదిసి మేఖలతోడఁ గపటసఖ్య
మొనరించి పురుషుఁ డంచొకదాసితోడను బెండిలిఁ జేసిన పిదప నెఱిఁగి

గీ. భంగపాటనుశిఖి యంతరంగ మెల్లఁ, గాల్పఁ జేల ముసుంగిడి కదిసి రాజ
యుక్తమగు దేవియడుగుల యొద్ద వ్రాలి, పొగిలి యడలె నమ్మేఖల యొగిచియొగిచి.

గీ. పెండ్లికిం బంపఁ దగుననఁ బ్రియము మెఱయఁ, దగినవారిని బుచ్చితిఁ దలఁపు మిగిలి
నిన్న రాతిరి పెండిలి నేఁ డిదేమి, వచ్చె దీనికి నని దేవి వగచుచుండ. 121

క. భూరమణుఁడు సన్నపునగ, వారు మొగముతోడఁ దన్ను నల్లనఁ జూడన్
బూరితసంతోషుం డై, చారాయణనాముఁ డధికసంభ్రముఁ డగుచున్. 122

గీ. జోటి పోయిన రేయి శోభనంబు, వచ్చి పెండిలియాడితి విచ్చ మెచ్చి
నిన్నఁ గట్టిన నీత్రాడు నేలఁ బోరల, నిచటఁ బోరలంగఁ గారణ మేమొ చెప్పుమ. 123

క. పరిణయసంధానమునకుఁ, దొరయుటఁ జారాయణుండు దొరయని నరుఁ న్
వరుఁ జేసెఁ బెండ్లి యేమిట, సరిగాఁడో నీమగండు చామానీకున్. 124

క. అని పలికి పెలుచ నవ్విన, జననాయకమహిషి యాత్మసఖితో నహేలం
బనియేమి చెప్ప చయ్యన, ననవుడు నే డ్వడిగి లేచి యవనతముఖి యై. 125

వ. చారాయణుండు తనతోడం గపటసఖ్యం బొనరించి తన్ను దనబాంధుజనంబుల సమ్ముఖమ్మున నుత్సవదర్శనకుతూహలంబున వచ్చినవారియెదుర సరివారిముందటఁ బరిభవించిన తెఱంగు నీరెలుంగుతో వెక్కుచుం జెప్పి క్రమ్మఱఁ గన్నీరు మొగంబున నించుచుండె. 126

ఉ. అప్పుడు దేవి భంగము వయస్యకుఁ జేసిన రాజుమిత్రుపైఁ
దప్పు ధరాతలేశ్వరుఁ తప్పుగఁ జూచి దరస్మితంబుతో
నొప్పెడుమోముఁ జేఁదుడిచి యోరగఁ జేసి యపాంగభాగముల్
ఱెప్పలఁ గప్పినం బుడమిఱేఁడు వడంకె మనంబులోపలన్ 127

చ. వినయవివేకభూషణుఁ బవిత్రమహీసురవంశపోషణుం
గనకనగేంద్రధైర్యు నవికారనిరూఢగుణాభిధుర్యు స
జ్జనసతతోపకారహరిచందను బాంధవచిత్తరంజనున్
మనుజశరీరదక్షశతమన్యుని సర్వనరేంద్రమాన్యునిన్. 128

క. సుశ్రేయఃప్రారంభు జ, నశ్రుతపౌరుషుని భావనారాయణదే
వశ్రీపాదసరోజా, తాశ్రయనిజచిత్తషట్పదాన్వయమతికిన్. 129

మాలిని. కవిజననుతకీర్తిం గామినీకామమూర్తిం
బ్రవిమలగుణహారుం బ్రజ్ఞచేతోవిహారున్
వివిధసుకృతయోగిన్ విష్ణుభక్తానురాగిన్
భువనహితచరిత్రుఁ బోలమాంబాసుపుత్రున్. 130

గద్యము— ఇది సకలసుకవిజనవిధేయ మంచననామధేయప్రణీతం బైన కేయూరబాహుచరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.



శ్రీరస్తు.

కేయూరబాహుచరిత్రము.

తృతీయాశ్వాసము.



క. శ్రీరమణీకారుణ్యసు, ధారసరసీమరాళుఁ డారకవాణీ
శారదనీరదనారద, హారసభయశస్కుఁ గుండనామాత్యనిధీ. 1

వ. కేయూరబాహుమహానాథుం గటాక్షించి దృష్టిమరలఁ దిగిచి. 2

చ. తొలఁగుము నంత నీ విది విదూషకమంత్రముచేతఁ గాదు మా
కెఱుఁగఁగవచ్చె నెల్లవియు నేటికి మాటలు వేయు నంచుఁ గ్రొ
మ్మెఱుఁగులు గ్రమ్ము కేలఁ గొని మేఖల బాహువునూఁది చిత్తముం
బిఱుదును నల్లనల్లనఁ జలింప మృగేక్షణ వోయె నల్కతోన్. 3

వ. ఇట్లు దేవి నిజనివాసంబున కరుగఁ దత్పరిచారిక లగుసుమతీసుకుమారికామక
రందిక లోకచోటికిం గూడి రహస్యగోష్ఠి యొనరించు నవసరంబున సుమతి
యి ట్లనియె. 4

క. చెలులార కంటిరే మే, ఖలచేలతనంబు మున్నుఁ గానక పగతో
బలియింపనేల నెయ్యము, సలుపంగా నేల పిదపఁ జారాయణుతోన్. 5

క. ద్రోహాత్తుల వైరానల, మూహింపక రాజవెట్టి యుక్తిరహితులై
స్నేహంబు పిదపఁ జనునె య, పోహంబుగ నుండుఁగాక వానుబాటగునే 6

క. బలవంతుఁడుఁ బగవాఁడును, ఖలుఁ డనఁగాఁజాలువాఁడుఁ గపటోక్తులఁ దాఁ
గలయఁగవచ్చిన వెల్వడి, కలపికొనిరయేనిఁ గీడు కాకుండ దిలన్. 7

క. నేరుపుమై మేఖలయెడఁ, జారాయణుచేత తొల్లి సఖ్యముఁ గపటా
ధారోక్తుల వద్దురములు, చేరి పిదప దాని కెగ్గుసేయుట వోలెన్. 8

వ. అనుటయు నది యె ట్లన నహిభేకోపాఖ్యానంబు సవిస్తరంబుగా వినిపించెద వి
నుం డని సఖులతో ని ట్లనియె. 9

ఉ. పూచినతీఁగెలన్ మధురభూరిఫలంబుల వ్రేఁగునన్ మహిన్
మోచినకొమ్మలుం గలిగి మూఁకలుగట్టిన పోఁకమోకలన్
రాచినవాల్మృగంబులు దినంబడి. వర్ణనసేయ నొప్పు విం
ధ్యాచలపార్శ్వకానన మనన్యవనీవిభవోపమాన మై 10

వ. అట్టియ్యరణ్యం బభిరామగమ్యం బై పరఁగునంత. 11

క. తొల్లి యుగసంధి నొకతఱి, నెల్లెడఁ బొడవడఁగ [illegible]
ధిల్లె నొకవఱపు ప్రాణులు, తల్లడిలఁగ సడివియగుచు ధ[illegible]. 12

వ. అక్కాలంబున. 13

సీ. పసిమి యెచ్చటలేక పాడగుటకుఁ దోడు పాతాళమునదాఁకఁ బగిలె నేల
బిలములు వ్రయ్యలై నెలవు లేమికిఁదోడు హీనజంతువులెల్ల నివికె నెంతఁ
జండాతపముచేత నెండిపోకకుఁదోడు ద్రుమములఁ బెనుగాలి తుమురుసేసె
నాఁకలి నీరువట్టనుచిచ్చునకుఁదోడు కార్చిచ్చు మృగములఁ గాల్పఁ దొడఁగె
గీ. నాపదల మదనాపద లావహిల్లె, వట్టిపోయిన డొక్కలు వాము లయ్యె
నివుఱుబొగ్గులప్రోవులు నిఖిలదిశల, నధికదుస్సహమయ్యె నయ్యడవియందు. 14

క. పరిపూర్ణోదకమై కడు, నిర వగునొకకూపమున ననేకంబులు ద
ర్దురములు బహువర్ణంబులు, పరఁగు సుహృద్భ్రాతృపుత్రపౌత్రయుతము లై. 15

వ. ఇట్లన్నియుం దమకు మహావేగుం డనునొకచక్కనిమండూకంబు రాజుఁగా నిలు
పుకొని సుఖంబుండునంత. 16

క ప్రియబంధు లెల్లవారును, లయ మందిరఁ దాను జాల లావటి కంఠా
శ్రయజీవన మై తిరిగెడు, భయవర్శక మనఁగ నొప్పు పాముచ్చోటన్. 17

క. మండూకనినాదము విని, నిండినసంతసముతోడ నీరుండనిచో
నుండ వివి యచట నుదకము, లుండంగఁబోలు నని మేన నుమ్మసలారన్. 18

మ. కదియం జయ్యన వచ్చి సాగ మచటం గాంభీర్యసంపత్తికిం
గుదురై యుండెడునూయిఁ గాంచి మదిఁ గోర్కుల్ నేఁడు సేకూఱెఁ బో
వుదు నాతృష్ణ బుభుక్షు యిప్పుడ వెసం బుత్తు న్మహావగ్రహా
స్పదదుష్కాలదినంబు లెల్ల నిచటన్ సమ్యక్సుఖావాసి నై. 19

క. చెఱువెడలఁ దెలివుఁ గానక, దరి నుండుచు లోన నుండు దర్దురనాథున్
బరిమితపరిజనపరివృతు, నిరవున నున్నతనిఁ జూచి యి ట్లని పలికెన్. 20

శా. దేవా! భేకకులాధినాథ! కరుణాదృష్టి న్ననుం జూడవే
జీవం బుండదు నీరునట్టుకతనన్ శీఘ్రుంబ నిం గొల్వరాఁ
ద్రో వేదిక్కునఁ గానరేర మదిలో దుఃఖంబునం బ్రుంగెదన్
నీవారిం గలయంగ రాఁ బనిచి మన్నింపంగదే వేఁడెదన్. 21

క. మాపెద్ద లెఱుక సాలక, మీపెద్దల కగ్గ నేసి [illegible]
బాపికొనవలయు నను నీ, శ్రీపాదసమీప మిపుడు చే[illegible] 22

గీ. ఉరగసంఘంబులకుఁ గప్ప లోఁడు టెల్ల,
నీవు పుట్టకమునుఁ గాని నీప్రతాప
మెఱిఁగి రిఁక మిమ్ముఁ దొరయ రా వెఱవ కుండ్రె,
చారుతరమూర్తి మండూకచక్రవర్తి. 23

క. హనుమంతునిం బ్లవంగం, బని పిల్తురు నిన్నుఁ బిలుతు రాపేర నె యిం
ద్రుని హరి యందురు హరి యని, నినుఁ జెప్పుదు ర న వినుతి నీకుం దగదే. 24

క. అని తన్ను నిట్లు వొగడిన, విని యొడ లుబ్బంగ భేకవిభుఁ డయ్యహి కి
ట్లను నామంత్రులయనుమతి, మున నిను రప్పింతు నిలువు ముదమున నచటన్. 25

చ. అని తనయిష్టమంత్రుల రయంబునఁ బిల్వఁగఁ బంచి వారి క
ప్పని యెఱిఁగించిన న్వశమె పాములపొత్తు మనంగ దీని నే
మని యొకగొప్పకార్యముక్రియం దలపోసెద వన్న వెండియున్
మనమున సర్వబాంధవము మానని యేలిక మోము చూచుచున్. 26

వ. స్వేతుం డనుదర్దురం బి ట్లనియె. 27

క. తనకు నెడ రైనతఱిమా, లసకం బెం గీడువడు నలజ్జల నదివా
సినయపుడ వఱచి కుజనుఁడు, డనుఁ బట్టపురాజుఁగాఁగఁ దలఁచుమనమున్. 28

క. చెలిమి శిలాక్షర మెప్పుడు, నలుక జలాక్షరము సుజను లగువారలకున్
జెలిమి జలాక్షర మెప్పుడు, నలుక శిలాక్షరము కుజను లగువారలకున్. 29

వ. పిదపఁ గృష్ణరూపం బనుమండూకం బి ట్లనియె. 30

మ. అరయం దుష్టజనుల్ స్వమశ్చరణజాత్యంధుల్ నిజాచారధీ
గరిమాతిస్తుతివంతు లాత్మఘనరక్షాజాగరూకాత్మకుల్
పరదోషేక్షణదివ్యచక్షు లితరప్రజ్ఞాప్రశంసాసరం
తరహాసవ్రతు లన్యవిత్తహరణధ్యానక్రియానైపుణుల్. 31

క. చేరంగఁ దగని దుర్జనుఁ, జేరంగా నిచ్చిరేని సేగియు నిడుమల్
కూరుదురు తొల్లి కాకము, సేరిన యంచలకు నైనచేటు వినవొకో. 32

క. అనవుడు మండూకేశుఁడు, విన మెన్నఁడు నంచ లేమివిధమునఁ గాకం
బునకు నిర విచ్చె నెవ్విధ, మునఁ వానిం బిదపఁ గీడు పొందెం జెపుమా. 33

వ. అనిన యాకథ విను మని యాకృష్ణరూపి యి ట్లనియె. 34

సీ. ఒకపర్వతముమీఁద నొప్పెడుకొలనిలో నంచలు కొన్ని యిచ్ఛానువృత్తిఁ
బగ లెల్ల విహరించి భానుఁడు గ్రుంకంగఁ బాపాత్ములకుఁ జేరఁ బ్రాఁకరాని

యున్నతోన్నతమగు నొకగండశిలయందు రే లెల్ల సుఖులీలఁ గ్రాలుచుండు
నట్లుండఁ దద్గ్రహణాపేక్ష నొకబోయ తెంకిప ట్టరసియుఁ దేఁటిచూడ
గీ లేక యరిగెను నొకనాఁడు కాక మొకటి,
ప్రాద్దుగ్రుంకిన నచటుగాఁ బోయిపోయి
ఖగనినాదము విని వాని గదియవచ్చి,
యుండుటయుఁ దానిఁ గని హంసయూథ మెల్ల. 35

ఉ. ఎచ్చటనుండి యెచ్చటికి నేగెద వేమిప్రయోజనార్థ మై
యిచ్చట నిల్చి తీ వనిన నేఁటి తినంజని కుక్షినిండఁ గాఁ
జెచ్చెర నుక్కపట్టునకుఁ జేరఁగఁబోయెడిప్రొద్దులేమి నా
కిచ్చట నుండఁగా వలసె నిట్టిది నావిన మంచుఁ జెప్పినన్. 36

క. అగుఁగాక నిలువు మని హం, సగణం బంతయును బలుక సంకటపడుచున్
సుగుణుఁడు మతిమంతుం డనుఁ, తగ వెఱఁగినయంచ యొకటి దా న్నిట్లనియెన్. 37

గీ. సబము నెంగిళ్లు దీనిభోజనము క్రూర, మిట్టియెగ్గులు వేయును నేలచెప్ప
ఖగములందుఁ జండాలుఁడు కాకమనుట, కడుఁబ్రసిద్ధంబుఁగాదె యానోడువువినరె

క. వల దీరే యిది మనకడ, నిలిచినఁ గీడొందు మనల నేఁ డెల్లిటిలో
పలఁ జేరకున్నఁ గాలము, తల నైనను జేయ నింత తథ్యము సుండీ. 39

వ. అనుటయుఁ గార్యం బెఱుఁగనితరుణమరాళములు కొన్ని యమ్మతిమంతునుద్దేశించి.

గీ. ఇంతపల్దువాద మీకాకి యొక్కటి, యొక్క రాతిరిచట నున్నమాత్రఁ
గీడు సేయ ననుచుఁ గీనువనొట్టుట, యిద్దివెఱపు గాక యెఱుక యగునె. 41

క. పెక్కులు బుద్ధులు గఱచిన, నెక్కుడు భయ మనుట నిక్కమింక బహూక్తుల్
తక్కు మిదియుఁగా కిది తా, నెక్కడకిం బోవుఁ దిమిర మిప్పుడు రాఁగాన్. 42

క. అని పలికి దాని నుండం, బనిచి యభీష్టంబు లైనఫలములచే భో
జనమొనరింపఁగ నుండఁగఁ, బనయిమ్మల వాయసంబు దగ నివసించెన్. 43

వ ఇట్లు వసియించి. 44

గీ అచట రెట్టఁబెట్టి యరొక్కవయము గాఁగఁ, దడయకరిగెనంత దాని రెట్ట
శిలలసంధిఁ బొంద మొలచె నం దొకవట, భూజఫలములోని బీజముండి. 45

మ. అది నానాఁటికిఁ బేర్చి శాఖల విహాయస్స్పర్శ మై యుండఁగాఁ
బదియేండ్లుం జనునంత నూడలు కడుం బల్వూరి వర్ధిల్లుచుం
గదిసెన్ వచ్చి యధిత్యకాతలమువంకం న్మ్రానఁదాఁ బ్రాకియ

ధ్యుదితానంది కిరాతుఁ డొగ్గె నురు లాభూజంబునం దెల్లెడన్. 46

చ. ఉపలు కుజంబునం గలయ నొగ్గి నిషాదుఁడు చన్న మీఁద భా
స్కరుఁ డపరాద్రిఁ జేరె జలజాళివనంబులఁ గ్రీడ మాని స
త్వరగతి మీఱి మీఁదికి సితచ్ఛదముల్ చనుదెంచి యాఁగి వా
గురికలఁ జిక్కి యన్నియును గుందుతతిన్ మతిమంతుఁ డిట్లనున్. 47

మ. మన కీపాటులు వచ్చెఁ జూచితిరె నామాటల్ వృథాహంకృతిన్
వినఁగా నొల్లక యల్లరాత్రి యిచటన్ మీ రెల్ల వాదాడి యుం
చిన యాకాకము రెట్టలో మొలిచి పెచ్చెం జూవె యీమట్టి డి
గ్గిన యాయూడలఁ బ్రాఁకి కాదె మన కొగ్గం బోయఁ డీజాలముల్. 48

క. తగువానిపలుకు సేయుట, తగ వెఱుఁగక యడిచిపడమి తమవారలతో
సగుణత్వము గొను టుత్తము, లగుణము లటు గామి యరయ నధమగుణంబుల్. 49

చ. అనవుడు నంచ లి ట్లను మహాత్మ భవత్ప్రతిభావిలంఘనం
బున మన కిట్టికీ డిపుడు పుట్టె నుపాయము కల్మి దీనిఁ బా
పనలవి యేనిఁ బాపిహితబంధుల నన్నను గాచికొమ్ము నీ
పనిచినయట్లచేసి భటభావముఁ బొందెద మెల్లవారమున్. 50

వ. అనుటయు మతిమంతుం డిట్లనియె. 51

క. తమలో నన్యోన్యవశ, త్వము గలిగినబంధు లాపదల నెల్ల నుపా
యము మైఁ బాతురు నిక్కము, కమఠంబులు గరుడబాధ గడచినభంగిన్. 52

వ. కానభయంబు వలువ దక్కథవినుం డని యి ట్లనియె 53

క. అంబుధితీరంబునఁ గూ, ర్మంబులు చరియించుచుండుఁ బ్రతిదినమును వా
నిం బట్టి తనకు నాహా, రంబుగఁ గొనుచుండుఁ బక్షిరా జుగ్రుండై. 54

వ. అట్లు సెల్లుచుండ నొక్కనాఁడు. 55

చ. వననిధినీట నిల్చి ఖగవల్లభుతో నొకకూర్మముఖ్యుఁ డి
ట్లనియె మదీయబంధుసవహంబులు దేవరవాతఁ ద్రుంగె నే
న నిలచినాఁడ నిప్పటికి నాకుఁ దొలంగినఁ బోదు నీకు నా
కు నొకటి పన్నిదంబు సముకూఱునె యోలము మాని చెప్పుమా. 56

క. అనుటయు నవ్వుచు వినతా, తనయుం డది యేమి పన్నిదము సెప్పవయా
యనవుడు నలుగక చిత్తం, బున నించుక యవధరింపుము మహావిహగా. 57

ఉ. ఉడువీక్షణ వెస నీవు వాఱి జవసత్త్వోత్సాహ యంబోధిలోఁ

గడువం బొకెద నిన్ను నేను మిగులంగాఁ జాలినట్లైన నె
న్నఁడు భక్షింపకు మమ్ము నోడినటులైనన్ మాకులం బెల్ల నె
ప్పుడు నాహారము గొమ్ము నీవు వినతాపుత్రా మహాధార్మికా. 58

వ. ఇవ్విధంబు సేయం దలంపు గలిగనేని నొక్కనాఁ డిచటికి విజయం చేయుం డనిన
సుపర్ణుం డట్లు చేయుదు నని యొడంబడి పోయిన. 59

క. తనచుట్టంబుల నందఱి, ననువుగ నొకచోటఁ గూర్చి యాకూర్మము తా
ర్క్ష్యునితోఁ దా నొడఁబడి వ, చ్చిన చందము వారితోడఁ జెప్పుడు వారున్. 60

క. నినుఁ గడచినమతిమంతులు, మనలోపలఁ గలరె పంపు మము నేపని నై
నను జేయుదు మనవుడు నది, మనమలరఁగఁ జెప్పుదు వినుఁడు మన మంచఱమున్.

క. ఆమఱి యెడఁ బదిపదిగా, సాముద్రతటంబునీరఁ జని యుండి ఖగ
స్వామి పఱవంగ నాతని, కాముందటివాఁడు చూపునది పొడ వచటన్. 62

వ. అని యోజచేసికొని విహగవల్లభుతోడఁ దాను మాటలాడినయెడన యాకచ్ఛపం
బు నిలిచె నచ్చటు మొదలుకొని యనేకయోజనంబులు దాఁకఁ దక్కినవియు న
ట్ల యుండ మఱునాఁడు సనుదెంచి. 63

క. గరుడుం డవ్వలనికి స, త్వరగతిఁ గూర్మంబుఁ బిలిచి వారిధిపై నం
బరవీథిఁ బెద్దయునుద, వ్వరుగుచు నది చిక్కనోపు నని చీరుటయున్. 64

క. ఓ యని పలుకుచు ముందఱ, దోయధిలోఁ గచ్ఛపంబు దోఁచిన మఱియున్
వాయుగతిఁ బఱచి చీరిన, నాయెడ నగ్రమునఁ గమఠ మల్లన నెగసెన్. 65

వ. అవ్విధంబుఁ గని యచ్చెరు వొందుచు. 66

క. అందుండి మగుడఁ బఱచుచు, ముందటి య ట్లట్ల పిలువ ముందఱ నంతం
తం దోఁచుచు నవి పిఱుఁదులు, ముందఱఁగాఁ జేసి పక్షిముఖ్యునిఁ గెలిచెన్. 67

క. అతఁడు తనయోటమిని ల, జ్జితుఁడై మీ కెందు నెగ్గు సేయం బ్రమద
స్థితి నిలువుఁ డనుచుఁ బోయిన, నతిసంతోషమునఁ గచ్ఛపావళి యుండెన్. 68

వ. అట్లగుటఁ బరస్పరవశ్యు లగుబంధువు లాపద గడవవచ్చు నింక నైన మదీయవచ
నంబు లంగీకరించెదరేని వినుం డని మతిమంతుం డి ట్లనియె. 69

సీ. కంఠమూలంబునఁ గదిసినయీయురు లూడిచికొని పోవు యుక్తి లేదు
గాని చావక యుండఁ గల దుపాయం బైకమత్యంబు గలిగిన మనకు నెల్ల
నె ట్లన్న నిజ్జాల మొడ్డినవేఁటకాఁ డేతెంచు నింతకు వేగఁ దడయ
కప్పుడు మనమెల్ల నపగతప్రాణులకరణి నుండినఁ జాలు నురులఁ బాపి

గీ. చచ్చినవి యున్న యని తాను జంపు టుడిగి, వటముక్రింద నన్నిటి దిగవైచువాఁడు
డిగ్గ నరుదెంచుతఱిఁ గని దిగ్గనంగఁ, బాఱిపోవ మెవ్వారమును బట్టువడక. 70

వ. అనుటయు సంతసిల్లి మరాలంబు లన్నియు నిది లెస్సమతం బని నిశ్చయించి యమ్మ
తిమంతునుపదేశంబున నట్ల యుండు నంత. 71

గీ. వేగుటయు వచ్చి బోయ యవ్విహగయూథ
మున్నచందంబుఁ గనుఁగొని యుల్ల మలరఁ
గాడసినవి పులుఁగు లురులచే మెడలు బిగిసి
యనుచు వట మెక్కి డిగవైచె నంతవట్టు. 72

క. ఒకఁ డొకఁడు డిగ్గవైవఁగ, సకలంబును బ్రోవు గట్టి సంభ్రమమున ని
ల్వక చనె మతిమంతుఁ డొకఁడు, నొక కడపటిశాఖయందు నురి నుండంగన్. 73

గీ. అతనిరాకఁ దలంపక యధికభీతిఁ, బోవుటయు తెచ్చవడి ముండపులుఁగు లకట
మోసపుచ్చెను నన్నని డాసి బోయ, యలిగి మతిమంతుమెడ బిగ్గ నులిమి చంపె

క. మతి ధృతి లేనివెడంగుల, మతి గఱపినసుమతికిం బ్రమాదము వచ్చున్
మతి గఱపిన మతిమంతుఁడు, సితచ్ఛదోత్కరముచేతఁ జెడ్డవిధమునన్. 75

క. మతిమంతుం డవ్విధమున, హతుఁ డయ్యెం బక్కఁగలుగు హంసలు దుఃఖా
యతనంబు లయ్యెఁ దముఁ గు, త్సితకాకం బొక్కరేయి సేరినకతనన్. 76

క. కావున నీసర్పము మన, యావాసముఁ జేరెనేని నతిశయదుఃఖం
బీవశతవచ్చు నీనికిఁ, ద్రో వెతిఁగించెడితలంపుఁ దొలఁగుము బుద్ధిన్. 77

క. నీ వుపకారం బితనికిఁ, గావింపఁ గడంగి యధికకరుణామతివై
యావిధము సేయుచుండియు, భావింపంపగు నపాత్రపాత్రత లెందున్. 78

క. క్రూరు లగుజనులు ప్రత్యుప, కారంబులు సేయఁజాలకయ సుజనులపై
నారోపింతురు తప్పులు, కారండవచయమువలనఁ గాకులువోలెన్. 79

వ. అక్కథ యెట్లనినం బురాతనకాలంబున. 80

క. కోసలదేశంబున ధా, రాసముఁ డనఁగాఁ గలండు రాజతఁడు నయ
వ్యాసంగము ధర్మంబున్, బాసి చరింపంగఁ దొడఁగెఁ బ్రజలు దలంకన్. 81

క. ఆరాజు సేయునెగ్గులు, కారణముగ జనపదమునఁ గఱ వగుటయు ము
న్నారాష్ట్రంబు దమకు నా, ధారమ్ముగ నుండుకాకితండం బెల్లన్. 82

వ. ఒకయెడం గూడుకొని. 83

క. ముంగిళ్ళ నెండువులు గా, సంగఁబడవు గలుగుపట్టుసం గాప్రఘూం

ఎంగిలిమెతుకులు చల్లుట, యుం గలుగదు మున్నవోలె నుర్విఁ దలంచుగఁక. 84
క. కడు బలు లిడలే రిచ్చుటి, వెడమాయపుటాస లెల్ల వేగ విడిచి యొం
డెడ కరిగి నేరి విన్నక్రియఁ, గడుపులు రక్షించుకొనుట కార్యము మనకుఁక. 85
మ అని కాకుల్ తమదేశముఁక విడిచి భుక్త్యాకాంక్ష నెందేనియుం
జనుచో దవ్వులఁ ద్రోవ నొక్కెయెడఁ గాసారంబులోనుండి క
న్గొని మోదంబున నీరుకాకు లనుపక్షుల్ పక్షిజాతిత్వమా
త్రనిబద్ధం బగుబాంధవంబునన చేరంబోయి ప్రార్థించుచున్. 86
ఉ. తోకొనివచ్చిరం దొలుతఁ దోయజషండము దన్ను తియ్యనీ
రేకట్ల వోవఁ గ్రోలి దరి ని మ్మగుచెట్టులనీడ నుండఁగాఁ
బ్రోకలు గట్టి వారిఖగముల్ తమముందఱఁ బెట్టు మీలఁ చే
రాఁకలి యల్లఁ దీర్చుకొని యచ్చట నద్దినరాత్రముండుచున్. 87
సీ. కదలి వేకువ నేగఁగడగుచో నప్పుడు నీరుకాకులు వచ్చి మీర తేమి
పనికి నెచ్చోటికిఁ జనియెద రనిన మావసియించుదేశ మవగ్రహమున
గలఁగిన నాహారములు లేక యింతఱుఁ బండినభూముల కొండుకడకు
నరిగెద మనని వాయసములఁ గారండవములట్టిదేని నేవలను నేల
గీ. యిచట నిల్వఁడింక దీకొల నెన్నఁడు, జలచరములు నిందుఁ జాలఁ గలవు
ననుడుఁ గాకు లబ్బ వామిషంబులు మాకు, మేము నీఁదువెరవు లేమిఁజేసి. 88
క. కావున నుపరము లిచ్చుట, నేవెరవునఁ బోచికొందు మే మనుటయు మే
మీవిధ మెఱుఁగుచు నొండొక, తావునకుం బోవ చ్చుట తగవె మాకున్. 89
వ. అని మఱియును. 90
క. కారండవమ్ము లనియెన్, మీ రూరక కొలనికఱుత నిలువుఁడు మీకా
హారంబులు గా నిచ్చెలు, వారిచరోత్కరముఁ బెట్టువారము తనియన్. 91
వ. అనుటయు నగుఁగాక యని నిలిచి. 92
మ. జలపక్షుల్ వెలివైవఁ గ్రొవ్వు గలమత్స్యవ్రాతమున్ మ్రింగుచున్
జలజావాససమీపకుంజశిశిరచ్ఛాయాప్రదేశంబులన్
లలిఁ గ్రీడించుచు లీల నల్పమితకాలం బచ్చటం బుచ్చి య
బ్బలిపుష్టంబులు పుష్టదేహములతోఁ బ్రహ్లాదముం జెందుచున్. 93
క. తమదేశంబున దుర్భి, క్షము వాయుట యరసి యెఱిఁగి చనుచుండి విచా
రము సేయఁ దొడఁగె నప్పుడు, తమలో నన్నీచఖగవితానము లెల్లన్. 94

క. కారండవములు మన కుప, కారము చేసినవి వీఁ గన్నుమొఱఁగి పో
నేరకయుండినఁ బ్రత్యుప, కారము సేయంగ శక్తి కలదే పిదపన్. 95

వ అనుపలుకులు విని యందుఁ గొన్ని యి ట్లనియె. 96

క. వీరికిఁ జెప్పక పోయినఁ, జోరత్వము వచ్చుఁ జెప్పి సులభప్రీతిన్
వీ రనుపఁ జనినఁ బ్రత్యుప, కారం బొకయపుడు సేయఁగావలయుఁ దుదిన్ 97

వ. అట్లగుటంజేసి. 98

క. వీరు మనకుఁ జేసినయుప, కారం బప్పగ నిదేల కైకొనిపోవన్
వీరిపయిం దప్పొక్కటి, యారోపింపుదముగాక యది యెల్లఁ జెడున్. 99

క. అనవుడు వీరలమీఁదను, నొనరింపగ దోస మొకటి యొనరినయది క
ల్గునె యనుచు వెదకి కొఱఁతలు, గనుఁగొని యన్నియును జలఖగ్రంబులకడకున్

వ. చని వారి నుద్దేశించి. 101

క. చిరజీవము మానామము, సరకే మా కొకటి యిష్టసంచారముమై
నరుగక మీ రిట నాఁపినఁ, బరిభవములఁ బొందనాపఁ బడితిమి మీచేన్. 102

చ. నెల పదిప్రొద్దు లే మిచట నిల్చినమాత్రన మాకు మీర లెం
గిలి సతతంబు వెట్టితిరి కిల్బిషవర్తనులార యక్కఱల్
కలుగవె యెట్టివారికి జగంబున నోడల బండ్లు బండ్ల నో
డలుఁ జనుదెంచునంట యకటా వినరే యిటుఁ జేయఁ గూడునే. 103

వ. అదియునుంగాక. 104

క. పుచ్ఛంబు లెత్తి మీవగు, పుచ్ఛంబులక్రింద మాకుఁ బొరిఁ జూపుచు న
స్వచ్ఛ లయి నీటఁ గ్రుంకెడు, తుచ్ఛుల మిముఁ దిట్టఁ జాలుదుమె యెన్నైనన్.

గీ. వ్రతులు మాలోన సగ ముండ్రు వార లిచటఁ
జేరు టాదిగ నొల్ల రాహార మెపుడు
సరసిఁ గ్రుంకుచు మీరు పుచ్ఛములక్రిందఁ
జూపఁ జూచుచుఁ గోఁతలు చుట్టుకొనిన. 106

వ. అని పలికి 107

క. మీకొఱగాములు సర్వము, మీ కుండుంగాతయనుచు మింటఁగలగొనన్
గా కా యని యఱచుచు వెసఁ, గాకులు పూర్వప్రదేశగమనముఁ జెందెన్. 108

వ అట్లగుటంజేసి. 109

క. ఉపకార ముత్తముఁడు తన, కృపమొక్కలమున నొనర్పఁ గిల్బిషుఁ డొకప్ర

త్త్యుపకారము సేపకం డొకో, యపకారమె రోయు నొండె నాపదc జేయున్.

క. అనికృష్ణరూపిచెప్పిన, వినియున్నపప్పాcపచెలిమివిడక తనమనం
బునcగలతలంపుమానని, తనపతికిప్పకోదరప్రధానుండనియెన్.

క. తులువకు నాపద మూడినc, జెలియై తగువాcడు చక్కcజేయుట యెల్లం
బులికి నొకబ్రాహ్మణుపోటుం, బులుc గుపకారంబు సేయుపోల్కి యగుc దుదిన్.

వ. ఆకథ యెట్లనినc దొల్లి యొక్కకాంతారంబున.

శా. లీలానిర్జితసర్వజంతు వన బల్మిన్ జేరుకొన్నట్టి శా
ర్దూలం బొక్కజరన్మృగంబు నొకచో దుర్దాంతమై వ్రేసి త
త్కీలాలం బది మున్ను గ్రోలి యుదరోద్దీప్యద్బుభుక్షానల
జ్వాలల్ తన్నలcపంగc జల్చె శితమాంసం బొంది భక్షింపcగన్. 114

ఉ. కీలలసంధి సెంపములు గ్రుంకిన నంత దినక్రమంబునన్
మీcటినదొప్పి భుక్తిc గొనసేరక యాననగహ్వరంబునం
గాcటెడులాలతోడc బులి గచ్చుటి లోcబడి యుండ ద్రానిపైc
గూcటినవంతె నొక్కద్రుమకుట్టవిహంగము దాని కి ట్లనెన్. 115

ఉ. నొవ్వియలంపc గూసెదవు నో రొకమాటును మూయ వేలకో
తివ్వలు కాలc జుట్టినను దెంపcగలేవు తరక్షునాథ నీ
కివ్విధ మైనయాపదకు నేదికతంబు విధాత యక్కటా
యెవ్వరి నెట్లు సేయcడు విహీనమతిం బ్రతికూలుc డైనచోన్. 116

క. అనుటయు దానికిc జెప్పెం, దనపొందినవేధ పులి; యుదారోపాయం
బునc దీనిc బుత్తు నే మే, లొనరించెద వం విహంగ మొయ్యనc బలికెన్. 117

చ. అనవుడుc జిత్రకాయుడు ప్రియంబున నట్టిదయేని నొక్కమే
లని మితిసేయ నేమిటికి నాప్తసఖుండుగ నిన్నుc జేసి యే
వనమున నేమిజంతువు నవారణc జంపిన మాంస మర్ధముం
గొను మని యిత్తు నేహితముc గోరినc జేయుదు నీకు నెచ్చెలీ 118

క. నావుడుc బెద్దయుc విప్పుగ, నీవదనముc దెఱవు మనుచు నియమించి దురం
తావిర్భావితసాహస, యై విహగం బందుcజొచ్చె నతినిపుణతతోన్. 119

గీ. దంష్ట్రికలు పాదమునc గొని తన్నిసంధి, నున్నయెముకను సంచున నూcది పట్టి
పాపి కదలిచి వెలికి యాపక్షియధిక, వేగమునc బులివాcగడ వెడలి పోయి. 120

క. ద్రుమశాఖ నెక్కి యెముకను, నుమిసినc బులినోరు నొవ్వియుడిగె మఱి దిన

క్రమమునఁ బుండాజిన నో, కొక్కమహామృగమునువధించికొని యొకపోటన్. 121
క. నమలంగా నచ్చోటికి, ద్రుమకుట్టము వచ్చి కట్టెదుట నిలిచి మృగో
త్తమ నాభుక్తికిఁ దగుమాం, సము పెట్టుము పలుకు మృదువచనములు నాతోఁ
వ. అనిపలుకుటయు. 123
క. నీ వెవ్వరు మాంసం బే, లావలసె నీకు నేను లంచము పెట్టన్
నీవు పులుఁగ వే మృగపతి, నావచనమ్ములఁ బ్రయోజనము నీ కేలా. 124
క. అనవుడు నెఱుఁగవె నన్ను వ, దనకుహరములోనఁ జొచ్చి దౌడలయెడ నా
టినశల్యముఁ బెఱికిన చెలిఁ, జనునే నను మఱవ నీకు శార్దూలపతీ. 125
వ అనుపలుకు విని నవ్వుచునది యాద్రుమకుట్టంబుతో నిట్లనియె.
గీ. కాయ లుడివోయినట్టి వృక్షంబుఁబోఁడి, యెల్లఁ గడచినధేనువు నేఱుఁ గడపి
నతఁడుఁ గార్యము దీర్చినయతఁడు నపుడ, గాని యాదరణీయులు కారు పిదప
వ. అది యెట్టిదనిన వినుము. 128
మ. విపినాంతర్బహుసత్త్వఘాతుకుఁడ నై విఖ్యాతకృత్యుండ నై
కృప యొక్కింతయు లేనినావదనముం గ్రీడారతిం జొచ్చినం
గుపితత్వంబున మ్రింగినం జనఁగ నీకుం గ్రమ్మఱం గల్గునే
యుపకారం బన నింతకంటె మఱి యింకొం డెద్ది యూహింపుమా. 129
వ. అని యిట్లావ్యాఘ్రంబు ప్రలాపింప నప్పటికిం జేయునది లేక ద్రుమకుట్టంబు తొ
లఁగిపోయి యాత్మగతంబున. 130
క. ఇలపైఁ బాదాహత మై, తలపట్టెడు నెగసి ధూళి తా నొకరునిచే
నలఁపఁబడి వాని దొడరం, దలకిన యచ్చోటికంటెఁ దక్కువ కాఁడే. 131
చ. అని చిత్తంబునఁ దెంపుఁజేసికొని రోషాధిష్ఠమై పొంచి కీ
డొనరింపం దఱి వేచి యుండి విహగం బొక్కింత యాలస్యమా
నిన శార్దూలముకన్ను వోఁబొడిచి పూర్ణాభీష్టసంతోషమై
చని భూజాగ్రముఁ బొంది యిట్లనియె హాస్యప్రౌఢవాక్యంబులన్. 132
క వింటే మృగమా పోయిన, కంటికి వగవకుము రెండుకన్నులు వోలియం
గొంట యుడుగుటకు నొకక, న్నుంటకు సంతసముఁ జెందుఁ టుచితము నీకున్. 133
క. అని పలికి యది నిజేచ్ఛం, జనుటయు నయనంబునొవ్వి నైఁపక పులి య
వ్వన మద్రువక వాపోవుచు, దనకుకృతఘ్నత్వమునన తాఁ హతమయ్యెన్. 134
వ. కావున. 135

క. బలహీను లగుచు ధీమం, తుల కెగ్గులు సేసి పొందుదురు కీడు మహా
బలులయ్యు మ్రానిపోటుం, బులుఁగుఁ బరిభవించి తొల్లి పులిచెడ్డక్రియన్. 136

వ. అనుటయు నశ్వేకంబుల నుద్దేశించి భయపర్ణకం బిట్లనియె. 137

క ఏ నొకపుడిసెఁడు ద్రావిన, నీనూతిజలంబు పొలియునే యంతయు నా
తో నేల పోర నీళ్ళకు, సైనిష్ఠురలోభ మింతయగునే చేయన్. 138

క. తెగుకొలఁదిఁ గాని లోభము, మిగులఁగఁ జేయంగరాదు మిక్కిలి యగులో
భగుణంబుకతనఁ గాదే, మృగ ధూర్తుండొకఁడు తొల్లి మృత్యువుఁ జెందెన్. 139

వ. అది యె ట్లనిన నక్కకథ వినుం డని యి ట్లనియె. 140

సీ. విజయపురప్రాంతవిపినాంతరమునకుఁ బోయ యొక్కఁడు వేటవోయి యచట
వనహస్తిఁ గనుఁగొని వల్మీక మెక్కి భల్లమునఁ దుండము ద్రుంచి సమయఁజేసె
వాసియెక్కిన పుట్టలోను వెల్వడి భుజంగం బక్కిరాతునిఁ గఱచె నంత
వాఁడును మొల నున్న వాఁడికుఠారంబు గొనిదానినవధియించికూలి యీల్గె. 141

గీ. నచటి కొక్కనక్క యరుదెంచి మూపమంది, యేనుఁ గాఱునెలలు మానవుండు
సప్తవాసరములు సర్ప మేకదినంబుఁ, బోవుఁబొమ్మ తనకు భుక్తి కనుచు. 142

క. నేఁటి కివి గంటివెట్టఁగ, నేటికి నీబోయ వింట నిడ్డనరము లీ
పూఁటఁ గడపఁ జాలవె యొక, నాఁటం బ్రాణంబు సనునె నవసినమాత్రన్. 143

క. అని తలఁచి యెక్కువెట్టిన, ధనువుఁ గదిసి దాని కొమ్ముఁ దనగొంతుంగ్రో
లున మోచి యుండఁ జెలఁగుచు, గొనయంబునరంబులొయ్యఁ గొఱకఁ దొడంగెన్.

గీ. నరము లొక్కఁ డొకఁడు నానిచి కొఱకంగ
గొనయ మెల్లఁ ద్రెవ్వి ధనువు కొమ్ము
మిడిసి గళమునాఁటి పెడతల వెడలినఁ
గూసికొనుచు నక్క కూలి గెడసె. 145

వ. అ ట్లగుటంజేసి లోభం బొప్ప దనుద్విజిహ్వు పలుకు లాక్షేపించుచు నసారియను
హరి లోభం బొప్పదేనియు నతివ్యయశీలత్వంబు మేలె యని యి ట్లనియె. 146

క. కలిమిఁ చలముగాని వ్యయం, బులు పెరిమెలకొఱకుఁ జేసి పొలియరె దుర్బు
ద్ధులు నారికేళభక మను, పులుఁగు దురైశ్వర్యమహిమఁ బొలిసినభంగిన్. 147

వ అదియెట్లనిన. 148

గీ. పెక్కు నీళులు లేనట్టి యొక్కమడుఁగు
క్రేవ నున్నత మగునారికేళ మొకటి

చీకకొక్కెర యొకటి వసించు నచట
వారిబహుతరజలచరాహార మగుచు. 149

క. అది యొకనాఁ డంబరమునఁ, బదివేలు బకాదివారిపక్షులు సనఁగా
నదె నాకొలసాములు వో, యెవ రని యడ్డముగఁ బాఱి యెక్కుడుప్రియముల్

క. కావించి మీర లూరక, పోవుట దగ దల్లభోజమున నిలుతు మదీ
యావాసం బది యచటికి, రావలయును బాంధవాభిరంజన మొసఁగన్. 151

వ. అని తనవసియించు నారికేళంబును జూపి ప్రార్థించి మఱియును. 152

క. కొల నొక్కటి కల దచ్చట, జలములు నాహారములు ప్రశస్తరుచులతోఁ
గలిగెడి నేటికి మాటలు, కొల మెల్లను బొగడ విందు గోరి యొనర్తున్. 153

వ. అనుపలుకులు విని బుద్ధిమంతంబు లగువిహంగములు కొన్ని. 154

చ. వలవదు మమ్ము నాఁగ గుణవంతుఁడ వీవు కొలంబువారిపైఁ
గలిగిన భక్తియుం బ్రియముఁ గన్గొన సంతసమయ్యె నిచ్చలున్
నిలిచినఁగాని కాదె గమనింపఁగని మ్మని పెక్కుభంగులన్
బలికినఁ బోవకున్నఁ గని పక్షులలోపలఁ గొన్ని దానితోన్. 155

క. ఈయూధ మిది యనంతము, నీయిర వెడలేదు నిలువ నీచెప్పినయా
తోయంబుల నాహారము, మాయెఱుఁగనియదియె యల్పమాత్రము లవియున్. 156

వ. అట్లుంగాక. 157

క. కనుకొఱకు వంద లివి మఱి, చను నొండొక దెసకు నీవు చాలవు నీకొ
క్కని కైనను జలదాగమ, మనయంతకు నోఁచ్చు మడుఁగు పోనిమ్ము మమున్

చ అనుటయుఁ బోష్టువారికృప నన్నియుఁ గన్గెదు నన్నుఁ ద్రోచిపో
యినఁ గుల మెల్లఁ గన్గొనఁగ నిప్పుడ మేను దొరంగువాఁడ జుం
డనుడుఁ బత్రికోటి మనకారడిఁ బాపముఁ బొంద నేటి కి
ట్లని యితఁ డాడ నంచుఁ జని రంపఱుఁ గొక్కెరయింటివిందు లై. 159

వ అట్లు పోయి.

మ మడు వెల్ల న్వెరఁజూడి మండుకయినన్ మత్స్యంబు లేకుండ న
ప్పుడ యొండొంటికి మున్న మ్రింగి విహగంబుల్ మాపు నిల్వంగని
క్కడ నిమ్మెమియుఁ జాల దంచుఁ జనినం గారించు పేరాఁకటన్
మడిసెన్ గొక్కెర కొంగ్రొత్తలకు హీనం బైనదేహంబుతోన్. 161

వ. అ ట్లగుటం జేసి. 162

క. వ్యవసాయము కొలఁదియు దే, శవిధముఁ గాలంబుఁ బూర్వసంచిత మగుసొ
మ్ము విచారింపక యుబ్బ్యుఁ, దివిరి వ్యయము సేయునతఁడు దీనతఁ జెందున్. 163
క అనరఁగ నాయవ్యయముల, క్రమము జలము పెద్దవాతఁ గైకొని యది స
న్నముగ వెలార్చుచు నుండెడి, కమండలువుఁ జూచి యైనఁ గాదే తెలియన్.
వ. అనుటయు భయపర్యకిం బుచితలోభంబు కర్తవ్యంబు 165
క. అతిలోభ మొప్ప దతిలు, ధ్గతి ధనగుప్తుం డనంగఁ బరఁగినవణిజుం
డతిశయనిజవిత్తము భూ, పతిపాలుగఁ జేఁత వినఁగఁబడదే కథలన్. 166
వ. అక్కథ యె ట్లనిన. 167
ఉ ఉర్వికి భూషణం బయినయుజ్జయినీనగరంబులోపలన్
గుర్వనురాగమూర్తి ధనగుప్తుఁడు పుణ్యుఁడు వర్ధమానుఁడున్
సర్వధనప్రపూర్ణు లయి సఖ్యముఁ బొంది వణిక్కులంబులోఁ
బర్విన పెంపుతోడ ననపాయవిభూతి వహించుచుండుచున్. 168
ఉ. జీనపుదీవి నిమ్మను బసిండియుఁ దుల్య మటన్న నచ్చటన్
మాసయ మాడఁబోద మని నావల వేలొకఁ డాయితంబుగా
బూని ఘటింప నందిరము పూర్ణముగాఁ గొని సెట్టి లిద్దఱున్
ఫేనతరంగభంగురగభీరపయోనిధిలోన నావపై. 169
చ. అరుగఁగ వర్ధమానుని మహాజ్వర మొందిన నేన చాలుదున్
శరనిధియాత్రకున్ వలదు చయ్యన నేగుము నీవు నీకు నే
నెరపి భవద్ధనంబు నిడనే యెడసేయఁ దలంతునే కటా
మరలుము నీవు గల్గిన సమస్తశుభంబులు కల్గు నెచ్చెలీ. 170
మ. అని వానిన్ మగిడించి తాన చని యి న్మాదీవి నె త్తొంటికిన్
గనకం బెత్తులు రెంటిలెక్కఁ దెగినం గైకొంచు నాల్గోడలన్
నినుపారంగ సువర్ణ మెత్తుకొని పూర్ణీభూతసానందసం
జనితోద్గర్వమనస్కుఁ డై మరలి యాసాముద్రమధ్యంబునన్. 171
క. చనుదెంచుచు ధనగుప్తుఁడు, మనమునఁ దలపోసె వర్ధమానునియోడం
డినుముల కై రెం డోడల, కనకము నా కెట్లొసంగఁగా నోప నగున్. 172
క. ఈసొమ్ములలో నతనికి, వీసము నీఁజాల నేను వెనుక నతం డా
యాసపడి తాను గూర్చిన, యాసకలార్థంబు నాకు నర యొసఁగెడినే. 173
క. ఎక్కడిచెలితన మాతం, డెక్కడిచుట్టంబు నాకు నీవననిధిలో

గ్రక్కున మునిఁగిన నప్పుడు, చిక్కంబెట్టెడినె యతనిసంఖ్యము నన్నన్. 174
వ. అని తలంపుచు నంబోధిలోనం బడి. 175
ఉ. వచ్చుచు వర్ధమానుదెసవారల నెల్లర నీటిలోపలం
జెచ్చెరఁ ద్రోచి చంపి యొకచెంగటి తీవున వీడుఁ జేరి తా
నచ్చట నాచతుష్క మగునర్థముఁ బాఁతి పరివ్రతాభరం
బచ్చువడంగఁ జేసికొని యాత్మనివాసముఁ జెంది యుండఁగన్. 176
గీ. వర్ధమానుఁ డపుడు వచ్చి యన్యోన్యన్యస, నాగమోచితంబు లైనవాని
నడిపి యేను బీదవడితిఁ జెక్కులు సేగు, లయ్యె ననుచుఁ బిదప నాడి మఱియు.
ఉ. స్వామ్యఖిలంబుఁ బోయిన విశుద్ధచరిత్ర భవత్ప్రతిశ్రయా
ణమ్ము మనంబులో ననుదినంబును గోరఁగ రాక గల్గె మీ
రెమ్మెయి లాభముం బడసి యేక్రియ వచ్చితి రన్న లేనిదుః
ఖమ్ము నటించుచున్ సుకృతఘస్మరుఁ డాధనగుప్తుఁ డి ట్లనున్. 178
శా. అన్నా యే మని చెప్పుదుం జెఱచె దయ్యం బప్రమాదంబునన్
మున్నీ రెల్లను దాఁటి యమ్మెడుపురంబుం జేరి యందొక్కయిం
ట న్నిండారఁగ బండ మెల్లనిడి యుండంగం ద్రిరాత్రంబులో
విన్నం బొంకగునట్లు గాఁగ నెలుకల్ వే మ్రింగె నాలోహమున్. 179
క. కొండంతయినుములోపల, ముండయెలుక లేమిచోద్యమో పాతికయె
త్తుండనియక తినె నచ్చట, నుండఁగ లజ్జించి మగుడ నుదధి గడచితిన్. 180
క. పోలిసిరి తెవుళ్ళ నీవా, రలు రోగము లచటఁ బెద్ద రాఁబో నెడరై
యలజడిఁ జెందితిఁ బాపపుఁ, జెలినగు నే నకట నిన్నుఁ జెఱచితిఁ జాలన్. 181
క. అని పలికి వీడుకొలిపిన, ననయము నిది బొంకు పోసఁగదాత్మధనము వం
చనఁ గొనియె నితం డని తన, మనమునఁ దెలిసియును వర్ధమానుం డచటన్. 182
వ. ఏమియుం బలుకక నిజగృహంబున కరిగి యి ట్లని తలంచె. 183
గీ. నమ్మఁదగదు మొదల నమ్మి తా రాత్మకా
ర్యమున కొరులఁ బనిచి యందు వార
లరయ సేసి రేని యడియాల మెఱుఁగక
వేగఁబడుట యెల్ల వెఱ్ఱితనము. 184
క. సొమ్ములయెడ నెవ్వారల, నమ్మఁ దగదు నమ్మకుండినను జరగ దిలన్.
సొమ్ము గలవారి కర్థుల, నమ్మఁగఁ గీ డైన నేమి యనఁగలదు తుదిన్. 185

క. తనదేహము నిత్యంబే, తనధన మది యెప్పనేల తాను దనధనం
బును దైవధనంబులుతన, ధనము లతఁడు పఱచినట్లు దగదే పడఁగన్. 186

క. చెలితనమునఁ దనుఁ జెఱచిన, తులువం గని తొలఁగిపోక తోరపుఁ బ్రియముల్
పలుకులతీపులుఁ జూపుచుఁ, జెలిమై వర్తించి గాక చెఱుపఁగ నగునే. 187

క. అని నిశ్చయించి యాతఁ, డనయెడనొక వెఱపులేనిపట్టపు నెయ్యం
బొనర నటియించి యొకనాఁ, డనురాగియపోలె నతఁ డయాత్మోద్భవునిన్. 188

క. లాలనము సేయుచుం దన, యాలయమున కెత్తికొం చయంబునఁ జని యే
కీలున నెవ్వరు నెఱుఁగం, జాలనియెడ డాఁచి దుఃఖిచాడ్పున నుండెన్. 189

ఉ. కొండొకసేపులోన ధనగుప్తనివారలు వచ్చి పాపసిం
డెం డని పల్కినన్ వగచి తెక్కలిగృధ్ర మొకండు నాదుచే
నుండఁగ బిడ్డ నెత్తుకొని యుగ్రతఁ బోయిన నేమి చెప్పుదు
న్నండినతీవ్రదుఃఖ మనునీట మునింగినవాఁడు వోలెనై. 190

ఉ. సెట్టికిఁ జెప్ప రా నచటఁ జేరఁగ నోడెద నన్నఁ బోయి యా
పట్టువిధంబు వారతనిపల్కినయట్లన చెప్పినం బులిం
గొట్టినమాడ్కి నల్గి ధనగుప్తుఁడు లోకములోన నెన్నఁడే
నిట్టివి వింటిరే యని మహీంద్రున కవ్విధ మెల్లఁ జెప్పినన్. 161

గీ. వర్ధమాను ని రప్పించి వసుమతీశుఁ, డింత నెఱమానిసివి బొంక నిట్లు తగునె
బాలకుని గ్రద్ద యెత్తుక పాఱె ననుట, యేయుగంబుల నెచ్చట నేని గలదె. 192

వ. అనిన వర్ధమానుఁడు ముకుళితకరకమలుం డై యిట్లు విన్నవించె. 193

ఉ. దేవర పొందుగా నిది మదిం బరికించితి రిట్లు సత్యమున్
భావములో నెఱుంగఁ దగు నావలరెంటియయంబు నెల్కలీ
భూవలయంబునం దినుట పోలగునే యిది సెట్టి సెప్పెడున్
నావేఁడు మద్ధనంబుఁ గొని నా కిడనొల్లక శాఠ్యబుద్ధి యై. 194

క. అనుటయు జనపతి యిది యె, ట్లని యా ధనగుప్తుఁ జూచి యడిగిన నతఁ డీ
తఁ డొత్తునఁ జినమునకై, యినుమొడల రెంటఁ గొంచు నేఁగితి నధిపా. 195

క. కొనపోయిన యినుమంతయుఁ, దన దగు భాగ్యమున నెలుకతండము భక్షిం
చిన నాయినుమోడెంటికిఁ, గనకం బోడెఁ డని నన్నుఁ గల్లలెనడపెన్. 196

వ అనిన వర్ధమానుం డప్పలుకులు దెలియ నవధరింపుం డని రాజు నుద్దేశించి. 197

క. దండోడలినుము మహాపిక, కాంచెము భక్షించె ననుట కల్లపలుకు గా

కుండినటు లయిన గృధ్రమొ, కం డొకబాలుఁ గొనిపోక కడు ననుచితమే. 198

చ. అనవుడు రాజు నవ్వి సచివావళిఁ జూచుచు నంతమేటిబొం
కున కిది పోలు నంచు ధనగుప్తుఁ గనుంగొని యిట్టిమాట లా
యినుము భుజించునే యెలుక లింతటిమానిసి విట్లు వల్కఁగన్
విని ప్రజ నవ్వదే యతనివిత్తము నాతని కిమ్ము నావుడున్. 199

క. ధనగుప్తుం డితఁ డిచ్చిన, యినుమునకే యినుము గాక యేలా యిత్తుం
గనకం బనుటయు భూపతి, కనలుచుఁ దనయొద్దఁ జనవు గలలెంకలతోన్. 200

క. ఓరీ కోమటిముక్కున, నీ రెత్తుఁడు మేము కినియనేరక యున్నన్
నోరికి వచ్చినయట్టులు, వారణ యొక్కింతలేక వదరు లఱచెడిన్. 201

మ. అనినన్ లెంకలు ద్రోచికొంచుఁ జనఁగా నయ్యా కటా బొంకితిన్
గనకం బోడెఁడు కర్గెఁ గాని మిగులం గా లేదు మీయాన యీ
తని కైయర్థము వెట్టఁబంపుఁ డనుడుం దథ్యంబు గా దిప్పుడీ
తనిప ల్కంచు విభుండు పల్కుటయు బాధం బెట్టఁగా నత్తఱిన్. 202

చ. ఇనుమున కబ్బిలోఁ బసిఁడి యిమ్మడిగల్గుట నాలుగోడలం
గనకము తాను దెచ్చి చెలికానిభటప్రకరంబుఁ గ్రూరతన్
వననిధిఁ ద్రోచి చంపుట సువర్ణము పోఁతినచోటు సర్వముం
గొనములప్రోకయైన ధనగుప్తుఁడు సెప్పిన రాజు నవ్వుచున్. 203

మ. ధన మెల్లం గడువేగఁ దేఁ బనిచి చేతఃప్రీతితో వర్ధమా
నుని కొప్పించిన దేవ నాధనము నన్నుం జేరినం జాలు నం
చు నతం డర్ధముఁ గొన్న మెచ్చుచు మహీశుం డున్న యయ్యర్ధముం
ధనగుప్తార్జితసర్వవిత్తచయముం దాఁ గొంచు నుగ్రాకృతిన్. 204

క. ఇలుఁ బురమును దేశంబున్, వెలువడఁ ద్రోపించుటయును నెలఁతుకయును బి
డ్డలు దానుం దిరిపె తినుచు, నిలపై ధనగుప్తుఁ డిట్టియిడుములఁ బడియెన్. 205

క. కలమెం డినుమునకై యిరు, కొలముల హేమంబు తనకుఁ గలిగిన యప్పుడున్
వలను గలిగి ధనగుప్తుఁడు, మెలఁగంగా నేరఁ డల్పమేధత్వమునన్. 206

క. లోభంబున ధనగుప్తుని, ప్రాభవ మట్లడఁగె నాదు పలుకులు విను మీ
లోభం బుడుగుఁడు నీవల, కైభూమిని నిట్టిలోభ మగునే చేయన్. 207

వ. అని పల్కి యవ్వ్యాఘ్రాభూవల్లభు మన్నవోలె బహువిధంబుల స్తుతియించి భయవర్గ
కంబు మఱియు నిట్లనియె. 208

గీ. చిఱుతనాఁటఁగోలె జీవహింస యొనర్చు, దాని వ్రతముఁ గాఁగఁ దడవనేల
జీవహింసఁ జేయుజీవుల సోఁకిన, గాలి సోఁకఁ దలఁతుఁ గల్మషముగ. 209
వ అనుటయు నప్పలుకు లుద్దేశించి యభిజ్ఞుం డనుప్లవంగంబు దనపతి కి ట్లనియె.
క. అతినిష్ఠ యనాచారం, బతిశౌచ మశౌచభంగి యతినింద యతి
స్తుతి యివి ధూర్తులవిభవము ల, గతి మఱి నైష్ఠ్యంబు దుష్టకపటము దెలియన్. 211
వ. అది యె ట్లనిన. 212
గీ. ప్రాయమునఁ బెద్దవాఁ డొకబ్రాహ్మణుండు, లక్షణజ్ఞుండు సంగతలక్షణాంగి
నొక్కకన్నియఁ బెండ్లియై యొరులగోష్ఠి, మరగకుండంగ సఖి నేలమాలెఁ బెట్టి.
క. పెనుపఁగ నంద పెరిఁగి యా, వనితయు యౌవనవిలాసవైభవముం దా
ల్చిన ఋతుకాలం బన విని, చను దెంచెను విప్రుఁ డొకనిశాసమయమునన్. 214
గీ. వచ్చి యాలి మానవతి నోరకన్నులఁ, జూచి బిట్టబిఱ్ఱసురతమునకు
వేగపడిన నచట వెలిఁగెడిదీపంబుఁ, జూపి యిట్టు లనియె సుదతి పతికి. 215
క అనలుఁడు పురుషుఁడు దీపం, బనలుఁడు పరపురుషుఁడైన యనలుని నేఁజూ
చినఁ దప్పు కాక నన్నతఁ, డనవరతముఁ జూచుచుండ నర్హుండగునే. 116
క. కావునఁ దమప్రాణేశుల, దీవియ లుండంగఁ గవయు తెఱవలశీలం
బే వెలితిగఁ దలఁతు ననుచు, దీవియ వెంచి సుఖకేళిఁ దేల్చె నిజేశున్. 217
చ అతఁడును సౌఖ్యమొంది తనయంగన యాడిన సాదుమాట హృ
ద్గతముగ దాని శీలవతిఁగా మదినమ్మి నిజేచ్ఛ నున్నచోఁ
గతిపయమాసము ల్చనిన గర్భిణియై యొకనాఁటిరాత్రి యే
కతమున నాథుతోఁ బ్రసవకాలము డగ్గఱె యుండె ని ట్లనున్. 218
ఉ. నాకుదయించుబిడ్డ యిది నాతుక గాక సుతుండయేని న
స్తోకవివేక యన్యపురుషుం డనఁగాఁబడుఁ గాన వాని నా
లోకన సేయ నేను బరలోకము వొందెదుఁ బుణ్యభామినీ
లోకము నాథుఁ దప్ప నవలోకన మెుం డొకమర్త్యుఁ జేసినన్. 219
గీ. ఇతరపురుషుని విన్నప్పు డేమి చెప్పఁ, జెవులు రెండును బుం డ్లగు జీవితేశ
నిన్ను వినఁ జూడ వీనులు గన్నుదోయి, కలిగి తక్కినయెడ నవి వలవదందు. 220
మ. అని తత్సన్నిధి నేత్రపట్టము దృఢం బై యుండ నయ్యింతి తా
ల్చిన నాథుండును నమ్మి భోగ్యహానివాసిత్వంబున న్మాన్చి యా
త్మనివాసంబున నిష్ఠఁ బుత్రవతి యై తత్పుత్రు నెన్నండుఁ జూ

డని యాచారముతోడఁ బెంచెఁ దన నైష్ఠ్యం బెల్లవారు న్నగఁగన్. 221

క. అంత నొక దివసమునఁ గ్రా, మాంతరముననుండి వచ్చె నా గృహపతిపై
నెంతయుఁ గూరిమి గల మతి, మంతుఁడు తజ్జనకుభ్రాత మనుమనిఁ జూపన్. 222

ఉ. వచ్చి తదీయమందిరము వర్తన లెల్ల నెఱింగి యక్కటా
సచ్చరితంబు గల్గుసతిచాడ్పున ముద్దతికంబు చూపుచు
న్రుచ్చిలి రాత్రు లీజరభి మూఁడుజగంబులు మ్రింగుచుండె వె
ల్వెచ్చకయున్న నాకొడుకు బోఁడెఱుంగునె దీని చెయ్దముల్. 223

వ. అని మఱియు నాత్మగతంబున. 224

సీ. మగనివా రెవ్వరు మందిరంబునలేక జన్వాసంబునఁ దనచనవ గైన
నెల్లకాలముఁ బుట్టినిండ్లన నిల్చిన యాత్రోత్సవములకు నరుగుచున్నఁ
బనిలేక పొరుగిల్లు పలుమాఱు ద్రొక్కిన మగవానితో గోష్ఠి మానకున్నఁ
జెడ్డయింతులతోడి చెలిమి యొనర్చిన వరుఁడు ప్రవాసైకనిరతుఁ డైన
గీ. విభుఁడు కొనటివాఁ డైనను వృద్ధుఁడైనఁ
దన్ను మెచ్చక యొక్కఁతెఁ దగిలె నేని
బచని కాఁడేని నెప్పుడుఁ బరుసనైనఁ
జెడక తక్కదు ధర నెట్టి పడఁతి యైన. 225

వ. అట్లు గాక. 226

క. వృద్ధునకుఁ దరుణి యమృతము, వృద్ధుఁడు దరుణికినసహ్యవిష మూహింపన్
వృద్ధకుఁ దరుణుం డమృతము, వృద్ధయుఁ దరుణునకసహ్యవిష మూహింపన్. 228

క. అని తలపోయుచు నేకత, మున నతఁ డొకనాఁటిరేపు పుత్రుఁడు గ్రామం
బునపొంత చేరయొద్దకుఁ, జని యుండఁగ నచటికేగి సముచితభాషల్. 229

వ. కొన్నియాడి తదనంతరం బిట్లనియె. 230

క. నీయంగన కపటాచా, రాయత్తము మాకు వెడలనాడుట తగదే
మీయున్న రాత్రులంవ త, దీయవ్యాపార మేము తెలిసితి మెల్లన్. 231

క. కడు నమ్మకయున్ననునె, ఖ్కడు నమ్మినఁ జెడుట నిజము గోతులఁ జిన్న
ప్పుడు నమ్మక భోగ్యహామున, నిడ నేటికి నిప్పుడేల యిటుగా నమ్మన్. 232

క. పొడమదు చేయనికార్యము, పొడమక యుండంగఁ గప్పిపుచ్చెద మన నె
న్నఁడు రాదు సేయు కార్యము, వెడమాయపు మనుజులేల వేల్పులకైనన్. 233

క. అతులైశ్వర్యఘనుఁడు సం, తతయజనుఁడుఁ గానరూపశ్లాఘనుఁడు గృహ

స్వతిసఖుఁ డనవెలయు దివ, స్వతిచేఁతయుచున్న భయలుపడియెనకాదే. 234

క. పుత్రస్నేహము నట్టిక, శత్రముపైఁ గూర్మియును దలంపక దాసిం
బాత్రముచేయుము కినుకకు, గోత్రము వోనాటవచ్చుకొఱకే భార్యల్. 235

వ. అని యిట్లు పలికి. 236

క. ఊరికిఁ బోయెద మేమఁ, పూరితబాష్పాక్షుఁ డగుచుఁ బోయిన విప్రుం
డూరక యొకవడి నిలిచి య, గారంబునకేగి లజ్జగదిరినమదితోన్. 237

క. దూరగ్రామంబునఁ బసిపే, రొక్కటిచెప్పి కపటపేశలమృదుభా
షారసమునఁ దేల్చి గృహ, ద్వారము వీడుకొని పోయి తగునోలమునన్. 238

మ. పగలెల్లన్ వెలి నిల్చి రాతి రరుదౌభంగిన్ స్వగేహంబున
ట్టుగమీఁదన్ వసియించి భార్యపయి దృష్టుల్ నిల్పియుండంగఁ బ్రొ
ద్దగుడుం గంజిమడుంగు పేర రజకుం డత్యాస్థ నేతెంచిన
న్మృగరాజేక్షణ లోచనావరణము న్వేగంబుతోఁ బుచ్చుచున్. 239

క. తలుపుం దాన వెసం జని, బలువుగ నిడివచ్చి యింటఁ బ్రభువేవంకన్
మెలఁగునో యనియెడు తలఁపున, నలు దిక్కులు చూచి జారనాతుక ప్రీతిన్ 240

క. కదియఁ జనుదెంచి కౌఁగిటఁ, గదియఁగ నందంద పేర్చి కామాతుర యై
సదనములోనికి రమ్మని, తుదచే దిగుచూచువానితో ని ట్లనియెన్. 241

ఉ. నీకొడు కూర లేఁడు మది నిర్భయ మొందుము వాఁడు గ్రమ్మఱన్
రాకయు నచ్చటం బదిదినంబులు పోయినఁగాని లేదు రా
గాకులచిత్తనైన నను నక్కఱవో రతికేలిఁ దేల్పు ర
మ్మా కుడువంగ నీకునని నట్టులు వండినదాన వేఁడిగాన్. 242

క. అని భోజ్యంబులు శీఘ్రం, బున నిడి తనయర్ఘ్యపళ్యమున నిద్దఱుఁ బొ
త్తునఁ గుడువఁ జూచి విస్మయ, ఘనలజ్జాక్రోధదుఃఖగతమానసుఁ డై. 243

గీ. బ్రాహ్మణుఁడు మందిరాంతరప్రాప్తు డైన, యచటి యట్టువ దిగి తనయంగణంబు
వెడలి యారెకులను దెచ్చి వేగఁ బట్టఁ, బనిచి యిద్దఱి నొప్పించె జనవిభునకు. 244

క. ఊరిప్రజ లెల్ల నత్యా, చారం బనఁబరఁగు కులటచరితములహహా
యారూఢతఁ జెప్పికొనఁగ, భూరమణుం డర్హదండమున నుగ్రుం డై. 245

క. ఇరువుర దండించె మహీ, సురుఁడును దనయాలి చెద్ది సొలయుట భార్యాం
తరమును బొందఁగ నొల్లక, విరతుం డై యరిగె జాహ్నవికి నతినిష్ఠన్. 246

వ. అట్లగుటం జేసి. 247

క. అత్యాచారపుమాటలు, నత్యంతస్తుతులుఁ గల్ల లగుట వినవె సాం
గత్యాన కేల నమ్మెదు, ప్రత్యక్షక్రూర మైనపాము వచనముల్. 248
క. మావాక్యంబులు వొందవు, నీవీనులఁ దగినవారి నీతివచనముల్
భావింపనివారలపై, దైవంబునునలుగు నింత తథ్యముచుమ్మీ. 249
క. అనిపలికి యభిజ్ఞుఁడు మా, ననియుతుఁ డై యూరకుండెఁ దక్కినవార
ట్లనిలిచిరప్పుడు వెండియుఁ, దనుఁబొగడిన మేనువొంగి తత్క్షణమాత్రన్. 250
క. ఉరగంబున కచ్చటుసార, దెరువెతిఁగించుటయుఁ జొచ్చి తెలిసి నీళ్ళు చె
చ్చెరఁ గ్రోలియుఁ జిఱుకప్పల, నెరగొనియును లావువొంది యిచ్చాసరతిన్. 251
మ. భయదాకారతఁ బేర్చి దర్దురముల న్భక్షింప నానాఁటికి
న్లయముం బొంది దశాంశశేషమగుసేనం జూచుచు న్మంత్రులున్
బ్రియులుం జుట్టును నుండి దూఱ వినుచున్ భేకాధినాథుండు ని
శ్చయమానాధిక చింతఁ బొందుచును బశ్చాత్తాపసంతప్తుఁ డై. 252
క. ఉండి భుజంగముఁ గన్గొని, మండూకకులంబు నెల్ల మడియించితి మి
త్రుండువలె నుండి తగునే, యొండొరులకుఁ గీడుచేయు టుచితమె మనలోన్.
చ. అన విని నవ్వుచు న్భుజగ మాతని కిట్లను నీప్రధాను లె
ల్లను గడుఁబాపకర్ములు చలంబున నిన్నును నన్నుఁ బొంద నీ
కనయవిహీనబుద్ధు లయి కల్లలు పేర్చిరి గాన వీంద్ర ను
న్మనిచిన నీకు నాకుఁ గలమైత్రి హరింతురు వక్రభావలన్. 254
క. అని పలికి దాని యెదుకునఁ, దనుఁ జొరనీ కడ్డువడిన తన్మంత్రులనె
ల్లనుగ్రమించి యంతఁ గతిపయ, దినములలో మ్రింగె వొకఁడు దిక్కకయుండన్.
వ. అప్పుడు. 256
మ. తనవా రెల్లరు వోవ నొంటిపడి భీతస్వాంతుఁ డై బొక్కమా
టున మో మర్గము దోఁపనున్న తని మండూకాధిపుం జేరి యి
ట్లనుఁ బా మక్కట యేను నాతిదరి దాహం బొంది కూపెట్టగా
నను రప్పింపవు నీవు రాజ్యమదఘూర్ణం బైన చిత్తంబుతోన్. 257
క. ఈజలముపట్టెచూడ మ, హాజగమఁట కప్పప్రువ్వులఁట యందుఁ బ్రజల్
పూజింప వానికెల్లన్, రాజఁట యొకకప్ప యట్టి నగవులు గలవే. 258
వ. అని యిట్లు సాహసంబుతోఁ బలికి యాభయదర్శకంబు మఱియును. 259
క. నీపెరిమెలు నాకిప్పుడు, నూపెనవే నగరిలోను జొచ్చి యనుచు నా

టోపముతో భేకంబును, వాపోవఁగఁ గఱచి చంపి వడిఁ గ్రహియించెన్. 260

వ. కావున. 261

క. బలియుండగు పగతున కెడ, గలిగి చనన్వలయు వాఁడు కార్యముకొఱకై
కలయఁగ వచ్చినఁ జేల్వడి, కలపికొనఁగ వలదు బుద్ధిగలిగినమనుజుల్. 262

క. అని యిట్లు సుమతి యెఱిఁగిం, చినకథ విని చాల సంతసిల్లి యిరువురుం
గొనియాడి రప్పు డాసఖిఁ, గనుఁగొని సుకుమారి కనియెఁ గడు నెయ్యమునన్. 263

క. ఏకాధివాస మైతిం, జేకొను మేఖలకు హితము చెప్పుతలఁపునన్
బోకుము నీ వెన్నఁడు నది, కైకొనదు హితోక్తి తెలియఁగా లేదు మదిన్. 264

క. అపగత వివేకులకు హిత, ముపదేశించుటయు వారి నొందుటయును నీ
తిపరుల కొప్పదు విహగము, కపిసహవాసమునఁ బడిన కాఱియ వచ్చున్. 265

వ. అక్కథ యెట్లనిన. 266

క. కానన మొక్కట బహుఫల, నూనక మొకభ్రమాన నొక్క సూచీముఖమ
న్వారమును దమలోపల, నూనిన నెయ్యమున నుండ నొకనాఁటి నిశిన్. 267

క. మిన్నెల్ల నీలమేఘ, చ్ఛన్నం బై యొక్కవాన సాంద్రజలంబై
మున్ను గురిసి తుది నీదయు, సన్నపుఁ జినుకులును విపినచరబాధలుగాన్. 268

వ. ఎడ తెగక యున్న సమయంబున వానరంబు చెలియగు నగ్గిజిగాఁ డొకనాఁడు. 269

చ. మిడుఁగుఱుఁబుర్వు వెన్ను తగుమృత్తిక పాదున నంటఁజేసి యొ
క్కడనవలోన నిడ్డ నదియిమ్ములఁ గ్రాలెడు రూపరేఖగాఁ
దడియని గూటిలోనఁ బ్రియదారయుఁ దాను నుండి సీతునం
గొడుఁగుర వోయియున్న సఖుఁ గ్రోఁతిఁ గనుంగొని చాలఁ గుందుచున్. 270

వ. నీడద్వారంబునకుం జనుదెంచి యతనితోడ. 271

క. వడఁకెదు గదయ్య వానకు, నుడుకువ లే దయ్యె రాత్రి యుగమునుగాక
న్నఁడు వేగునె యెవ్విధమున, నుడుగు నీబాధ యెట్టు లూరక నిలుతున్. 272

క. ఎడలేదు నిన్ను రమ్మనఁ, గడుసన్నము నాగృహంబు కపివర పెక్కా
డెడిదేమి యిట్టిపుట్టుగు, వడసినపుడ కాదె నాదుపౌరుష మడఁగెన్. 273

ఉ. మచ్చిక రెట్టిగాఁగఁ దనమందిర మొంది యభీష్టవస్తువుల్
నెచ్చెలు లెల్లఁ బొంది సుఖలీలఁ జరింపఁగఁ జేయలేమికిన్
వెచ్చనియూర్పు నించికొని విన్నఁదనంబును బొంది నెవ్వగ
న్వెచ్చినయట్లు సజ్జనుఁడు వేఱొకదుర్దశచేత నొచ్చునే. 274

క. ఓర్వం డెఱుఁగక యుండఁగ, నోర్వం డెఱుఁగంగఁ జూడకుండఁగ నోర్వం
డోర్వఁడు సూడఁగ సుజనుం, డుర్విం దనవారి కైనయొప్పము లెందున్. 275

వ. అని తగుమాటలాడి పెద్దయు వగచి మఱియు నప్పక్షియి ట్లనియె. 276

గీ. కాలఁజేతఁ జేపగావు నీయట్టివాఁ, డకట యుండఁదగిన యాలయంబు
మున్ను జేసికొనని మోసాన నీపాట్లు, పడఁగవలసె నిపుడు నడికిరేయి. 277

క. అని పక్షి హితము చెప్పిన, విని వెంగలి యైనక్రోఁతి వీఁ డిరవున నా
లును దాను నుండి నన్నొక, పిసుఁగుం గాఁ దలఁచి కాఁద్రేలఁ దొడంగెన్. 278

క. తనయింట దివియ యుండఁగ, నను గాయు మనంతు నెగడి నాతోఁ గొఱమా
లినమాటల నిసుమంతయుఁ, గొనకుండఁగ నాడె నిట్టికుటిలుఁడు కలఁడే. 279

చ. తన కఁటె యిల్లు గల్గె నఁటె తా దొర నాకఁటె యిల్లు లేదు! న
స్వనఁ గడుం గ్రొవ్వె నీపులుఁగు పుచ్చెద దీనిమదం బటంచుఁ బె
ళ్ళునఁ దరుశాఖ విర్చి కపియచ్చటి చేరువఁ బల్వలోదకం
బునఁ బడవైచె నంత వెఱపుట్టి ఖగాంగన గూయుచుండఁగన్. 280

వ. అప్పుడు. 281

క. తడిసినరెఱకలు నీళ్ళం, బడి బెగడిన మనసు గలుగు ప్రాణేశ్వరి న
య్యెడ నుడిపితెచ్చి యొండొక, యెడకుం గొని యేగి పక్షి యిమ్ముల నుండెన్.

క. కావున వివేకహీనుల, క్రోవం బోవలదు వారితోడి చెలిమి దా
నేవెంటనైన నాపద, గావింపకపోదు సుమతికలితుల కైనన్. 283

క. ధర దుష్టసఖులగుణములు. వెరవున నేమేని జేయవేచుట తప్పు
ల్పరిగొలుపుట మర్మాంతర, పరిహాసము సేయుచునికి పంకజవదనా. 284

వ. అని సుకుమారి యెఱింగించిన కథ యిరువురుం గొనియాడి రప్పాడుమకరం
దిక యి ట్లనియె. 285

క. ఇమ్మగఁ జెలిమి యొనర్చినఁ, గుమ్మరి పుర్వాల విధంబు కుజనులు చూడన్
సొమ్మిత్తురు తుదిముట్టినఁ, దమ్మిత్తురు నీతిపరులు తగుమిత్త్రులకున్. 286

వ. అనిమఱియు ని ట్లనియె. 287

గీ. బుద్ధిమాలినకపి యొకభూమిపాలుఁ
జంపె హితుఁడయ్యు; నొకదొంగ శత్రుఁడయ్యు
విప్రు నొక్కని గాచె వివేకి యగుట
సుమతిపగ మేలు విమతి నెయ్యమున కంటె. 288

వ. అది యె ట్లనిన. 289

క. మంథరపురిం గాంతాజన, కంధర్పుండు గలండు రాజు ఖగవృత్తిసమా
ఖ్యుం డనరి బుద్ధిమంతులఁ, జెందఁడు సాక్షరుఁడు గాఁడు శిశుకాలమునన్. 290

క. గర్వోద్ధతచాపలమున, దుర్వర్తనుఁ డైన నృపసుతునిచే నిడుమల్
సర్వము గని తన్మంత్రులు, దుర్వారాసహ్యబహుల దుఃఖాన్వితులై. 291

వ. ఆత్మగతంబున. 292

సీ. అక్షరజ్ఞుఁడు గానియతనికి శాస్త్రపురాణాగమాదులు రావు పొరఁగ
గ్రంథాధిగమశక్తి గలుగక శుద్ధవివేకంబులేదు వివేకశుద్ధి
కలుగక కర్తవ్యకర్మ మెఱుంగఁడు కర్తవ్య మెరుఁగక కడఁగి చేయు
క్రియల నీఁగఁగరానికిల్బిషంబులఁబొందుఁ బాపుండు నరకకూపమునఁ గ్రుళ్ళు

గీ. నరకవాసి వేదనరుఁ డగుఁ జేవఁడై, కడుపుకొఱకుఁ బాతకములు చేసి
రౌరవమునఁగూలు గ్రమ్మఱ నట్లు యా, పవలకెల్లఁ గుదురు చదువు లేమి. 293

వ. అని చింతించుచుండ నక్కాలంబున. 294

సీ. ఎలుకవేఁటలపేర నేగి పట్టణముబోఁ బ్రజలయిండులు కూలఁద్రవ్వఁబంపుఁ
జెలఁగి డేగలకుఁ దొంపల నేయఁబోయి ద్రాక్షామంటపంబులు గానిసేయుఁ
గోడిపోరులపేర వాడలఁ దిరుగుచుఁ బొడఁగన్నకడవలఁ బొలియవైచు
వేఁటకుక్కలఁదెచ్చి విడిచి మందలలోని మేఁకల కుసికొల్పి మెచ్చి యార్చుఁ

గీ. గాలకింకరులట్టి కింకరులతోడఁ, గూడి రాఁగూడి ప్రొద్దునఁ గుడుపుదొరఁగి
వెడఁగుఁదనము బ్రల్లదమును వేనవేలు, మదముతోఁ జేయుచునుఁరాకుమారుఁడిట్లు.

క. ఊరులను బోనులు గూళ్ళను, బరుసని చెద్దములు గాలిపడగలు బొరిఁగిం
కరులం బొడిపించెడి యా, సరభసములు దక్క నొండు సైఁప వతనికిన్. 296

క. ఆనరపతియనుపుగ నొక, వానరపోతంబుఁ దెచ్చి వాత్సల్యముతోఁ
దానిఁ బెనిచి యాయుధవి, ద్యానిపుణతఁ బొందఁజేసి యదివర్ధిలుడున్. 297

క. కంచుకము దొడిగి కుండల, చంచత్కటకాతివేషచయమిడి శితఖ
డ్గాంచితరూపముతోఁ దన, కంచుకియై యుండఁబనిచెఁ గదలక యెపుడున్. 298

సీ. ఆరాజు మందిరో ద్యానంబునకు నేగి యొకనాఁడు తాను బయోజముఖులుఁ
వడవుగాఁ గ్రీడించి యొడలు నిద్రాలసం బగుటయునందఱు నచట నచట
వసియింపుఁ దనిపంది వనచర మొక్కఁడు తోడరా దట్టంపునీడ నిలిచి
పరిమళమృదుసిత పవనంబు సెలనైన గురి వెంపనందిరి గుజ్జసెజ్జ

గీ. సుప్తుఁ డగుచుండి వానరుఁ జూచి నన్ను
డాయవచ్చిన జీవుల వేయు ఖడ్గ
ధారఁ దునియంగ ననిచెప్పి కూరె నిద్రఁ
గపియుఁ బనిపూనిభూపతిఁ గాచియుండె. 299

వ. ఆసమయంబున. 300

మ. సుమనోదామము రాజుకంధరమునన్ శోభిల్లు నత్తావికై
భ్రమరం బొక్కటిమూఁగ దానిఁగని కోపవ్యగ్రమై క్రోఁతి ఖ
డ్గమునన్వేసినఁ దేఁటితోన ధరణీకాంతావతంసంబుకం
ఠము రెండయ్యె వినీతుఁ డైన పతిచేష్టల్ చేటు దేకుండునే. 301

వ. వివేకి యైన చోరుండు శత్రుం డైన విప్రుం గాచినవిధంబె ట్లనిన. 302

గీ. నందినీనామనగరంబునందుఁ గలఁడు
బంధుకుం డనియెడునొక బ్రాహ్మణుండు
ధనికుఁ డఁట తొల్లి యవిలంఘ్యదైవఘటనఁ
ఖిన్నులై పుత్రులుండంగఁ బేదవడియె. 303

వ. అప్పుడు. 304

మ కటిబద్ధాంబరఖండమృత్పటలికాక్రాంతస్తనోపాంతికన్
జటిలాపింగళకేశభారఁ బ్రణితోష్ఠద్వంద్వ దీనాననన్
కటకస్థానపరీతరజ్జువలయం గాత్రస్తమాలీన ను
త్కట బాష్పాత్ముఁడుచూచె బంధుకుఁడు దుఃఖవ్యూహినింగేహినిన్. 305

వ. అట్లు చూచుచు నాత్మగతంబున. 306

మ బలవద్దైన్యము వక్త్రగహ్వరముగాఁ బల్పోట్లఁ గొన్నట్టియ
ప్పులు మైచాఁలుగాఁగ బాలరుదితం బుల్కోగ్రగుటల్గాఁగ దు
ర్నిలయారణ్యములో భయప్రకరమూర్తి క్రూరమై యుండఁగాఁ
దలమే వెల్వడఁజేయ లావుకలిమిన్ దారిద్ర్యశార్దూలమున్. 307

ఉ. ఐనను దీనిఁ బాపఁదగు యత్నము చేసెదఁగాక చిత్రవ
ర్ణీనగరంబులో గుణగరిష్ఠుఁడుఁ బూర్ణధనుండునై మహీ
యానుజుఁ డున్నవాఁడు విపులాఖ్యుఁడు వానికి సొమ్ముగల్గఁగా
నే నిటు లీదనైనవిధ మిచ్చనెఱింగిన వాఁడు కుందఁడే. 308

వ. అతం డొసంగు కనకము గొనివచ్చి యిచటంగగ్నకుండ నయ్యెడ. 309

సీ. ఈలోక మింతయు నాలుగుపాళు లిందొకటభిక్షుకులు సోమకులు నొక్క-
పాలు సేవావృత్తి బ్రదికెడువారు విద్యోపజీవికులును నొక్కపాలు
వ్యవహారమాడెడువారుఁ దస్కరులును నొకపాలు కర్షకు లొక్కపాలు
మొదలిపాళ్ళు మూఁడుఁ బిదపటిపాలిన యనవరతంబును నపహరించు

గీ. నపహరించియు నంతంత కవి నశించు, నపహృతం బయ్యు నదివృద్ధినందుచుండుఁ
గాన నెగురాజు గలిగినఁ గరిసనంపు, జీవనముఁ బోల దొండొకజీవనంబు. 310

క. అని తలఁచి కపలి కతిపయ, దినముల ననుజపురి చేరి తెరువున దస్సెన్
దనువు ముదు జేవ దైయె నలి, గినమానముకంటె మిగులఁ గృశమై యుండన్. 311

మ. అనుజాగారముఁ జేరవచ్చిన నతం డల్లంతఁ దా నగ్రజుం
గని సందేహము వొందియున్ గమనరేఖామాత్ర శోధించి క
న్గొని కన్నీరునఁ బాపము ల్గడిగి సమ్మోదమ్ముతో నెత్తి దీ
వన దగ్గుత్తిక డింప నాతఁ డదిమె న్వక్షంబుతోఁ దమ్మునిన్. 312

వ. తదనంతరంబున. 313

క. విపులుం డగ్రజునకుఁ దగు, నుపచారంబులు ప్రమోద ముత్కటముగ ని
క్కపుభక్తిఁ జలిపి యాతఁడు, విపన్నుఁ డగు టతనిచేత విని దుఃఖితుఁ డై 314

వ. నిజపుత్రకళత్రసహితంబుగా నాతని నిష్టదేవతాశీర్విశేషంబున నారాధించుచుండ నొక్కమాసంబు చన బంధుకంటకు తమ్మునితో నొకనాఁటిరాత్రి యెల్లి యవశ్యంబును దనకుఁ బయనంబు సేయవలయు నని నిర్బంధించి పలికిన నర్ధరాత్రసమయంబున నవ్విపులుండు దనయంగణంబున గతపరిసాంద్రమాధవీలతాచ్ఛన్నం బగుచూతకుంజంబుక్రిందికిం బూర్వజుం దోడ్కొని యేఁగి వేకువన యతనిపయనం బగుటఁ దన్నిమిత్తంబు లగు మాటలాడి. 315

క. కొనఁబోవరాదు తెరువునఁ, గనకము తెక్కలిఘనంబు కాకున్నను మో
వనురాదు పెద్దహేమం, బని యన్నకుఁ దెలియఁ జెప్పి యకుటిలమతియై. 316

వ. అనేకసహస్రసహస్రమూల్యం బగునొక్కమాణిక్యం బతనికి మ్రింగ నిచ్చి. మీరు ప్రభాతకాలంబున జీర్ణమలినాంబరంబులు ధరియించి యరుగునది యని చెప్పి యిరువురు శయనస్థానంబుల కరుగుటయు. 317

క. వారలపలుకులుఁ దద్వా, చారంబులుఁ దెలిసి నెఱిఁగి ప్రసుపహృ[illegible]యుఁడై
చోరుం డొకఁడుం దచ్చటి, భూరుహమునుండి వాఁడు పోయినవెనుకన్. 318.

ఉ. కన్నము వెట్టఁ [illegible] నొకకించముఁ జేయుఁ గాక య[illegible] నా

సన్నిలువం బ్రమాద మిది చాలఁగ లాభము చేరె నాకు నే
నిన్నశివుచ్చి వేగుతఱి నిప్పటివిప్రుని గూడి పోవుచుం
గన్నపువేఁట మాని మణిఁ గైకొని ధన్యుండనై చరించెదన్. 319

వ. అని నిశ్చయించి యచ్చటువాసి పోయి ప్రభాతం బగుటయు. 320

గీ. పయనమై పోవు బ్రాహ్మణు పజ్జఁ దగిలి, సాధువోలె నాతనితోడ సముచితంపు
భాషలాడుచుఁ దన చేయు పనికి ననువు, తలఁచికొను జోరకుండను దనమనమున.

క. నడుమ నలవడదు ముంపటి, యడవిం దెగఁ జూతు విప్రునని తలఁచుచు న
య్యడవిఁ దరిసి యరుగఁగ న, క్కడఁ జెక్కలికాఁడు వచ్చి కడురౌద్రమునన్.

క. ఇరువురఁ గిట్టియుఁ గొట్టియుఁ, బరిభవములు వెట్టఁ జేపసన్నలమునుచున్
గరుణముగఁ బలుకఁగాఁ గృప, యొరగినచిత్తముల వార లొండొరుతోడన్. 323

క, ఈ యొడలెల్ల కీళ్లొకలు, వేయైనను దగవు కపటవేషము లివియీ
మాయలకు మనకు లేదయు, పాయము చీరుపము వీరిఁబట్టి యుపరమల్. 324

వ. అనుచుండ నందులో ముఖ్యులగువారు. 325

గీ వ్రత్త మొకనికడఁపు బ్రయ్యాంగ నందులోఁ, బనిఁడి లేక యున్నఁ బనుని ప్రాగికి
యరుగనిత్త ముండిన క్లైన నితరుఁ, వ్రత్త మిదియె కార్యవృత్తమనుచు. 326

వ. నిశ్చయించి తమ యిరువురిలోపల నొకని వధియింప నుద్యుక్తు లగుటయు నం
జోరుండాత్మగతంబున. 327

క. ఏనేమి తలఁచి వచ్చితిఁ, దానేమి తలంచె నిచట దైవంబవ్వు
తానొక్కటి తలఁపఁగ విధి, తానొక్కటి తలఁచు ననుట తథ్యం బరెస్సన్ 328

క. హానుఁడు బ్రాహ్మణుం డని, భావింప కకారణముగఁ బాపాత్ముఁడనై
యీవిప్రుఁ జంపఁ దలఁచితి, నావిధి యిట్లుంప నట్లు నాకీలున్న్. 329

ఉ. ఒప్పమి నేయఁడేనిఁ దగు సత్తముఁడం జెడఁ జేని నేరిచిం
దప్పెవరింపఁ గేని సతీధార్మికుఁ జేని దురాత్ములైనవా
రిప్పరపానతింగమున కాఱడి యెగ్గొనరింపఁ జూచినం
దప్పని ఉటువారలకు దైవము కన్నులు పుట్టుఁజీకులే

గీ ఇతనికడఁపు బ్రచ్చి యిం దిప్డు రత్నంబుఁ, గాంచి చేరఁ బనిమిక్కడపు బ్రత్తు
రరక చంపఁబోదు రూరక విడువరు, కడపు బ్రచ్చు టెట్లు గట్టి తనకు. 331

వ. అయిన ను. 332

క. లేనికడుపు మనన్న బ్రొచ్చిన, గనకము లేక నన్ను నలిగిన గాచెడి నట్లుం

నను విడువ రింక బహుంచిం, తనముల బని యేల కాచెపం గాకితసిన్. 333

వ. అట్లుంగాక. 334

క. క్షీణకరుణచే బ్రాహ్మణు, బ్రాణముఁగొనఁ దలఁచినట్టిపాపము మగుడం
బ్రాణింబుఁ గాచి యతనకిఁ, బ్రాణం బీకున్న నెట్లు పాయఁగ నేర్చున్. 335

వ. అని కృతనిశ్చయుండై. 336

క. తనకడుపు మున్న వచ్చ్చిం, డనుటయు నటుఁజేసి వార లందేమి యుఁ గా
ననివారై యీతని వ్రచ్చిన యట్టుల కాదె యేల చెరఁటిగఁ జంపన్. 337

వ. అనుచు నవ్విప్రు బంధముక్తునిం జేసి నిజేచ్ఛం జనుమనుటయు 338

క. క్రూరులచే విడివడి సుత, దారాదులఁ గలసి యతఁడు ధన్యుం డయ్యెం
జోరుఁడు వివేకమానస, చోరుఁడు నాకమున కరిగి సుఖియై యుండెన్. 339

క. అవివేకచరిత మట్టిది, సవివేకచరిత్ర మిట్టిచందం బగుటన్.
సవివేక హీను సంగతిఁ, దవులఁగవల దాపదలకుఁ దప్పఁ దలఁచిన్. 340

వ. అని మకరందిక యెఱింగించిన కథఁ గొనియాడి రిట్లు సుఖగోష్ఠి యోగించి య
మ్మువ్వురు సముచితవ్యాపారంబులకుం జనిరంత నిక్కడ. 341

శా. దేవీరత్నము కిన్కతోఁ జనిన ధాత్రీనాథుఁ డుల్లంబులో
నావిర్భూతమనోజతాపపహితుం డయ్యెం బరిహాసభా
షావిన్యాసముచే దినంబు గడపం జారాయణుం డేగి ని
ద్రావాసంబు భజించె రాజు కృతసంధ్యాముఖ్యకర్తవ్యుఁడై. 342

ఉ. అచ్చటనుండి నేర్పుగలయట్టి యనుంగులయైన యింతులం
బుచ్చిన రాక దేవి తనబోఁటికిఁ జెల్లమిగాఁగఁ జిల్చినన్
వెచ్చని యూర్పు నించుచును వేదనఁ బొందుచుఁ గన్నుమోడ్చుచు
న్వెచ్చుచు సజ్జపైఁ దనువు వెమ్మగ వేఁచుచు నీల్గి లేచుచున్. 343

సీ. ఉండె నంతకుమున్న యుర్వీశతిలకుపై దేవి తప్పులు వెట్టి పోవుటయును
రాత్రి దా సజ్జకు రాకుండుటయును జెప్పినఁ గళావతి నతి ప్రీతితోడఁ
బసదనంబునఁ దన్పి భాగురాయణుఁడు లాటేశ్వరుపుత్రిక నెనక మెసఁగఁ
గైసేయఁబనిచి యక్కన్యాశిరోమణి నటకుఁ దోడ్కొనియేగునట్లు చేసి

గీ. వలయు బుద్ధులు చెప్పిన నెలమి నదియు
నీమృగాంకావలియు మున్న యెఱిఁగికొనిన
నెయ్యములకల్మి నొర్త్తోర్తు దియ్యమెక్కఁ

గూఢికొని రహస్యక్రియాకుశలు లగుదు. 345

ఉ. వర్జితలోభుఁ డాదిసచివప్రభుపాత్రుఁడు సత్వదాస్యతా
నిర్జితసూర్యసూనుఁడు మనీషిజనస్తుతధర్మవర్తనుం
డూర్జితసంపదాఢ్యుఁడు పయోనిధిసప్తకబంధుకీర్తి కిం
గర్జితదానివృష్టి కవిగాయకపోషకవృష్టి యిమ్మహిన్. 346

క. ఆజన్మవదాన్యుఁడు బహు, రాజసభావినుతకీర్తి రమణీరమణాం
భోజప్రధానకాంతి, భ్రాజితమృదుమధురకావ్యపరిణతుఁ డెంగున్. 347

మాలిని—సరససుకవిగోష్ఠీసంభవానందచేత
స్సరసిజుఁడు కళావిజ్ఞాతసంగీతవిద్యా
భిరతుఁడు ధృతి విద్యా భీమనామాత్యపుణ్యో
దరశరనిధిసంభూతప్రపూర్ణేందుఁ డుర్విన్.

గద్య. ఇది సకలసుకవిజనవిధేయ మంచననామధేయప్రణీతం బైన కేయూరబాహుచరిత్రమునందుఁ దృతీయాశ్వాసము.



శ్రీరస్తు.

కేయూరబాహుచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీవనితావాణీసత, తావాసితకృతవిలోచనాననపద్మం
డావిష్కృతసుస్థిరధ, ర్మావర్తనుఁ డెలమి గుండనామాత్యుఁ డిలన్

వ. భాగురాయణుండు మఱియునుం దనలోఁగిటనుండి నగరిలోపలి కరుగు రాజమంది
రోద్యానంబుచక్కటి కట మున్న యాయతంబు సేసిన దృష్టితెరువు గలుగుట నం
దుఁ బ్రవేశించి వసుధావల్లభు శయనగృహస్తంభకుడ్యంబులలోపల బయలైన యం
త్రవిశేషంబులం గలయది యగుటయు నందలి యంత్రకీలంబులు దొలంగించు కది
యించువెరవును నన్నికేతనంబున ప్రవేశనిర్గమస్థానంబులను నందు సంచరించువి
ధంబులును నంతకుమున్న మంత్రిముఖ్యునిచేత విన్నదియగుటం గళావతి తాను
ను నక్కన్యకారత్నంబును నయ్యంత్రంబున నక్కుడ్యంబులోపలసొచ్చి యొకస్తం
భంబునొద్దకుం జని యది కేయూరబాహుమహీశ్వరు నిద్రాగారం బగుటయు
నందు నిద్రించినవాఁ డతం డగుటయుఁ జెప్పి యేను నిన్ను స్తంభంబు పార్శ్వంబు
వెలువరింప వెడలిపోయి యిన్నిలయంబులోపల నానరేంద్రమన్మథుండు మేలుకొ
నునంతకు ననతిదూరంబున నుండి యతఁడు బోధంబుఁ బొంది నిన్ను నవలోకింప భ
వదభీష్టంబు సిద్ధించుకొఱకు నీమనంబున నతనిం బ్రసవశరాసనుంగాఁ దలంచి నిన్ను
రతీదేవిగా నిరూపించుకొని యఱుతనున్న యుత్తారహారంబు నమస్కృతవచనపూర్వ
కంబుగాఁ దత్కంఠంబునం బెట్టి కరగ్రహణంబు సేయ నర్థించెనేనియు నీవు రత్న
సుందరికి వెఱతు నని పలికి తప్పించుకొని యతిత్వరితగతి నేతెంచి యిచ్చటు సొ
చ్చునది యని తెలియ నెఱింగించి యాసవనాభ్యంతరంబునం బొందునట్లుగా
వెలువరించిన. 2

గీ. మెలపుమై నాతితోఁ బొలయలుక గూరి, కను మొఱఁగివచ్చి నిద్ర యేకతమ చేయు
చున్న ప్రద్యుమ్నుచాడ్పున నొప్పువాని, సుప్తుఁ గేయూరబాహుని జూచెఁ గన్య. 3

చ. వినుకలిమున్న గీల్కొనినవేడుక చూపులకర్థి చేయఁగాఁ
గనుఁగొని యన్నరేంద్రవరకన్యక నిద్రితుఁ డైన భూపతిం
గనుఁగవ ఱెప్ప వెట్టసవికాసము నెక్కొనువేడ్కతోడ నె

మ్మసమునఁ జోష్యముం బొపల మన్మథుఁ డుద్ధతిఁ జాప మెక్కిడన్. 4

ఉ. ఆరమణీలలామహృదయంబున నాడటలంతకంతకుం
చేరఁగ నింపు సంతసముఁ బెంపువహింపఁగ నెప్పు వెట్టఁగా
నేరుపు లేక వేడుకలు నిట్టలద్రోసెడువాలుఁగన్నుల
న్వారణలేక క్రోలె జనవల్లభసుందరు మేనిచెల్వమున్. 5

వ. అట్లు చూచుచు నాత్మగతంబున. 6

సీ. ఈ నెఱప్రసాదనిష్ప్రయించుక చూచిన నొప్పారు కన్ను లెట్లుండునొక్కొ
యీబాహు లుల్లార్చి యెత్తి నటించిన నలిక మేసొబగునఁ బొలుచునొక్కొ
యీముఖాంబుజమున నెలనవ్వు మొలచిన నయనాధరం బెంత యమరునొక్కొ
యీవాక్కు తెఱచి యేమేనియుఁ బలికిన మృదుభాషలెట్టివై మెఱయునొక్కొ
గీ. యనుచు నరనాథపుత్రిక మనములోన,
మదనవికృతు లంతంతకు నుదిలకొనఁగ
వేడుకలు మెచ్చులును జోడుగూడిపొదల
ధరణినాయకు చెలువంబుఁ దగిలిపొగడె. 7

వ. మఱియును. 8

సీ. పూర్ణలలాటసముల్లాసవదనంబు నానసాంబుజముతో నంటఁ జేయ
సామజకుంభసంస్ఫాలనకర్కశహస్తంబు చన్నుల నంటుకొనఁగ
జ్యాకిణవ్యాయితచారుబాహులు కాంతు లెట్టిగా గళమునఁ జుట్టుకొనఁగ
రాజ్యలక్ష్మీమందిరప్రాంగణం బైన వక్షస్థలంబున వ్రాలి సోగియ
గీ. నప్పళించుఁ దివురు నట్టాడు మదిలోన, మానమూఁది తన్నుఁ దాన మగుడఁ
దిగుచు రాజకన్య జగదీశసుందరుం, జూచి చూచి మదనుఁ జేఁచి యలఁప. 9

వ. తదనంతరంబ. 10

చ. ధరణితలేశ్వరుండు వెడతాల్చిన నిద్రఁ దొఱంగి కన్నుదో
యరవిరియంగ లాటవసుధాధిపపుత్రికఁ జూచి రత్నసుం
దరి చనుదెంచెఁగాఁ దలఁచి తప్పక కన్గొని కాకయున్న న
చ్చెరువును సందియంబుఁ దనచిత్తములోపల సందడింపఁగన్. 11

చ. ప్రకటితదేహదీప్తులు విభాసితభూషణవత్త దీధితి
ప్రకరముమీఁదఁ గన్నెగసి పార్శ్వములం బచరించి చుట్టుఁ బ
ర్వికొనఁగ వెల్గుచుండుఁ బరివేషములోపల నొప్పు చంద్రరే

ఖను సరియైన లాటనృపకన్యకఁ గాంచె విభుండు భ్రాంతితోన్. 12
ఉ. చూపులు మేన సంతటను సోఁకినచోటన నిల్చెఁ జెల్వపుం
దీపులు గ్రోలఁ గోరికలు దీటిన వీనులు మంజుకోమలా
లాపరసామృతంబును దలంబుగ నింపుల కాససేయ న
భ్భూపతి లాటభూమిపతిపుత్రిక యొప్పునఁ జిక్కెఁ దద్దయున్. 13
క. సిగుడుచు మగుడుచు నుండెను, మగువమెఱుఁగుఁ జూపుగములు మగుడక పటలం
బుగ నంటు విభుని చూడ్కుల, తగులున నొండొరులమీఁద దలముగఁ బర్వెన్ 14
వ. ఆసమయంబున 15
చ. అసదృశతారమౌక్తిక సమంజసనాయకరత్నమై సమం
జసరుచిపుంజమై తనకుచంబులమీఁద వెలుంగు హారముం
బిసరుహహస్త పుచ్చుకొని పెట్టెఁ బ్రియంబునఁ జేరితే నమః
ప్రసవశరాసనాయ యని పల్కుచు భూపతి కంధరంబునన్. 16
వ. అప్పుడు. 17
మ. కరమూలంబున మించుఁ బొంచులిడి కాంత్యుగ్రోలుఁ గప్పారు ముం
గురు లర్థిం గబళించు హాతెరమెఱుంగు ల్దొడ్డలాడుం బయో
ధరకుంభంబుల నెక్కుఁ డిగ్గు మెలుపొంప న్నీవికల్గుం దలో
దరి నాభీనవకీర్ణికం బోలుచు నద్ధాత్రీశుచూడ్కు ల్వెసన్. 18
చ. ఎలుఁగు వినంగ నుబ్బి కమలేక్షణచేతులసొంపుగాంచి స
ల్లలితశుభాంగకంబుల విలాసము లాదట వోవఁ గ్రోలి దే
హలతికగంధమూని యిటులన్నియుఁ బండువు సేసె నింద్రియం
బు లొకఁడుఁ దక్కకుండ మదిభూపతిఁ గేకట వొందుచుండఁగన్. 19
క. ఆసమయంబునఁ బుష్పశ, రాసనుచే నలసి తగవు నవుల జరపుచున్
దాసజ్జ డిగ్గి ధైర్యం, బ్యాసంగం బెడలి నృపతి యతివఁ దరియుమున్. 20
ఉ. ఎవ్వరిదాన వీవు హరిణేక్షణ యెయ్యది నీకుఁ బేరు ని
న్నెవ్వతె తెచ్చెఁ జెప్పు మిది యేర్పడ బంటుగ నన్ను నేలు పం
చప్రసుధేశ్వరుం డతివహస్తము పట్టిన పట్టిధైర్యమున్
ద్రవ్వెడు కన్నులం గొని యదల్చి వదల్చె గరంబు చయ్యనన్. 21
వ. ఆలోన మఱియును. 22
గీ. కన్నసుందరి వోడుదు రాజ నీవు, వలదు మాపొత్తు నిట్టికు తొలఁగు మనుచుఁ

గింబ మదనోచ్చి జంత్రంబుఁ గదియఁ దిగిచి, యబ్జవదన యదృశ్యమై నట్లు వోయె.

క. అప్పుడు నరపతి యిప్పటి, యప్పడఁతుక యెందువోయె నాశ్చర్యం బీ
చొప్పకలయొ నిజమొ యనుచు, లెప్పంబయ్యెను మదను శిలీముఖములకున్. 24

వ. అంత. 25

సీ. లెక్కింపఁ జుక్కలై చుక్కలాకసమునఁ బ్రోఁత ముత్తియములపగిది నుండ
నొదవెడు కెంజాయ నుదయాచలము మీఁద మాణిక్యవేదితో మచ్చరింప
నాకాశనదిక్రేవ నమృతభానుఁడు మేని మించుఁ గోల్పడి ముదియించఁ బోలఁ
జలిగాలి సోఁకునఁ దెలిసి కొండొకవడి కవలెల్ల జక్కవ కవలఁ బెరయ

గీ. వెలరువాఱుచు గృహదీపవితతియొప్ప
విరులపై నళులు గోరంటవిరుల దొరయ
నలినములు కుముదముల నవ్వ నలుదెసలను
జాలఁబెరయంగఁ బ్రత్యూషవేళ యయ్యె 26

చ. జలజవనంబుకూర్మిచెలి జక్కవదోలముపంబు నిక్కు చు
క్కల పయిదాడికాఁడు త్రిజగంబులమ్రొక్కులయిక్కు వేసము
ల్మొలచినపాఁదు యోగులకు మోక్షమునాకిలి ప్రాణికోటికి
న్వెలుఁగన నొప్పు నవ్వెలుఁగు వేగమ తూర్పునఁ దోఁచె నత్తఱిన్. 27

వ. త్వరితకృతప్రాత రుచితవర్తనుండై యేకతంబ యుండి. 27

క. భయభక్తి సమేతంబుగ, జయశబ్దము మున్నుగాఁగఁ జనుదెంచినయా
ప్రియసఖుఁ డగుచారాయణు, నయనములారంగఁ జూచి నరపతి పలికెన్. 28

క. ఈరేయి వేగుఁబోకటఁ, జారాయణ యేమిచెప్ప జనులెన్నఁడు నె
వ్వారును నెచ్చటఁగానఁగ, నేరని చోద్యంబు గంటి నిక్కము వినుమా. 29

సీ. చైతన్య మొందిన చక్కనిచిత్రంబు చిఱునవ్వుమరగిన చిగురుబొమ్మ
నడుపాడనేర్చిన నవకంపు నునుతీఁగ మురిపెంబుఁ బూనిన విరులయెత్తు
వంకవాయఁగఁబెట్టి వచ్చినక్రొన్నెల పలుకభ్యసించిన పసిఁడి ప్రతిమ
నిలుకడ వడసిన తొలుకారు మెఱుఁ గర్థిఁ గైసేసి తోఁచిన కామునలుఁగు

గీ. నాఁగ నభిరామ మగు నెలనాఁగ యొకతె, మానవాంగనా సదృశంబు గాని రూపు
మహిమ గలయది నాసుప్తి మందిరమున, కేకతమ వచ్చి యుండఁగ నేను గంటి 30

క. తరుణప్రవాళ రుచిరా, ధర నవమాణిక్యపాదతల పద్మలస
చ్చరణనఖ నీరుకిచయ, స్ఫురదంఘ్రి కడునొప్పు దత్ప్రపదికవోలెన్. 31

చ. మెలపున దాఁటియాడు మగమీలవిలాసము దోలి వ్రాలి కం
దలపుచాయ మీఁటి వెలిదామరఱేకులతెంపు నవ్వుచుం
గలువలకాంతి గైకొనక కాఱుమెఱుంగులఁబోలి నేత్రము
ల్చెలువపు నొప్పు ముత్తియపుఁజిప్పలపాటికి నంతపెద్దలై. 32

క. కమలానన కన్నులు ని, క్కముగను దొనలోనఁ బొలుచు కాముని శితబా
ణములగు నట్లా కర్ణాం, తములును భ్రూచాపసంశ్రితంబులు నగుటన్. 33

ఉ. ఇంచుక నాపయిం బొలసె నిందుకరావళి ముంచితెచ్చి పై
నించినపోల్కిఁ బువ్వువల పైచిన చాడ్పునఁ గల్వవంత సా
రించిన లీలఁ దమ్మివిరి ద్రిప్పినభంగి మెఱుంగుఁదీఁగె గ
ప్పించినమాడ్కి వాలుజళిపించినకైవడి నింతినేత్రముల్. 34

వ. ఆసమయంబున శయనతలంబున నాసీనుం డైన నన్నుఁ గదియఁ జనుదెంచి. 35

చ. జలరుహగంధి తాను నవచారుసుధారస మగ్గి నాదువీ
నులఁ జిలికించుచుం దనయనుంగుపమీఁద వెలుంగు నొక్క యు
జ్జ్వలతరహారవల్లి గరువంబున నామెడఁ జేరి పెట్టెఁ గో
మలకరపల్లవద్యుతిసమాజము మత్తనువెల్లఁ బర్వఁ గన్. 36

వ. అయ్యవసరంబున. 37

చ. తను నెఱుఁగం దలంచి ప్రమదంబునఁ బాణిసరోరుహంబు వ
ట్టినఁ గని రత్నసుందరికి డెందములో వెఱతెంచుఁ గోమల
ధ్వని ననుఁ బల్కి కన్నుల నపల్చుచు నాదుమనంబులోనఁ గ్ర
క్కునఁ దనహస్తముం దిగిచికొం చరిగెన్ లలితాంగి మెల్పునన్. 38

క. అత్తఱి వెనువెనుకన చన, నత్తరుణి యదృశ్య యయ్యె నచ్చెరువువయ
స్యోత్తమ యప్పటి నుండియుఁ, జిత్తంబున సందియంపుఁజీఁకటిఁ బడితిన్. 39

చ. కల యగునొక్కొ యొండె కల గాదిది నిక్కమ యొక్కొ నిక్కముం
గలయును బొత్తునం గలయఁ గ్రాఁగిన చందమొకో నిజంబు గాఁ
గల యగునేని నున్నదిదె కంఠము హారము నిక్కమైన న
క్కలికికి వెడందవాలుఁదెలిగన్నులసుందరి యేది ముందఱన్. 40

వ. అని యిట్లు మదనవికారభ్రాంతిపూర్ణస్వాంతుం డైన మేదినీకాంతుం గనుంగొని
సంతసిలుచు రత్నసుందరీసౌభాగ్యగర్వాపహరణక్రియాచింతైకపరాయణుం డగు
నాచారాయణుం డాత్మగతంబున. 41

క. కానిమ్ము రత్నసుందరి, పై నిలిచినమనము కొంత పాఁతు గవలె నిం
కీనరనాథుని నొండొక, మానిని దెస నెట్టు లైన మరగ ఘటింతున్. 42
వ. అని తలంచుచు నతనితో ని ట్లనియె. 43
మ. జగతీనాయక యింత యేమిటికి నీసౌందర్యజాలంబునన్
దగులంబడ్డది దేవకాంత యయినన్ ధైర్యంబు పొం దేది లో
మగుడన్ వచ్చుట కేమిసందియము నామాట ల్మది న్నమ్ము మా
మగువం జూపెద నీకుఁ దత్సులభసంబంధంబు సంధించెదన్. 44
వ. అని యి ట్లచ్చట నవ్విధంబునఁ జెల్లుచుండ నావల రత్నసుందరి మేఘులకుం బ్రి
యంబు సేయుకొఱకు రాజు చారాయణద్వితీయుం డై యునికి విని యావిదూషకు
మీఁదియలుక నటుపోవక సపరివార యై నిజనివాసంబున నిలచె నిట నద్దేవి యా
గ్రహంబ యనుగ్రహంబుగా సంతసిలుచు భూవల్లభుండు దానును సఖుండును మం
దిరారామంబునకుం జనియె నటమున్న వసంతాగమసమయం బగుటయు. 45
క. ఎడలెంగారాకులకై, వడియై నూనములు పల్లవముల విధంబై
యడరెను రాగముపడతుల, యెడఁలులు లతలఁ బరిఢించు టుచితమె యనఁగన్.
చ. వననివహంబు లెల్ల మృదువల్లుల నామృదువల్లులెల్ల లేఁ
గొనలఁ దనర్చు లేఁగొనలు గుత్తుల గుత్తులలోఁ జిగుళ్ళు పెం
పొనరుఁ జిగుళ్లఁ గ్రొవ్విరులు పొందగుఁ గ్రొవ్విరు లెల్లఁ దేఁటులన్
మునుకొను తేఁటులెల్ల నునుమ్రోతల నెంతయు నొప్పె నామనిన్. 47
సీ. మృదువేఁడికంటెక్రొ వ్వడుపంగఁ జాలిన కందర్పు మాఱటబోంది యనఁగ
నెలనీఁగె లనియెడు నెలనాఁగలకుఁ బ్రీతి నర్తనంబులు నూపు నటుఁ డనంగఁ
గళికల పరువంపుఁ గన్నెఱికంబులు వెరవుతో నెడలించు విటుఁ డనంగ
వనమునఁ గ్రీడించు వల్లభారమణుల సురతాంతమునఁ గోరు సుదటియనఁగ
గీ. ఆమనికిఁ బ్రాణమనఁగ నుద్యానమునకు, సాబ గనంగఁ గొలంకుల చుట్టమనఁగ
నచ్చువెన్నెల నెచ్చెలి యనఁగఁ బొలసెఁ, జందనపుఁగొండ బుట్టినచల్లగాలి. 48
చ. సరసరతిశ్రమాన్వితభుజంగమనూతనపానకేళి ఝు
ర్ఝరితము లైన యమ్మలయశైలసముద్భవగంధవాహముల్
విరహిజనాననాబ్జముల వెల్వడు తోరపుటూర్పుగాడ్పులున్
బొరిఁబొరి నంతనంతఁ దమఁ బొందఁగ దట్టము లయ్యెఁ గ్రమ్మఱన్. 49
వ. మఱియుం దత్కాలంబున వికచారవిందవాసితగంధవాహబంధు లొండొంటి కై

చ్చశుండాలమిథునంబులకుం గ్రీడాలవాలంబు లగుకూలంబులుం గలిగి పెటికినయెల
దూండ్లు నఱికి చవిపట్టి ప్రియుల కొసఁగు చక్రవాకంబుల భాగ్యపరిపాకంబులుం
బోని పద్మాకరంబులును నెడవెలుపు లేని పూఁదేనియజడిం దోఁగి యసమకాల
పర్జన్యకాలశంక మత్తిల్లి నృత్యంబుసేయు మత్తకేకికేకల కోడుఃభుజంగకుటుంబం
బులును వలసలువోయిన కతంబున రిత్తలైన గుప్తప్రేమభరపరితప్తంబు లగువనకేళి
లోలబాలికాజనంబులకుం బరిరంభణయోగ్యంబు లగుచంపకతరుసందోహంబులును
గుత్తులయెడచిగుళ్ళు వలవంతవేఁడిమిం బొరలు కాంతలయిగురుపాన్పులకుఁ గొట్టిక
త్తెలు పుడికినం దేఁటిదాఁటునకు నెరసులేకుండ నొడికంబుగా వడివెట్టిన తావిక
ప్పులం బోలె నొప్పి పూచినయశోకభూజాతపోతంబులును సహకారకోరకాంకు
రములు గప్పునం గమిచి మేసి క్రొవ్వునం బెచ్చుపెరిఁగి నోరం గొలందులుకూయు
కోకిలదంపతులసంపడికిఁ దొలఁగి మధురపక్వఫలంబులం బరితృప్తంబులై యెలమా
విమోకలమీఁద మూకలుగొనఁ బ్రాఁకిన గురువింపపందిరుల గొందుల సందు వెడ
లి తొరఁగిన పూరేకుంబాన్పులఁ గలుగు నీరంబులలోనఁ బ్రాణేశ్వరులయొఱకల
యిఱుకులం బారవశ్యంబు లూనఁ జంచులు నంచుల మీఁద నిడి నిద్రించు రాచిలుక
రాణివాసంబులు నగుచు నత్యంతమనోహరం బగుచుండ. 50

సీ. వలరాజువిజయకాహళనాదముల్లభంగి నెలుఁగించు గండుఁగోయిలల గ్రందు
చిత్తజుచాపసింజినుల కైవడి మ్రోయు చంచరీకంబుల సంపదియును
అంగసంభవుసేనయారవ్వలవిధ మగుకలికిరాయంచలకలకలంబు
రతిపతిబలపదోద్ధతధూళి చాడ్పున దెస లెల్లఁ గప్పెడుకుసుమరజము
గీ. పచ్చవిలుతునిగొడుగుల పగిది యైన, యలరుమావిడిమోకల చెలువు పెంపు
నెమ్మనంబునఁ దాపంబు నిగుడఁజేయ, సఖునిఁ జూచుచు నిట్లనె జనవిభుండు. 51

మ. కలయం బూచి వెలుంగుకింశుకము లంగారప్రతానంబు కో
మలసాంద్రాంకురభాసిచూతలతికల్ మంటల్ నభోవీథి న
గ్గల మై క్రాలుచుఁ దూలుచుం దిరుగు భృంగశ్రేణి ధూమంబుగాఁ
బొలిచెం బుష్పశరప్రతాపదహనంబో నాఁగ నిచ్చోటుఁ దాఁ. 52

వ. అనుచు నందు విహరింపంజాలక యొక రమణీయలతామందిరంబు సొచ్చి యంద
లిచంద్రకాంతవేదిమీఁదం దనువు వైచి పొరలుచు నుండి కొండొకసేపున
కాసీనుం డై. 53

ను. తనకంఠంబున కాంత మున్నిడిన ముక్తాహారముం బుచ్చి చే

త నమస్కాంసము ప్రీతిఁ గన్గొనుఁ గరద్వంద్వంబునం జేర్చు మో
మున నొత్తుం బలుమాఱు డెందమున హత్తుం గ్రమ్మఱం గంఠసం
బున బూనుం బరిరంభబుద్ధి మెయి నప్పం బైర్యగస్వస్తికన్. 54

వ. ఇట్లతిబహుళం బగుకోరికలకు నెల వగుచుం దనలోనన యిట్లని తలంచు.

ఉ. ఏపున మున్ను వేశ్య సుఖియించి సమున్నత యై యభీష్టకే
ళీపరిణామ మందియును లేని పునఃపరిభోగ సౌఖ్యముం
జూపులవేడుచున్ మధురచుంబన మెన్నఁడు చేయునొక్కొ జం
ఘాపరభాగచుంబిశిఖరాయతలంబితకేశపాశ యై. 55

వ. అనుచు మనోరథంబులం దేలుచు ననేకమదనవికారంబులకు నెల వగుచుండ న
. చ్చోటువాపి కొనిపోవం దలంచి చారాయణుం డిట్లనియె. 56

క. మర్మస్పర్శనఁ బరఁగు ము, హుర్ముహురాగతవినోదయోగ్యములమెయిం
బేర్మి జరింతురు క్రీడా, నిర్మాల్యము లేల మేదినీకాంతులకున్. 57

వ. వనవిహారం బొక్కటియయేల ద్యూతక్రీడ యొనర్తుగాని నిజనివాసంబునకు విజయం
చేయు మని తోడ్కొని చని యచ్చట రసాంతరంబు పుట్ట వినోదంబులును నీతిగ
ర్భితంబులు నగు కథావిశేషంబులు వినిపింపం దలంచి యి ట్లనియె. 58

గీ దేవి మేఖుల నెప్పుడు నీవిధమునఁ, జాల మన్నింప నీసు మత్సరము పుట్టి
నయవిధిజ్ఞకళావతి నన్నుఁ బంచి, భంగపెట్టించె దాని భూపాల కంటె. 59

క. మతిమంతులు నిజశత్రుల, నితరులఁ గొని యేనిఁ జెఱుతు రెన్నివిధములన్
సుతహంత యగుకిరాతుని, మృతుఁడుగ శుకిచేసినట్లు మేధాబుద్ధిన్. 60

వ. అనుటయు నది యె ట్లనుడు నమ్మహీనాయకునకుం జారాయణుం డిట్లనియె. 61

చ. ఒక పెనుగానలో నొకమహోన్నతభూజమునందు బాలశా
బకము లనస్పష్టప్రబలపక్షములం గలవానిఁ గ్రోచి కొం
చొకశుకి యుండు నత్తరువునొద్దన చిక్క ... ం
దొకఫణినాయకుండు గరళోల్బణుఁడుం డొ ... నన్. 62

వ. అట్లారెండును నుండ నంత నొక్కనాఁడు. 63

క. తొల్లియు నచ్చోటన తన, పిల్లలఁగొని చన్న బోయ పెద్దయుఁ గ్రూరుం
డుల్లమలర నబ్భూరుహ, మల్లన నెక్కి తనకూర్చునాత్మజయుగమున్. 64

క. చంచులు దెఱచుచు నఱవఁగ, నించుక కృపలేక పట్టు టేర్పడఁ గనిశో
కించుచు రోధించుచుఁ బల్ల, వించుచు నాతనికిఁ జిలుక వెలఁది యిటు లనెన్. 65

క. అన్నన్న లేవె పక్షులు, కన్నులు తెఱవనివి తిన్నఁ గలదే చవి నా
మన్నిఁ గొననేల విడువఁగ, నన్న యొకటి చంపఁగూడు నయ్య శిశువులన్. 66

చ. అనవుడు బోయ యిట్లను శుకాంగనతో నడలంగనేల నీ
తనయులఁ జంప నేను బిసితంబులు ప్రాఁతిరియె నాకు వీనిఁ గై
కొని వెలవెట్టు వారికి డకుం జని యమ్మెను విల్చి వారునన్
బెనుతురు గాని నీకు ఁ గొకసిన మొనర్పరు నమ్ము నెమ్మదిన్. 67

క. అనవుడు దానికిఁ గీరాం, గన సంపఁగ నొల్ల వేనిఁ గనకముపైఁ గాం
క్షను పట్టి తేని విడు నా, తనయుల నీ కేను జూపెదను హేమంబున్. 68

మ. ప్రకటశ్రీయుతుఁ డొక్కఁ డీయటవిలోఁ బాటచ్చరశ్రేణిబా
ధకు నుల్లంబున నోడి మున్న తనయర్థం బొక్కచోఁ డాఁచెఁ ద
ప్పక యేఁజూచితి నున్న దాపసిఁడిఁ జూపంజాలుదు న్నన్నఁ బు
త్రకులం గాచెద నెల్లనాఁడు నని వంతం బాపి రక్షింపుమా. 69

మ. అనినం బెన్నిధి యప్పుడే కనిన యట్లానందముం బొంది యే
నిను నమ్మింపుదు నంచు శాబకముల న్నీడంబులోఁ బెట్టి చ
య్యన భూమీజము డిగ్గి బోయ నియతుండై యొక్కచో నిల్చియు
ర్లను బోనున్ వెస ముట్టి నమ్మఁదగుపల్కుల్ పల్కి నిర్వంచనన్. 70

వ. అప్పుడు కీరవనిత వానితో ని ట్లనియె. 71

క. నమ్మిక లవియేమిటికిం, గ్రమ్మఱ వచ్చెదవె నీవు ఖగమృగబహుదుః
ఖమ్ములకును నాచూపెదు, సొమ్ములపైఁ జేయి వెట్టి సుఖి వైనతుదిన్. 72

వ. అనిపలికి యిదె రమ్మని తోడ్కొని చని. 73

గీ. పూనుఁగాడియంత భుజగంబు లోనున్న, వెలఁగమ్రాని వెడఁదతొలట నూపి
దీనఁ జేయివెట్టి లోన నున్నది సవి, శేషహేమ మనుచుఁ జిలుక చెప్పె. 74

ఉ. చెప్పిన వెఱ్ఱిబోయ వలచే యటు సొన్పుశు నందుఁ గన్నులన్
నిప్పులు రాలుచున్న మహనీయగరోజ్జ్వలభీషణోరగం
బుప్పలవాయిఁ దిన్న విష ముగ్రత నెక్కఁను దృష్టి చీఁకటుల్
గప్పఁగ నోరఁ బెన్నురువు గ్రమ్మ మృతుం డయి కూలె మేదినిన్. 75

గీ. ఆస పాపజాతి యఖిలంబుపైఁ బొలుఁ, బసిఁడిమీఁద నేలపాఱకుండు
పసిఁడిమీఁద నాసపాఱినమనుజుండు, తనకు వచ్చుకీడు తలఁపఁ గలఁడె. 76

క. తనచే నసాధ్యుఁ డగు శ, త్రుని నన్యునిచేతనైనఁ ద్రుంగునటులు గా

నొనరింపవలయుఁ దా నెఱుఁగ, నసవాఁడునుబోలె నీతికౌశల మెసఁగన్ 77

వ. అని చెప్పి చారాయణుండు మఱియు ని ట్లనియె. 78

క. పగవాఁడ నైన నాయెడ, మొగమోడి మదీయవాక్యములు నమ్మి నిజం

బుగ నరయ వయ్యెఁ గార్యము, మిగులఁగ దుర్బుద్ధి గాదె మేఖల యధిపా. 79

క. మొగమోడవలయు నైనను, మొగమోటకుఁ గొలఁది కలదు మొగమోట ఘనం

బుగనొప్ప దాలి కెక్కుడు, మొగమోడిన యక్షుఁ డొకఁడు మునుహతుఁడయ్యెన్

వ. అక్కథ యె ట్లనిన. 81

క. యక్షపురంబునఁ గలఁ డొక, యక్షుఁడు ప్రియభాషణుఁ డన నతనివనిత ప

ద్మాక్షి నిపుణిక యనంగల, దక్షుద్ర స్నేహముఁ దాతఁ డయ్యాతివయెడన్. 82

క. ఆరమణి గర్భభరశ్రీం, గారంబున నొప్పెఁ బౌరగణ మట్టియెడన్

క్షీరాబ్ధినాథునుత్సవ, మారూఢం బగుటఁ జూడ నని యేగుటయుఁన్. 83

వ. ప్రియభాషణుండు నిపుణికతోడ. 84

ఉ. కొండికదాన వెన్నఁడును గ్రొత్తవినోదముఁజూడ వింటఁగా

పుండెద నేను నీవు సను మత్సవ మిమ్ములఁ జూడ నన్న నీ

వుండఁగ నొంటి నేఁ జనుట యుక్తమె కావ ి పల్కితేని నీ

నిండిన చూలు మోచుకొని నేర్తునె యచ్చటి కేను బోవఁగన్. 85

క. అనుటయు నీవటఁ జనుమిటఁ, జనుదెంచినయంతదాఁకఁ జూమా నీతా

ల్చినగర్భముఁ దాల్చెద నని, తనకుక్షిం జూలు మోచి తరుణిం బంచెన్. 86

చ. పనిచినఁ బోయి చూడ్కులకుఁ బండు వనందగు నుత్సవంబు నిం

పెనయఁగఁ జూచి వారుఁ దమయిక్కలకుంజనఁగా రసాంతరం

బున మనమూఁది యింటిదెసపోవుట మాని విభుండుమున్నుఁ జే

సిన యుపకారమున్ మఱచి చేడియ చింతయొనర్చె నాత్మలోన్. 87

ఉ. ఇంటికి నేను బోఁ దడవె యెప్పటిగర్భము నిచ్చువాఁడు నా

కంటికి నిద్రలేక యది గైకొని మోవఁగ నేల వానిచేఁ

గొంటినొ తింటినో యతనికుత్సితబీజము వానిమీఁదనే

త్రుంటితి నింత నా కొరులదూఱు బొగడ్తయుఁ జూడ నేటికిన్. 88

ఉ. చూలువహించి వెక్కుచును గ్రుక్కుచునుండి ప్రసూతివేదనం

జాలఁగలంగి యాపదను జడ్డపడంగను నాకు నేలనా

పాలిటిపయ్యమద్దొసఁగువాపినఁ గ్రమ్మఱ నేలపోదునం .

చాలలితాంగి వేఱనొకయక్షుని గూడినిజేచ్ఛ నేగినన్. 89

వ అంతట. 90

క. కడుపధికముగాఁ బెరిఁగిన, వెడమాయం బేనినూర్పు వెడలక కడుఁ లోఁ
బడియాలికి విలపించుచు, వెడఁగగు యక్షుండు ప్రాణవిరహితుఁడయ్యెన్. 91

క. తగవారులనమ్మ నెప్పుడుఁ, పగవారలనమ్మి రేనిఁ దగుఁగాక మహిం
బగవారల నమ్మఁదగదు, పగవారలకంటె వలదు భామలనమ్మన్. 92

క. బలుపున మెలపునఁ గేళిన, కులభామిని వెఱచుఁ గూర్చుఁ గుమతిత్వమునన్
వలనెక్కించు కొనంబతి, కులమును బ్రాణంబు సొమ్ము కోమలి చెఱచున్. 93

క. దాక్షిణ్యగుణంబుత్తమ, లక్షణమని సజ్జనులు పలంతురు తమకుం
దాక్షిణ్యము సేసినదధి, కక్షుద్రులు మోసపోక గాఁ జూతురిలన్. 94

క. నమ్మకపోరాదనుతఱి, నమ్మిరిపునిఁగలసినమ్మనడచుట యొప్పున్
బిమ్మట నేమఱక తొలఁగి, నమ్మకయుండంగవలయు నరవరవానిన్. 95

వ. ఈయర్థంబు దెలుపు నహిమూషోపాఖ్యానంబు నెఱిఁగింతు నవధరింపుమని చారా
యణుండిట్లనియె. 96

క. క్రూరోరగగ్రహణవిప, హారియనంబరఁగు నొక్కఁ డతిశయవిషదు
ర్వారము నొకసర్పంబున, భీరుండై పట్టి వెదురుఁ బెట్టియఁ బెట్టెన్. 97

క. పట్టిదానికి నెరగాఁగఁ బట్టినొక్క, మూషకము వైచిపెట్టియమున్నవోలె
గట్టిడించిన నురగంబుగ అవరాఁగ, నెలుక బెదరక వానితో నిట్టులనియె. 98

క. నీకుపకారము సేసెద, నాకభయంబిచ్చి కావు నాకార్యంబున్
నీకార్యంబులు మేలై, చేకుఱు నాతోడఁ జెలిమి చేసితివేనిన్. 99

క. వాఁడుబట్టినపుడ వానిచే నైనను, జావవలయుఁ దనకుఁ జావు నిజము
చచ్చియున్న నన్నుఁ జంపిచావని నీకుఁ, జెలనయుండఁ దలఁచు టెలుకి యగునె.

క. ఏనధికబలుఁడ నాచే, గానిది యీయెలుకచేతఁ గానోపెడునే
తానాచెఱియే విధమున, మానుచునిదికల్లయనుచు మదిఁ దలఁపకుమీ. 101

క. వినుమెవ్వాఁడే కార్యం, బునసిపుణుఁడు వానియందుఁ బూజ్యుఁడుహీనుం
డనవలదు నూదినయ్యెడు, పనిచిక్కినికటుల చేతఁ బాగైయున్నే. 102

ఉ. చాలనభీష్టముల్ తనవశంబుగఁ జేయునయోగ్యుఁడైన న
మ్మేలుఁదలంచి దానియెడ మిక్కిలి వేడుక సేతసేప్పగుం
గాలిపు వేఁటకాఁడు ఘుసుకాఁడున తానుపకింబువిూఁదటన్

దేలెడు వృష్టిపైనిలుపు వృష్టియుఁ జిత్తము నాపటంబుగన్. 103

క. తనకార్యముకొఱకై హిం, సనియొద్దసనైనఁ బోఁజను మహింజండా
లుం యింటి కుపశ్రుతికై, చనునన్ గాస్వాప్నమాఁది సద్ద్విజుఁ డైనన్. 104

క. నాచెప్పినట్లు చేసిన, నీచేఁ విడువ నట్లు గాక నిలుపోపక నీ
వే చంపినన్ను నోరను, వైచికొ సమాను నే భవత్సుతెల్లన్. 105

మ. చెఱయేఁ బాపిక నిష్టమైన వచనం జెన్నొంపఁ గ్రీడించుచున్
జిఱుగప్పల్చవిమీలు బల్లులెలుకల్ చిట్టెల్కలాహారముల్
వఱలన్ గుత్తుకబంటి తెమ్మెరలఁ గ్రోలం బెట్టపెంపొముతో
నెఱియున్ భోగముసుట్టునుంగలుగు నవీక్షింపు మానెమ్మదిన్. 106

క. అనవుడు నురగము సంతస, మున నాఖువుతోడ స్వప్నమున నైననుగీ
డొనరింపనీవు నాచెలి, వనుమానముఁ దక్కినమ్ముమా సంపనుతోన్. 107

వ. ఇక్కరండనిగ్రహ మెట్లుడిపెదవుడు పుమనుటయు. 108

క. ఏనొకమంత్రము నీతల, పైనుండి జపించి జపము వారించి లెగిం
గానిసుఁ బిలిచెద కదలక, నీవయనయుగంబు మూసినిలువుండాఁకన్. 109

చ. అనినియమించి దానిశిరమంజకరయొక్క కరంపనిగ్రహం
బనువుగఁ జేసియాఖునకమప్పుడపోయెననంతరంబులో
చనములు విచ్చిచూచి మదిసంతసమున్ వగపుంపలిర్పగా
కనుమనఁ దాను నేగి భుజగం బొకబొక్కవసించియాత్మలోన్. 110

క. ఎలుకకపటమున నాక, న్నులు ప్రామెమ్మ్రింగి లేపనో రెరియఁగటా
తొలఁగెవని కేటిబ్రితుకని, తలఁచె దురాత్మకులకెందుఁ దగవులుగలవే. 111

క. కెలనికిమేలుగఁ దనకుం, గలిగెడు నింపు ప్రిత్వమైనఁ గాదనుఁ దుదిఁదాఁ
బొలిసినమేలనితలఁచును, ఖలుఁడొకనికిఁ గీడుసేయఁ గలిగినఁ జాలున్. 112

వ. ఇట్లుండి దానిబిలద్వారం బెఱింగి యయ్యాశీవిషం బమ్మూషకంబునకు ద్రోహంబా
పాదించు నభిలాషంబున. 113

గీ. దానిబొక్క కడకుఁ దానేగి నాప్రాణ, సఖుఁడ యేగు దెమ్ము సత్వరముగ
నొక్కచోటనుండి యుచితసల్లాపముల్, సేయవలెనటంచుఁ జీరుటయును. 114

క. లాఁగలు పెక్కులు లోపల, బాగైతనుమట్టినపుడ పట్టువడకెలా
డాఁగిచని వెలికి వెలువడి, పోఁ గనుమలుఁగలుగునట్టి బొక్కయెదిరికిన్. 115

వ. వచ్చిమ్మృష్టంబైన బిలద్వారంబున నిల్చి యాద్విజిహ్వంబుతో నిట్లనియె. 116

క. నన్నుఁ బ్రేమను నీవుఁ గాచితి, నిన్నుం జెఱ కేను వాపి నిలిపితి నాకై
మున్ను గల కరుణ మఱవక, మన్నింపుము నాకు నంత మానమ చాలున్. 117
గీ. వియ్యమందఁ బోక కయ్య మొనర్చుట, చెలిమి సేత తమకుఁ దలము గాని
వారితోడఁ దగదు వలదు నీ చెలిమికి, నేను హీనబలుఁడ నెంతవాఁడ. 118
క. మున్నీవు నాకు వైరివి, మిన్నక కార్యార్థమాత్ర మిత్రత్వమున
న్నన్ను సహింపుదు వే చను, మిన్ని పలుకు లేల వెఱతు నే నిను జేరన్. 119
వ. అనుటయు నన్నృపతి సిగ్గువడి పోయె నమ్మారకంబును సుఖంబున నుండె నని
చారాయణుం డెఱింగించెఁ దనవలన మహీనాథవృత్తాంతంబు సమస్తంబు విని
భాగురాయణుండు కఱపి పుత్త్రేరఁగలావతి యొక్కనాఁడు రత్నసుందరి యను
పునెపంబునఁ గేయూరబాహుభూధవుండు చారాయణసహితుండై యుండునె
డ కేతెంచి మ్రొక్కిన దేవి పేర్చిరితయై యది తనభావవృత్తి యరయవచ్చినదిగాఁ
దలంచి ప్రసంగవాక్యంబుల నింగితంబు నొడిచికొని ధరణీశుండు దానిం గార
వించి యాసీనంగా నియమించిన నదియట్లు చేసి వారి నుద్దేశించి సస్మితాననయై
యి ట్లనియె. 120
క. మీయాడెడు నేకతమున, నాయతనము నృపతియెఱుఁగ హారం బది నా
చేయార గ్రుచ్చినది మీ, రేయెడ నొఱఁగెదరు నన్ను నీ నేరుపులన్. 121
వ. అనుటయు ధాత్రీనాథుం డాశ్చర్య సందేహ సంతోషంబులు మనంబున ముప్పి
రిగొనుచుండ ని ట్లనియె. 122
క. చారాయణుఁడును నీవును, నారయ సరి నాకు నిట్టి యాడెదు నీకే
వారింతునె యేకత మీ, హారం బెవ్వరిది మొదల నంగన చెపుమా. 123
వ. అనుటయు నెఱింగించెద నవధరింపు మని యి ట్లనియె. 124
క. భూవర యొప్పును లాట, క్ష్మావల్లభపుత్త్రి సఖిలజనలోచనసౌ
ఖ్యావహలావణ్య మృగాం, కావళి యను కన్య హృదయహారిణి యగుచున్. 125
వ. అనుపలుకు విని కేయూరబాహుమహీపాలుండు కళావతితో లాటేశ్వరుం
డగు చంద్రవర్మకు మృగాంకవర్మ యను పుత్త్రుం డొక్కరుఁడు కాక పుత్త్రి
యొక్కఁడిది యనిన నది నగుచు నలుదిక్కులుం బరికించి యిది యొక్క యత్యం
తరహస్యంబు దాని నియమంబు ధరింపు మని యి ట్లనియె. 126
క. ధాత్రీశ లాటపతి యొక, పుత్త్రిం గని పుత్త్రనామమున వెలయించెన్
శత్రువుల సమీకమహా, స్వత్రాణపౌరుషకళాశీలాలసుఁ డగుచున్. 127

చ. అతఁడు సుబుద్ధిగాన దనయన్వయపూర్వులు దొల్లి యేకసం
తతులయి పోక తా విధికృతం బగుటన్ దనయందుఁ బుత్రహీ
నతపరదేశరాజులమనంబునఁ బుట్టక యుండ నోపిర
క్షితముగఁ జేసె మంత్రము బ్రసిద్ధిగ బ్రోసె సుతత్వ మెల్లెడన్. 128

వ. ఆయ్యపత్యంబు నామంబు మృగాంకావళి యై యుండ మృగాంకవర్మ యని పుం
స్త్వంబు దోఁపఁ దదభిధానంబునం బిలుచుచుందు రక్కన్నియఁ బొందినవానికి
సార్వభౌమత్వంబు కలుగు నని మహాపురుషాదేశంబు, ఈ రహస్యంబు సమస్తంబు
బుద్ధిమదగ్రేసరుం డగు నీమంత్రి భాగురాయణుండు భవదీయరాజ్యలక్ష్మీపరివృద్ధి
చింతానిరతాత్ముం డగుట నక్కుమారీరత్నంబును వరించి దేవర సార్వభౌమత్వంబుఁ
బొందవలయు నని యొక్కయుపాయంబున నారాజపుత్రి నిష్కారంబునకు రప్పించి
తనమందిరంబున నిడికొని రత్నసుందరి యందు భయభక్తిసమేతుండగుట నద్దేవివల
ని దాక్షిణ్యవిశేషంబున నీకెఱిఁగింప నేరక యున్నవాఁడు భవద్వల్లభ యెఱుం
గకుండ నమ్మహామంత్రినియోగంబున నప్పురంధ్రిభూషణంబునకు నెచ్చెలి నై
వర్తిల్లుదు. 129

ఉ. ఆమదిరాక్షి రూపవిభవాతిశయంబుల దృష్టి సోకినన్
సోముని నైన వేఱ యొకసోముఁడు నామని నైన వేఱయొ
క్కామని కమ్మదెమ్మెరల నైనను వేఱొకకమ్మతెమ్మెరల్
కాముని నైన వేఱ యొకకాముఁడు నేచుదు రేమి సెప్పుదున్. 130

మ. వనితాంత్నము నాసికాపదభుజద్వంద్వశ్రీవోలంకృతుల్
వనజామోదపుటూర్పు లంచనడుపుల్ వాణిద్యుతుల్ శాతలో
చనపార్శ్వంబులు దృష్టిదోషమున రత్నల్ నాకుఁ జూపఁగఁ ద
ద్ఘనముక్తావళి యందియల్ వలయముల్ కళ్యాణతాటంకముల్. 131

మ. కరపాదాంబురుహంబులుం గుచరథాంగద్వంద్వమున్ మోముచం
దురుతో దాయలు ఘ్రాణచంపకము శత్రుల్ కుంతలాళింపరిసం
కర మి ట్లక్కట యీవధూసురుచిరాంగశ్రేణికయ్యెం బర
స్పరవైరం బని కుంది డస్సె ననఁగా సన్నంబు కౌ నింతికిన్. 132

క. నయనాద్యవయవములు మే, లయినపదార్థములఁ జేసె నజుఁ డవి పోగా
బయ లాపటించి చేసిన, క్రియ నయ్యరవిందగంధి న్నడు మొప్పున్. 133

క. తొడవులకుఁ దొడవు తనులత, తొడవులకుం దనులతకును దొడవులు నడుప్పుల్

తొడవుపులకును వనులతకును, నడుపులకుం దొడవు లరయ నాతుక నడుపుల్.

సీ. వాలుఁగన్నులుఁ జారువదనంబు నుత్పలవనజకాంతుల నుద్దినై చికొనఁగ
మెఱుఁగుదంతములు వాతెఱయును మౌక్తికచూతపల్లవముల నూడువట్ట
భుజములు మృదుహస్తములును లేఁదూండ్లను జెందొవరేకుల సిగ్గుపఱపఁ
జనుఁదోయి నలకలు జక్కవకవపొందుఁ దుమ్మెదచాయల దొద్దగొనఁగ 134

గీ. నలిక మరచంద్రునితోడఁ జెలిమి సేయఁ, దియ్యపలుకులు దేనెలు వియ్యమంద
నడపు లంచల కొంచపనంబు సేయఁ, గమలగంధి మనోహరాకార మలరె. 135

క. ఆచేడియ సౌందర్యము, నాచేఁ జెప్పించుకొని వినఁగ వలసి మదిం
జూచెదవు గాక ముందఱ, నీచూడనియదియె మేదినీవర చెపుమా. 136

వ. అదియెట్లంటెని. 137

చ. అసదృశతారమౌక్తికసమంజితనాయకరత్నమై నమం
జసరుచిపుంజమై తన కుచంబుల మీఁద వెలుంగు హారమున్
బిసరుహహస్త పుచ్చుకొని పెట్టెఁ బ్రియంబునఁ జేరి తే నమః
ప్రసవశరాసనాయ యని పల్కుచు భూపతి కంధరంబునన్. 138

క. అనుపలుకు లమృతము క్రియం, దనవీనులు సొచ్చి డిగి హృదయ మంతయు నిం
డిన నొకవడిఁ దన్నెఱుఁగక, జనపతిపూర్ణానురాగశరనిధిఁ దేలెన్. 139

వ. చారాయణుండునుఁ బ్రమోదితహృదయుఁ డగుచుం గళావతి శిరం బక్కున నది
మి పెక్కుదెఱంగులం బ్రశంసించె నప్పుడు మేదినీనాథుండు. 140

గీ. బహువిధంబులఁ గొనియాడి బహుళరత్న, భూషణాంబరాదికముల పూర్వముగను
నొసఁగి యరలేని చెలిమిఁ దీపెసఁగఁ దన్నుఁ గలిపికొని యుఁగళావతి గారవించి.

వ. లాటరాజనందన యటమీఁది వృత్తాంతంబు విను కౌతూహలంబుతో నునికి యెఱింగి కళావతి యిట్లనె నట్లు దేవరచే గృహీతయయ్యును నటమున్న నాచే బోధితయగుటం గులపాలికాధవంబైన ధైర్యంబవలంబించి యెట్టకేనియు విడిపించుకొని తదీయశయనగృహంబు సుషిరస్తంభకుడ్యరచితంబుఁగావున యంత్రస్తంభాంతరితయైన యంభోరుహవదనను వీడ్కొని తత్సదనంబున నుచితపరిభాతం బగుచుండ నేనును మదాలయంబున కఱిఁగి యొక ప్రహరమాత్రంబు మసలి మరలి తనయున్న తావునకుం బోవ నమ్మానవతియు నంతక మున్న బహువిధమన్మథవికారమగ్నమానస యగుచుండి తన యంతర్గతంబున సకలంబు నాకు వెలిఁబుచ్చ సిగ్గువడి పద్యత్రయంబు గా రచించి యొక్క కేతకీపత్రంబున లిఖించి యేమరి పఱవైచినట్లు ప

హస్తైచి ననుం గనుంగొని మిథ్యానిద్ర నభినయించుచు నావలి మొగంబైన నేనును
గదియంబని యక్కాంతకీపత్రికంబగు సద్వృత్తియంబు పఠించితి నది యెట్లనిన. 141

ఉ. తాడిడిపంపుఁ దిన్నఁ గ్రియఁ దప్పియుఁ గాలము గోరుచుండఁగా
జూడఁగవచ్చునే నృపతిసుందరు నింకొకమాటు గ్రమ్మఱన్
జూడఁగ నైన నోఁచ నొకొ చూడ్కి కళావతి దేవి కాత్మలో
నోడి ప్రమాదకార్య మిది యొప్పదు నామ్మను నొక్కొ దైవమా. 142

చ. యిటు నటఁ జూడ రాదతని నింత యొకింత స్వాదు నాడు నిండ మం
పటఁ బోలయుంగ నీ కిది ప్రధానుఁడు వల్కఁగఁ జూమ యిద్ది నీ
చిటిపొటిపొన్న చుక్కలకుఁ జేతులు సాచుట గాదె యిట్టిదు
ర్ఘటనపుఁగార్యమున్ శరణు గల్గునె యెట్లు దలంచి చూచినన్. 143

ఉ. ఒంటియ యుండి యోయి విభుఁ డుల్లము వం బ్రియమార నన్ను నీ
బంటుగ నేలికొమ్మనుచుఁ బట్టిన యప్పుడ దేల యియ్యకో
కుంటి వృథాభిమానమున నుంటఁ గళావతి మాట లేమిగా
వింటిఁ బ్రసూనసాయకుని వింటి పృథక్త్వముఁ గంటి వేలనై. 144

వ. అని చదివితి నని చెప్పిన సానందహృదయుండును సదయుండును లజ్జావదనుండు
ను నగు నజ్జగతీవల్లభు నవలోకించుచు నటమీఁద నవధరింపుమని కళావతి యిట్లని
యె నేనప్పద్యంబులు పఠించి యదరిపడి యక్కాంతవలనంతకుం దల్లడిల్లుచుండ
నప్పుడ నిద్ర తెలిసినదియు వోలె నచ్చతుర నన్నుఁ గారవించుచుఁ బర్యంకతలంబు డి
గ్గి భాగురాయణుని నిష్కుటకూటంబులోనికిం బోవుతలంపున బిల్చిన నేనును న
ట్లైనం బొద్దుగడపుట కార్యం బని యనుమతించి యుభయుఁగ నందుం బ్రవేశించి.

సీ. ఎలఁజేఁటికదుపుల యొరకలఁ బడనెక్కి పయిఁ గ్రమ్ము పూవుఁదేనియల సొబగు
వలసినచోన కోకిలదంపతులకుఁ దల్పములగు జిగురుజొంపముల పెంపు
బలుపురాచిలుకల పక్షానిలంబుల నలుదెస రాలెడు ఫలచయంబుఁ
బుష్పావశీతావితోఁ బొదరిండుల బయళ్ళఁ బూరించు తిన్ననిమారుతంబు
గీ. అంగజానల మంతంత కగ్గలముగ జేయఁ దలపోతలకుఁ జొచ్చి చిత్త మలయ
నిష్టసంచారకేళికి నెలయలేక, యబల యొక్క లతానిలయంబు సొచ్చె. 146

ఉ. హారము వెట్టుచోట భవదంగము సోకిన యంగుళాగ్రముల్
భూరితపఃప్రభావఘనపుణ్యఫలంబులుగాఁ దలంచి యం
భోరుహనేత్ర రిత్త మెయిఁబొల్పఱుచుం బలుమారుఁ జూచు న

స్మేరముఖారవిందమునఁ జేర్చుకొనుం బులకాంకితాంగియై. 147

చ. విరహజవేదనాభరము వెమ్మఁగ డెందము మీఱఁ గన్నునీ
రురువుగ నుండె ముద్దియ మహోగ్రమనోభవవహ్నియంగముల్
దరికొని కాల్ప నందు సకలంబును నార్పఁగ లావులేమి జీ
వరమణుఁ డర్థినుండెడు నివాసము సేరి యొనర్చె కైవడిన్. 148

వ. మఱియును. 149

శా. వాడెన్ మోము రసాలబాలలతికావాసంతికల్ సూడఁగా
నోడెం గన్నులు వెచ్చఁగాఁ దొడఁగె నిట్టూర్పు ల్తనూవల్లికం
గూడెం దాపము వీడుకోలువడసెం గోష్ఠీవిహారంబు నూ
టాడెం దాలిమి మేనుడస్సెఁ గడు నయ్యంభోజపత్త్రాక్షికిన్. 150

వ. అట్లుండ నెట్టకేలకు దినంబు గడచి రాత్రికొంత సనుటయు. 151

ఉ. చుక్కలరాణివాసములు చుట్టును గొల్వఁ గొలంకు లెల్లఁ బె
రెక్కినజోదు పూవిలుతునిష్టుఁడు వెన్నెలపుల్గు లాశ్రితుల్
చక్కనదోయి తామరలు శత్రులు గా విహరించు రాజు మి
న్నెక్కె మనోజతాపభర మెక్కె వియోగుల కెల్ల నత్తఱిన్. 152

సీ. అంజనగిరి తనయద్రిఁ బోలుడు నీలకంఠుండు తోరణకట్టఁ బనుప
ననిమిషనది వెల్లి యని యగస్త్యాదులు బయల నెచ్చట నైనఁ బారి క్రుంక
వనజజగుహులు వాహనములు దడబడ్డ నలిగి వాదడచి సత్యముల కఱుఁగ
విచికిలప్రసవంబు వెదకెడు తేఁటి తమాలపు విరులందు మసలుచుండఁ

గీ. బ్రీతి బిసనాళములు గొని పీల్ప గలిగి, తగినదోయిళ్ళలో నుంచి త్రావఁజాలి
ముట్టికుండలు నిండంగ మంచఁ గలిగి, నిఖిలదిక్కుల బండువెన్నెలలు వెలిఁగె.

వ. అట్టియెడ మూర్ఛితయైన లాటరాజపుత్రిని సేదఁ దీర్చి నాచేయువివిధోపచారంబు
ల మదనానలంబగ్గలించితి, 154

క. సుందరి కిడ్డ కుచాంతర, చందన, మొప్పారెఁ దాపసంతాపితమై
కందర్పవహ్ని నెరిసిన డెందంబున నీరుకైవడిఁ బట్టగుచున్. 155

వ. అప్పుడేను తల్లడిల్లుచు నొక్క చెంగలువదండ పయికెత్తి. 156

సీ. పద్మాస్య యనియెడి పగమాని చంద్రి యుత్పలనేత్రి యని కృప పట్టికొలిపి
కచభరంబున నీలకంఠాభ యని చూడ కంగజ రతిబోటి యని యొఱంగి
రామాభిధాన యీశోమలి యనక పికాధిప కలకంఠ యగుట నూచి

చంపకనాస యక్క చలము మాని యళీంద్రి కల్హారనిభగంధి గాఁగఁ దెలిసి
గీ. రమణ వెన్నెలచిచ్చువేడిమిఁ బాపి. ప్రసవసాయకముల పాలుపడఁగ నీక
వాకవిషమున సల్పక వాఁడిరుఘంకృఁ, తుల నదల్పక దయఁ గావఁ దలఁపుఁడయ్య.
వ. అని యిట్లు మొరయిడుచున్న నన్నుం గనుంగొని దైన్యగర్భహాసంబు దెచ్చుకొని
యా రాచూలి యిట్లనియె. 158

చ. సరసిజనేత్రి యేటికిటు చందురు గిందురుఁ గాముఁ గీము నా
తురపడి వేడె దింతటనె దోషమనస్కులు వారు చాల నీ
పరిభవ మోర్వ రీయలరుఁ బాన్పుల వెన్నెల యింతఁ దెచ్చెనే
దరికొనఁజేయు మంతఁ బరితాపము గీపముం జక్కనయ్యెడున్. 159

వ అనిననవ్వనం బట్టిది గావున నాస్థలంబు వాపినివాసహర్మ్యంబునకుం గొనిపోవం ద
లంచియాసుందరి కిట్లంటి. 160

చ. అలరులసెజ్జ యింతయును నంగజుదిండియయంపపాన్పు కో
మలవళివీజనంబు లవి మందమరుజ్జనకంబు లీలతా
నిలయము కాము తా వకట నిల్తురె యిచ్చట డాగపోయియుం
దలవరియింటఁ డాగి రను తద్వచనం బది నిక్కనంబుగన్. 161

వ. అని నివాసహర్మ్యంబునకుం దోడ్కొని యటిఁగితి నాత్రియామయు సహస్రయా
మయై కడచె నిది యజ్జోటి విధం బిటమీఁద నీవయెఱుంగు దని పలికినం గళావ
తికి మఱియునుం బసదనం బొసంగి వీడుకొలిపి చారాయణుంజూచుచు న
న్నరపాలుండు. 162

మ. కలయో నిక్కమొ మున్నెఱుంగఁ దుది నిక్కంబైన నే తన్వియో
తెలియంజాల సమస్తకార్యగతులుం దెల్లంబు లై చేకుఱన్
గులశీలాదులఁ దుల్య యిట్టి సతి నాకుం జేర్చు దైవంబు నా
లలనారత్నముఁ బెండ్లియాడ నవలీలం గల్గుటెబ్బంగియో. 163

వ. అనుచుండ భాగురాయణుం డొక్కచతురోపాయంబు గఱపి పుచ్చ నొక్కనాఁ
టి రేపు కళావతి రత్నసుందరిం గొలువం జని మేఘలాద్వితీయయై యుండ నద్దే
వితో నిట్లనియె. 164

క. మనరాజు విదూషకుఁ గొని, మనమేఖల మోసపుచ్చి మన మిపుడాబా
పని మాఱునేత యిదియొక, పనియే వెల్పెట్టవలదె పార్థివతిలకున్. 165

వ. అనుచుంటయు నద్దేవి సంతసిల్లుచు నల్లైనమెచ్చుగల దది యేయుపాయంబు

సెప్పు మనవుడుఁ గళావతి యిట్లనియె. 166

సీ. మనరాజు భోగైకమగ్నుండు కావున నెమిఁ జెప్పిన నమ్మ నెఱుఁగ లేడు
చంద్రవర్మని కొక్క చక్కనిపుత్రి మృగాంకవర్మని చెలియలు శుభాంగి
కల దాకుమారిక కరముపట్టినవాఁడు సార్వభౌమత్వ విస్తారమహిమ
మందుట తొల్లి సిద్ధోపదేశంబని మున్న యార్యులచేత విన్నదాన

గీ. ఒరుఁడు సార్వభౌముం డన నొప్పు మండ, నీవుహీనుఁడ వై యుం క్క కేనుసాల.
దాని నీవ పెండిలిగమ్మ ధరణినాథ, సార్వభౌమత్వ మది నీక జరుగవలయు. 167

వ. అట్లైన నేను సార్వభౌముని నగ్రమహిషి యన నఖిలనరేంద్రవల్లభాభిసేవ్యనై యుండుదుఁ గులపాలికలకు నేయుపాయంబునం గాని నాథు నభ్యుదయంబు గోరు టుచితంబు గాక స్మదీయమానమధురంబును బరిణయవిసరంబు నగు కామభోగంబువలని ప్రియం బెట్టిది యట్లుండఁ గాక యారాచకన్నియ మాపినతల్లికూతురగుటను నదినాకావించు పరిణయంబ గుటను మాసనంబున నీసుపుట్ట దివ్యిథంబు జేయుట నాయభిమతంబులు సకలంబులుం జేయుట యిక్కార్యంబంగీకరింపకునికి య నాచనువులెల్ల నంగీకరింపకునికి యని నరనాథునకుం జెప్పిపుచ్చి యొడంబడఁ జేయునది యటమీఁద మృగాంకవర్మ యజాతశ్మశ్రుపయుం డగుట నతని కేను వనితాశృంగారంబు లలవరించి తదీయానుజ యని ప్రమోయించెద నిక్కపువివాహంబునక పోలె వివాహద్రవ్యంబులు సమస్తంబులు సమకట్టుం డివ్విధంబున మాయలు వన్ని యప్పేడుక కాని మోసపుచ్చి చారాయణుని తలయెత్తి రాకుండఁ జేసి మేఖల భంగంబు నీఁగికొంద మిది రాజునుభేదింపలేడు నమ్మెడుఁ జూడు మనిన దేవి యది యట్టిద యని ముదితచిత్తయై కళావతిం గౌఁగలించుకొని. 168

గీ. పసదనం బిచ్చి బోటి యీపని యథేధ్య, ముగ రచింపఁగ నెవ్వరిఁ బుత్త మనిన
సుగుణనిలయ కళావతి తగినవారిఁ, బనుపవలెఁ గాన మేఖలఁ బనువు మనిన 169

వ. దేవి యించుక విచారించి యిట్లనియె. 170

క. మేఖల యిక్కార్యంబున, రేఖపడం బలుకు పనికి నేరదు చెలియా
నాక్షేపము చారాయణ, శాఖామృగమదము నీవ చని పుచ్చవలెన్. 171

వ. నాకు నీపని సేయుమని కరంబులు పట్టిన నది రాజునకు మందుసెప్పిన వారి కథ యయ్యె నని పగచుచు నట్లచేయుదు నని కదలి నృపతిసన్నిధికిఁ జనిన యపూర్వకంబుగాఁ బొడసూపిన గారవించి సమీపంబున నుంచికొని. 172

క. భూవలయాధీశ్వరుఁడుం గ, ళావతి సంతోషజాత సలలితవచన

శ్రీవసనము చందముఁ గని, భావించుచు సఖుని కనియెఁ బ్రహ్లాదమునన్. 173

వ. కళావతి యపూర్వసంతోషవతియై యున్నయది యీసంతసంబు మనకుం దెల్పవలతు ననిన నది యిట్లనియె. 174

క. సంతసములు కళ్యాణపు, సంతసముం గడవలేవు జనుల కనిన భూ
కాంతుని పెండ్లికి మసలిక్కి, సంతసములు కొఱతయే విచారింపఁగన్. 175

వ. అనుపలుకులు విని సందియంబుతో నించుకలరుచు మహీపాలుండు దాని కిట్లనియె.

చ. మొగిళులలోని యేకతము ప్రుచ్చిలి పుచ్చికొనంగఁ జాలు దఁ
స్తగిరికిఁ దాఁ బ్రమపరికిని సంగమమైన ఘటింప నేర్తు నిన్
మిగిలిన యట్టి బుద్ధిమతి మేదిని నెందునుఁ గాన నేమి క్రొ
త్తగలుగఁ జూచి పెండిలి ముదంబని యాడితి బోటి చెప్పవే. 177

వ. అనినం గళావతి భాగురాయణోపదేశంబునఁ దాను దేవిం బ్రబోధించిన ప్రకారంబు రాజును జారాయణుండును బ్రశంసించుకొనుచుండఁ దద్దయు సవిస్తరంబుగా వినిపించి యాపని ఘటింపం బూని తానవచ్చుట యెఱింగించినం బరమానందంబున ధరణీకాంతుం డక్కాంతకు నత్యాదరంబునం గట్టనిచ్చి దేవితోడ నీవుం దోఁచిన ట్లాడు మిట మీఁది కర్తవ్యంబును నీకు నెట్లు బుద్ధి యట్లు వర్తింపుమని వీడుకొల్పి భాగురాయణు బుద్ధివిశేషంబుఁ గొండొక కొనియాడి చారాయణుతోడ. 178

గీ. దేవి యిబ్బంగిఁ దా మోసపోవు నొక్కొ, కార్యమిదియును నడుమ విఘ్నంబు లేక
జరగునొకొ లాటనృపకన్య చరిత మిచట, నొరులు నెవ్వరు వింట లేకుండునొక్కొ.

వ. అనుచుండఁ జారాయణుండు దేవి ననుఁ బేలువెట్టుదు నను తమకంబున నెద్దియు నెఱుంగ దటుసూడు మిది యవశ్యంబు సిద్ధించు ననియూరడించె నటఁ గళావతి వికసితాననయగుచు దేవికి మ్రొక్కి. 180

క. వనజానన యొడఁబఱచితి, మనుజేంద్రుని నతని సఖుని మాయాజాలం
బునఁ గట్టితి మీఁదటిపని, యొనరింపు రహస్యభేద మొలయక నుండన్.

వ. అనుటయు సంతసిల్లి దానికి నభినవాంబర భూషణంబు లొసంగిననది సని యవ్విధం బంతయు భాగురాయణునకు వినిపించి ప్రసాదంబువడసి మృగాంకావలి కెఱిఁగించి మహానందంబునం దేలు నారాజనందన చేత మెచ్చుకొనియె నట దేవి యప్పుడ మహూర్తజ్ఞుల రప్పించి యతనిచేత నద్దినంబునం బూర్వాహ్ణంబున నతివిశిష్టంబగు లగ్నంబు గలుగుట విని యప్రౌఢ వివాహం బని క్రమ్మరఁ గళావతిచేతఁ జెప్పిపుచ్చి తనసుమతోత్తరంబున ముసం బడి పురంబు నగరు నలంక

రింపవలసిన పనులకుఁ దత్తదుచితకర్మకారులఁ బనిచి మృగాంకవర్మనకుం గాంతా
లంకార మలవడంజేయు మని కళావతి నతిప్రయత్నంబున నియోగించి రాజుం
గైసేయ నభినవప్రసాధనరచనానిపుణు లగు చతురుల కానతిచ్చిన నాప్రొద్దు స
ర్వాం బనుష్ఠితంబై లగ్నం బాసన్నం బగుటయు. 182

సీ. సల్లలితాశ్వత్థపల్లవమిశ్రితచారుపల్లవరత్నతోరణంబు
అసదృశకుంకుమరసలిప్తతలపరివళితముక్తారంగవల్లికంబు
ఫలపుష్పశుక్తిజపాళిలంబమాలికోదారవిచిత్రవితానకంబు
రమణీయమంగళద్రవ్యకాంచనపాత్రికాకారపుణ్యాంగనాకరంబు

గీ. విశదవేదఘోషాపూర్ణ విప్రగణము, దీప్తమణికాంతికల్పితదీపచయము
నగుచుఁ బడిణయమండప మమరియుండ, రాజ్ఞిపనుపున రాజును రాజసుతయు. 183

ఉ. చూడ్కులు చూపఱక్ మొరఁగి చొచ్చి కృతార్థతఁ జెందుచుండఁగా
వేడ్కలు నిక్క నూరటలు వేగము నుల్లము సందియంబునన్
వీడ్కొలుపం బ్రమోదరసనీరధి దా నిరువేను లైనయ
య్యాడిక్క వహించి చేసిరి సమంత్రకకృత్యములం గ్రమంబునన్. 184

వ. అనంతరంబు వేదిస్థలంబునకు వచ్చి హోమం బొనరించుచుండ దేవియు నాప్తపరి
చారికలును హాసోద్యోగు లగుసమయంబున భాగురాయణుండు సనుదెంచి రత్న
సుందరి సేయించునుపచారంబులు గైకొని యుచితస్థలంబున నాసీనుండై యాయ
మ నుద్దేశించి యి ట్లనియె. 185

గీ. చంద్రవర్మమహారాజుసతి సుధామ, దేవి నీపేర లేఖ పుత్తెంచె ననుచు
నగరిమొగసాల నొకరుఁడున్నాఁడు వానిఁ, బిలిచితేరంగ నిప్పుడ వలయుఁబనుప.

వ. అనుటయు దేవిచేత ననుజ్ఞాతయై యొక్కసతి చని తోడ్తెర వాఁడును దండప్రణా
మం బాచరించి హరిద్రాముద్రం బైనతనచేతిలేఖ యిచ్చినం జదివించె నది
యె ట్లనిన. 187

సీ స్వస్తి సమస్తప్రశస్తిసమేతసుధామమహాదేవి తనతనయకు
స్వస్తి సమస్తప్రశస్తిసమేతయై పరఁగనరత్నసుందరికిఁ బ్రీతిఁ
జెప్పు నీ కిపుడొక చిట్టితమ్ముఁడు గల్గె మున్ను నీపురమున నున్నయామృ
గాంకవర్మఁడు చెలియలుగాని నీకుఁ దమ్ముఁడుగాడు మగపేరు బ్రోయఁజేసి

గీ. పెనిచితిమి వేము సుతుఁడు లేకునికిఁ దొల్లి, నిప్పు డక్కన్యఁ దగుపతి కిమ్ము నీవ

దానిఁ బొందినభూపతి ధరణి సార్వ, భౌముఁ డగు నిది మునివరభాషితంబు.

వ. అనులేఖ యాకర్ణించి.

క. ఱిచ్చవడి వెల్లవాఱుచు, ముచ్చముడిఁగి మూర్ఛ తన్ను ముంచికొనంగా
వచ్చినస్థైర్యం బూఁతఁగ, నచ్చేడియ నిల్చి టక్కు డదఖిలె మయ్యెన్.

వ. అట్లుండి తనలోన.

క. ఇది యేమిచేసికొంటిని, మదిమదినుండి జనులెల్ల మతిలే దని న
వ్వెదరు సవతిరాకకునై, మదినోర్చినఁ దలఁమె వారిమాటల కోర్వన్.

వ. అని యిట్లు పశ్చాత్తాపపీడితయై యిది విధికృతం బింక దీనికి స్థైర్యం బంపమి
లని మెచ్చునకు ధైర్యంబు దెచ్చుకొని ధీరయగుట నవికారయై యుండె.

క. కార్యమూల మెఱుంగక తడగి యొరుల, కలవు మదినమ్మి తమకు నయ్యెఱుక
యొరులఁబఱచెద మనిపోయి యొరులచేతఁ, దారు నడుచురు రత్నసుందరివిధవ

వ. భాగురాయణుండు తనయుపాయంబు సఫలం బగుటకుఁ బ్రియం బందె.

క. పరముఖమునందుఁ బొందుగ, విరచించుచు మంతనంబు వెలిపుచ్చక నే
ర్పరి యైనభాగురాయణు, కరణి ననుష్ఠింపవలయుఁ గార్యము లెల్లన్.

వ. మృగాంకావళీ కేయూరబాహులనంతరంబున.

సీ. కర్పూరకస్తూరికాపరిమళకరండములంటిరత్నహర్మ్యములయందుఁ
గోకిలకీరాదికోలాహలంబున విలసిల్లు నుద్యానతలములందు
మత్తకేకులకెల్ల నృత్తరంగము లైనరమణీయకేళిశైలములయందుఁ
బరిమళకదళికాద్రాక్షాలతాశ్రేణి నమరుదీర్ఘికలతీరములయందు

గీ. నాఁడునాఁటికి వేడ్కలు నాటుకొనఁగ, సారెసారెకు నింపు లింపారుచుండ
వంతకంతకు నావట లగ్గలింప, నంగజక్రీడఁ దేలుదురభిమతముగ.

వ. ఇట్లు లబ్ధమనోరథుం డై కేయూరబాహుమహీనాథుండు.

సీ. తేజంబుగలఁడు సాధించుశత్రుల నాజ్ఞ వెండి నింపకుఁ జాలవెఱచుఁగాని
యరి నొవ్వఁగొనఁడు తప్పరయు ధర్మరతుండు భృత్యుల జెఱపఁడు సత్యవా
కలక యుబ్బుట భీతి కలుష మేమఱుట మొక్కలము వెఱగుపాటు చలము
కామినీలోలుండు గాఁడు సేవకుచేత మఱవఁ డిచ్చినయీఁగి మగుడఁ గొనఁ

గీ. గార్యలోభజాడ్యకపటవ్యసనముల, పొంతఁ బోవఁ డాయమును వ్యయంబు
నెఱుఁగు నాఁడునాఁటి కింగియుపత్యుండు, గాక సుజనవినుతిక [illegible] డరయు

మేలుభూమియంతయుఁ దనదగరిలోపలవోలె నెంతయుఁ దెలివిపడఁగ
్టట మరుదేశ మిచటజాంగలరాష్ట్ర మిచ్చట సమతల మిచటసార
ు నసారము కొండలిట నేరునిచటఁ జేరదివియిచ్చటఁ గలదనియెఱింగి
ాకాలమున కగు నిచట దుర్గం బని తెలిసిదుర్గంబులు బలుపుచేసి
సి యున్న సమీపభూపతులలోన, సబలు నబలుని మిత్రుని శత్రు నరసి
రుపాయంబులను వారిఁ జక్కఁజేసి, పుడమి పాలించి యెల్లెడఁ బొగడ నెగడె.
్వామియు మంత్రియు దుర్గ, స్తోమము రాష్ట్రంబు వనము సుహృదులు బలముం
మహి సప్తాంగము లని, తా మదిలో నెఱిఁగి వీనిఁ దగ రక్షించెన్. 202

లోలవృత్తిమై సింహబలుండును జూదంబుచే ధర్మసుతుఁడు నలుఁడు
కపానాసక్తి యాదవులును వేఁటతగులునఁ బాండుఁడు దశరథుండుఁ
ంతప్రల్లదమున బౌరవులును బరుసనిదండమున జరాసంధనృపతి
ప్రయోజననిఖిలార్థపరిత్యాగమున నాహరిశ్చంద్రమనుజపతియు
పదలఁ దొల్లిఁ బొందిరి యట్ల యగుట,వ్యసనసప్తక మెప్పు డొప్ప దని యెఱిఁగి
వర్జించి ధరయెల్ల బ్రాలియేలి, సార్వభౌమత్వమందె నజ్జనవిభుండు. 203

ద్ధి శస్త్రంబు సప్తాంగములును మేను, గార్యయత్నరహస్యరక్షణము జోడు
రులేద్పృష్టులును నూతజనము ముఖము, ధర్మవర్తన ప్రాణ మాధరణిపతికి. 205

దాజ్యంబున.

ృష్టులఁ గల్మలం బొదలి విప్రులు పెద్దయు ధన్యులైరి య
్యత్తమధర్మకార్యముల నొంది వసుంధర సర్వదానసం
త్తి వహించె ధర్మము లపారతఁ బొందె జనంబు గేహమున్
త్తదభీష్టవస్తువులఁ దామరతంపరలయ్యె నయ్యెడన్. 206

ఆశ్వాసాంతపద్యములు.

క్షాంతిదయాప్రియాభరణ కౌశికగోత్రగృహప్రదీప ది
ంతిమదాంబుసేచనవిధానవివర్ధితకీర్తివల్లికా
కాంతసమస్తలోక యవిఖండితసంతతదానవర్ష వి
శ్రాంత మనోహరార్థిజనచాతక భూతలపారిజాత
భినవభూనుతనూభవ, విభవపురందరలసద్వివేకబహులగిరా
భసంపాదితమానస, సుభగీజనమదన నిఖిలశుభగుణసదనా 208

మాలిని. గణకశిఖరరత్నా కావ్యవిద్యాప్రయత్నా
ప్రణుతజనశరణ్యా ప్రాజ్యలోకాగ్రగణ్యా
ఫణిశయపృథభక్తాబంధువర్గానురక్తా
గుణిజనకృతసఖ్యా గుండనామాత్యముఖ్యా.

గద్య. ఇది సకలసుజనవిధేయ మంచననామధేయప్రణీతం బైన కేయూరబాహుచరిత్రంబునందు సర్వంబును జతుర్థాశ్వాసము.

సంపూర్ణము.

